పేజీలు :12
వేల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 111 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) గురువారం 23-7-2026 పేజీలు 12 వేల 5/-

## ఒక్కో నౌకకు.. ఒక్కో విద్యుత్ ప్లాంట్

**హోర్ముజ్‌లో నౌకలపై దాడి చేస్తే**

**ఇరాన్ భారీగా మూల్యం చెల్లించుకోక తప్పదు..**

**వంతెనలు, రైల్వేస్టేషన్లను ధ్వంసం చేస్తాం: ట్రంప్**



**వాషింగ్టన్, జూలై 22: మీడియా టుడే**
హోర్ముజ్ జలసంధిలో ఒక్కో నౌకపై ఇరాన్ దాడి చేసిన ప్రతిసారీ.. ఇరాన్‌లో ఒక్కో విద్యుత్ ప్లాంటును, వంతెనలను, వాటికి సమీపంలో ఉన్నవాటిని ధ్వంసం చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్ భారీగా మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఇరాన్‌పై యుద్ధంపట్ల అమెరికా ప్రజల్లో మద్దతు తగ్గుతోందన్న వార్తలను ట్రంప్ తప్పుబట్టారు. మరోవైపు, ఇక ఈ నెల 17న జోర్డాన్‌లోని మువాఫక్ సల్టీ ఎయిర్‌బ్ట?సపై ఇరాన్ చేసిన దాడికి సంబంధించి మరో అమెరికా సైనికుడు కూడా మృతిచెందినట్టు అమెరికా రక్షణశాఖ తాజాగా వెల్లడించింది. ఆ దాడిలో ఇప్పటికే ఇద్దరు సైనికులు మరణించారు. ఇరాన్‌పై తమ యుద్ధం ఖర్చు రూ.3,62 లక్షల కోట్లకు చేరినట్టు అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ తాజాగా వెల్లడించారు. గల్ఫ్‌లో బలగాల నిర్వహణ, యుద్ధం కోసం మరో రూ.8.45 లక్షల కోట్లు అవసరమని.. ఈ మేరకు నిధులను అనుమతించాలని అమెరికా చట్టసభ కాంగట?స్రను కోరారు. అమెరికా, ఇరాన్ మధ్య బుధవారం కూడా పరస్పర దాడులు ఉధృతంగా కొనసాగాయి. అమెరికా దాడులకు ప్రతీకారంగా బుధవారం గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపై ఉధృతంగా దాడులు చేసినట్టు ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్‌జీసీ) ప్రకటించింది. జోర్డాన్‌లోని మువాఫక్ సల్టీ ఎయిర్‌బేస్, ప్రిన్స్ హాసన్, కింగ్ ఫైసల్ స్థావరాలపై డ్రోన్లు, క్షిపణులతో దాడి చేసినట్టు తెలిపింది. ఈ దాడిలో పలు ఎఫ్-15 ఫైటర్లు, రెండు హెలికాప్టర్లు, ఎనిమిది ఎంక్యూ-9 డ్రోన్లు ధ్వంసమయ్యాయని.. మరికొన్ని తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొంది. ఇదిలా ఉండగా, ఎర్ర సముద్రం నుంచి అరేబియా సముద్రంలోకి ప్రవేశించే 'బాబ్ అల్ మందేబ్' జలసంధిలో హౌతీలు ఆంక్షలు పెట్టడంతో చమురు రవాణాపై మరింత ప్రభావం పడింది. చమురు ధర మళ్లీ పెరిగి బ్యారెల్‌కు 95 డాలర్లకు చేరింది.

### సౌదీతో అమెరికా అణు ఒప్పందం

వాషింగ్టన్, జూలై 22: సౌదీ అరేబియాతో అణు ఒప్పందానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆమోదం తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా పౌర అణు కార్యక్రమం కోసం సౌదీలోనే యురేనియం శుద్ధి చేయడానికి మార్గం సుగమమైంది.

## పదేళ్లలో 152 పరీక్షల

# పేపర్లు లీక్

**నెలకు ఒకటి లీక్.. శిక్షలు మాత్రం సున్నా**

**7.50 కోట్ల మంది విద్యార్థులపై తీవ్ర ప్రభావం**

**మోదీ హయాంలో అవినీతిమయమైన విద్యా వ్యవస్థ**

**ప్రతిపక్ష నేతగా ప్రజల గళం వినిపించడం నా బాధ్యత**

**ప్రజల కోసం ఎన్ని దెబ్బలైనా తినడానికి నేను సిద్ధం**

**ధర్మేంద్ర ప్రధాన్ అవినీతిపరుడు, అసమర్థుడు**

**దేశ యువతకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాలి**

**మీడియాతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ**

**ఇంత అప్రజాస్వామికమా?: ప్రియాంక**

**నీట్ విద్యార్థులపై పోలీసు చర్యను ఖండిస్తూ**

**నల్లదుస్తుల్లో పార్లమెంట్ వద్ద విపక్ష ఎంపీల నిరసన**



**న్యూఢిల్లీ, జూలై 22: మీడియా టుడే**
దేశంలో విద్యా వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, గత పదేళ్లలో ఏకంగా 152 పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు లీక్ అయ్యాయని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. సగటున నెలకు ఒక పేపర్ లీక్ అవుతున్నా బాధ్యులైన వారికి పడిన శిక్షలు మాత్రం 'సున్నా' అని మండిపడ్డారు. బుధవారం ఢిల్లీలోని ఇందిరా గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీట్ ప్రశ్నపత్రాల లీకేజీకి నిరసనగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. పోలీసుల లాఠీ దెబ్బలకు గాయపడిన విద్యార్థుల ఆక్రందనల దృశ్యాలను మీడియాకు ప్రదర్శించారు. ఒకప్పుడు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన భారత విద్యా వ్యవస్థ.. మోదీ ప్రభుత్వ హయాంలో అక్రమాలు, లీకేజీలకు నిలయంగా మారిందని మండిపడ్డారు. దేశంలో పేపర్ లీకేజీలు ఒక పెద్ద మాఫియాగా మారాయని, దీని వెనుక ఉన్న బడాబాబులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని రాహుల్ దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం కంటితుడుపు చర్యలకు స్వస్తి చెప్పి, పటిష్ఠ చట్టాలు తీసుకురావాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 'గత దశాబ్ద కాలంలో దేశంలో ఏకంగా 152 పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు లీక్ అయ్యాయి. దీనివల్ల 7.50 కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనమైంది. ఇన్ని లీకేజీలు జరిగినా ఒక్క బాధ్యుడికి కూడా శిక్ష పడకపోవడం దారుణం. నీట్ లీకేజీ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి. విద్యా వ్యవస్థను నాశనం చేసినందుకు ప్రధాని మోదీ దేశ యువతకు క్షమాపణ చెప్పాల'ని రాహుల్ డిమాండ్ చేశారు. 'విద్యా రంగానికి కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు సుమారు రూ.1.4 లక్షల కోట్లు అయితే, ప్రతి ఏటా నీట్ వంటి పరీక్షల కోసం విద్యార్థుల కుటుంబాలు ఏకంగా రూ.1.32 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నాయి. ఇంత సొమ్ము వసూలు చేసి చివరకు 'పేపర్ లీక్ అయింది' అని చెప్పడం ఎంతవరకు సమంజసం? ఇది పక్కా ప్రణాళికతో జరుగుతున్న దోపిడీ కాదా?' అని ప్రశ్నించారు. 'ధర్మేంద్ర ప్రధాన్ అసమర్థుడు, అవినీతిపరుడు. ఈ విద్యా సంక్షోభానికి ఆయనే బాధ్యత వహించాల'ని డిమాండ్ చేశారు.

# తోడ్పాటునివ్వండి!

**కీలక బిల్లులు గట్టెక్కాలి**

**'నీట్' ఆందోళనలు సమసిపోతాయి**

**మహిళా కోటా, డీలిమిటేషన్ ముఖ్యం**

**రాజ్యసభలో బలానికి ఢోకా లేదు**

**లోక్‌సభలో మరింత మద్దతు కావాలి**

**పలు పార్టీలతో చర్చలు జరుపుతున్నాం**

**చంద్రబాబుతో భేటీలో ప్రధాని వెల్లడి!**

**ఆగస్టు 10లోగా రాజ్యాంగ సవరణకు ఆమోదం!**

**'భోగాపురం' ప్రారంభానికి మోదీకి ఆహ్వానం**



**న్యూఢిల్లీ, జూలై 22 మీడియా టుడే**
నీట్ పేపర్ లీక్ వివాదం... 'కాక్రోచ్' ఆందోళనలు... పార్లమెంటులో, బయటా విపక్షాల నిరసనల వేడి.... ఇవన్నీ ఎలా ఉన్నా సరే! ఈ పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో కీలక బిల్లులకు ఆమోదం పొందాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కృత నిశ్చయంతో ఉన్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గాల పునర్ విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులు గట్టెక్కేలా వ్యూహ రచన చేస్తున్నట్లు సమాచారం. దీనిపై బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రధాని కీలక చర్చలు జరిపారు. ఆగస్టు 1న భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించాల్సిందిగా చంద్రబాబు ప్రధానిని ఆహ్వానించారు. ఇదే సమయంలో కీలక బిల్లుల ఆమోదంపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్‌కు సంబంధించిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదించేందుకు అవలంబించాల్సిన వ్యూహంపై దాదాపు 40 నిమిషాలు ముఖాముఖి చర్చలు జరిపా రు. విశ్వసనీయ సమాచారం ప్రకారం... "కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళన, ప్రతిపక్షాల నిరసనలు త్వరలో సద్దుమణుగుతాయి. అది పెద్ద రాజకీయసమస్య కాదు. పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉంది. వచ్చేవారం పార్లమెంటులో కొన్ని కీలక బిల్లులు ఆమో దం పొందుతాయి. ఆతర్వాతివారంలో కీలకమైన రాజ్యాం గ సవరణ బిల్లును ఆమోదించి...మహిళలు ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న రిజర్వేషన్‌ను అమలు చేయాలని భావిస్తు న్నాం" అని మోదీ చెప్పినట్లు తెలిసింది.ఆగస్టు 1లోపే రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. రాజ్యసభలో బిల్లు ఆమోదానికి ఢోకా లేదని, లోక్‌సభలో కొంత సంఖ్యాబలంఅవసరమని ప్రధాని చెప్పినట్లు సమాచారం. ఎన్‌సీపీ, డీఎంకేతో పాటు పలుపార్టీల నేతలతో సంప్రదిస్తున్నామంటూ... 'మీరు కూడా దీనికి తోడ్పడాలి' కోరినట్లు తెలిసింది.

## రాహుల్ విదేశీ ఏజెంట్

**రాంచందర్‌రావు**

**దేశ వ్యాప్తంగా కాంగ్రెస్-బీజేపీ పోటాపోటీ నిరసనలు**

**రాహుల్ తీరును దుయ్యబట్టిన బీజేపీ అధ్యక్షుడు నబీన్**



**హైదరాబాద్, జూలై 22: మీడియా టుడే**
రాహుల్ గాంధీ ఇతర దేశాల నుంచి వస్తున్న కోట్లాది రూపాయల కోసం విదేశీ ఏజెంట్‌లా మారి బంగ్లాదేశ్, నేపాల్ తరహాలో యువతను రెచ్చగొట్టే కుట్రలకు పాల్పడుతున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావు ఆరోపించారు. నీట్ అంశంపై ఢిల్లీలో నిరసనకు దిగిన వారిలో నీట్ విద్యార్థులే లేరని, అసాంఘీక, అల్ట?ట్ర లెఫ్ట్ మూకలతో ఆందోళనలు చేయిస్తున్నారని పేర్కొన్నారు. బీజేపీ బుధవారం చేపట్టిన 'గాం?ధీ భవన్ ముట్టడి' కార్యక్రమంలో భాగంగా రాంచందర్‌రావు నాయకత్వంలో పార్టీ శ్రేణులు గాంధీభవన్‌కు బయలుదేరగా పోలీసులు అడ్డుకున్నారు. రాంచందర్‌రావు సహా పలువురిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ.. గతంలో రైతు ఉద్యమం ముసుగులో, షాహీన్ బాగ్ ఆందోళనలో ఏవిధంగా దేశవ్యతిరేక శక్తులు హైజాక్ చేశాయో, నేడు 'సీజేపీ' పేరుతో జరుగుతున్న ధర్నా కూడా అదే తరహాలో సాగుతోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ దేశవ్యతిరేక, విచ్ఛిన్నకర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు పార్లమెంటు సమావేశాలను బహిష్కరించి వీధి నాటకాలకు తెరలేపారని విమర్శించారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీపై సభలో చర్చకు సిద్ధమని కేంద్రం చెప్పినప్పటికీ రాహుల్ గాంధీ ప్రధాని నివాసం ముట్టడికి దిగడం చట్టసభల పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. మోదీ నాయకత్వంలో దేశం పురోగమిస్తుంటే రాహుల్ గాంధీ, కేజ్రీవాల్ ప్రేరణతో విచ్ఛిన్నకర శక్తులు దేశాన్ని విడగొట్టేందుకు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. నీట్ అంశంపై ఢిల్లీలో జరిగిన నిరసనల్లో ఆర్టికల్ 370 పునరుద్ధరణ, చైనా, పాకిస్థాన్‌కు మద్దతుగా కొందరు దేశవ్యతిరేక నినాదాలు చేయడం దిగ్భ్రాంతికరమన్నారు. కాంగ్రెస్ 'తుక్డే తుక్డే' రాజకీయాలకు వ్యతిరేకంగా బీజేపీ పోరాటం కొనసాగుతుందని, పోలీసుల అరెస్టులకు భయపడేది లేదని రాంచందర్ రావు స్పష్టం చేశారు.

## అర్ధరాత్రి కలకలం..



**కరీంనగర్, మీడియా టుడే**
కరీంనగర్‌లో మరో భారీ దోపిడి జరిగింది. మంగళవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో భగత్‌నగర్ చౌరస్తాలోని అజ్మత్‌అలీ ఇంటిలో దోపిడి దొంగలు చొరబడ్డారు. ఇంటి యజమాని అజ్మత్‌తో పాటు కుటుంబ సభ్యులను తాళ్లతో బంధించిన దుండగులు వెంటతెచ్చుకున్న తుపాకులు, కత్తులతో బెదిరించి, కొట్టి బంగారు ఆభరణాలు, నగదు దోచుకుని పారిపోయారు. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే... భగత్‌నగర్ చౌరస్తాలో అజ్మత్‌అలీకి 10 వరకు షటర్లు ఉండగా పై అంతస్థులో ఒక పోర్షన్‌లో ఆయన నివసిస్తున్నారు. మిగతా ఆరు పోర్షన్లు అద్దెకు ఇస్తుంటాడు. అజ్మత్ అలీ, అతని భార్య, ఇద్దరు కూతుళ్లు ఇంటిలో ఉంటున్నారు. చౌరస్తాకు అతి సమీపంలో ఇళ్లు ఉండడంతో అర్ధరాత్రి వరకు వాహనాల రాకపోకలతో అలికిడిగా ఉంటుంది. పడుకునే ముందు రాత్రి 12 గంటల సమయంలో ప్రతి రోజు ఇంటి ముందు లైట్లను ఆర్పివేసేందుకు ఇంటి యజమాని అజ్మత్ అలీ వెళుతుంటాడు. ఎప్పటి మాదిరిగానే అజ్మత్ అలీ మంగళవారం రాత్రి 12 గంటలకు మొదటి అంతస్థు నుంచి కిందకు దిగారు. అప్పటికే మెట్ల వద్ద నక్కి ఉన్న ఎనిమిది మంది దుండగులు అతడిని పట్టుకుని తాళ్లతో బంధించి పైపోర్షన్‌కు తీసుకువెళ్లారు. అజ్మత్ భార్య మహమూదాబేగం, కూతుళ్లు సాజిదాభాను, అఫ్రిన్‌ను తాళ్లతో బంధించి, అరవకుండా నోటికి గుడ్డ చుట్టారు. అడ్డుకోబోయిన అజ్మత్ అలీ, కూతురు సాజిదా భానును కత్తితో ముఖంపై గాయపరిచారు. టీవీ సౌండ్ పెంచి సెల్‌ఫోన్లను లాక్కున్నారు. నేరుగా బెడ్‌రూంలోకి వెళ్లి బీరువాలో ఉన్న 54 తులాల బంగారం, 30 తులాల వెండి, 25 లక్షల నగదు దోచుకుని ఇంటి నుంచి బయటకు వచ్చారు. ఇంటి ఆవరణలో పార్క్ చేసి ఉన్న రెండు బైక్‌లను తీసుకుని వాటిపైనే పారిపోయారు.

## గాంధీ, గాడ్సే వారసుల మధ్య పోరు

**ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలి**

**లేదంటే తెలంగాణ నుంచే 'సడక్ సే సంసద్' పోరాటం**

**రాహుల్, ప్రియాంకపై దాడి చేయించిన కేంద్రం**

**కొడంగల్‌లో కాంగ్రెస్ నిరసనలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు**

**నాపై ఆ 'రెండు పార్టీలు' కుట్రలు చేస్తున్నాయి**

**కొడంగల్‌లో ఓట్లు తొలగించి దొంగదెబ్బ తీసే ప్రయత్నం**

**బీఎల్‌ఏలతో సమీక్షలో సీఎం.. సర్ ఫారం బీఎల్‌వోకు అందజేత**




**వికారాబాద్, జూలై 22 మీడియా టుడే**
నీట్ ప్రశ్నపత్రాలను లీక్ చేసి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేంద్ర క్యాబినెట్ నుంచి ఆయనను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే 'సడక్ సే సంసద్' వరకు పోరాటాన్ని తెలంగాణ నుంచే ప్రారంభిస్తామన్నారు. విద్యార్థులపై బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, రాజ్యాంగం కల్పించిన నిరసన తెలిసే హక్కును అణచివేసే ప్రయత్నం జరుగుతోందని మండిపడ్డారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం సాక్షిగా రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీపై కేంద్ర ప్రభుత్వం పోలీసులతో పాశవిక దాడి చేయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పోరాటం కాంగ్రెస్, బీజేపీ మధ్య కాదని, గాంధీ వారసులకు, గాడ్సే వారసులకు మధ్య జరుగుతున్న పోరాటమని అన్నారు. రాహుల్, ప్రియాంకపై పోలీసుల దాడి, అరెస్టును నిరసిస్తూ బుధవారం కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ర్యాలీ, ధర్నాలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నీట్ ప్రశ్నపత్రాలను కోట్ల రూపాయలకు విక్రయించి విద్యార్థుల జీవితాలను చీకటిమయం చేశారని ఆరోపించారు. ఇదుకు ధ ర్మేంద్ర ప్రధాన్‌ను, నిందితులను జైల్లో పెట్టాల్సిందిపోయి.. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై, యువతపై పోలీసులు ప్రతాపం చూపించారని మండిపడ్డారు. ఆందోళన చేస్తున్న ఆడపిల్లల దుస్తులు చింపేసి.. వారిపై దాడి చేశారని, విద్యార్థుల తలలు పగులగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. పదుల సంఖ్యలో విద్యార్థులు కనిపించడం లేదని, వారిని ఎక్కడికైనా తీసుకెళ్లారా? లేక కిడ్నాప్ చేశారో తెలియడం లేదని అన్నారు.

# "నల్లబాలు" కేసు - తెలంగాణ హైకోర్టు ఇచ్చిన
# చారిత్రాత్మక తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది

### పోలీసులకు కఠినమైన మార్గదర్శకాలు జారీ చేసింది



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూలై 21:**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలపై సోషల్ మీడియాలో (ట్విట్టర్ /ఎక్స్‌వతీ) విమర్శనాత్మక పోస్టులు పెట్టారని మరియు బీఆర్ఎస్ (దీ=ూ) అధికారిక పోస్టులను రీ-ట్వీట్ చేశారని నల్లబాలుపై పోలీసులు పలు కేసులు నమోదు చేశారు.దీనిపై స్పందించిన తెలంగాణ హైకోర్టు, రాజకీయ విమర్శలు చేయడం నేరం కాదంటూ 2025 సెప్టెంబర్‌లో నల్లబాలుపై నమోదైన FIRలను కొట్టేసింది. అంతే కాకుండా, సోషల్ మీడియా పోస్టులపై ఇష్టానుసారంగా కేసులు పెట్టకూడదని పోలీసులకు కఠినమైన మార్గదర్శకాలు జారీ చేసింది.హైకోర్టు ఇచ్చిన ఆ మార్గదర్శకాలను, కేసు కొట్టివేతను వ్యతిరేకిస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.తేదీ :02-02-2026 ఈ విషయం ఈరోజు విచారణకు వచ్చింది.దీనిని విచారించిన ధర్మాసనం :గౌరవనీయులైన వీతీ. జస్టిస్ జీదీ పార్దివాలా గౌరవనీయులు వీతీ. పిటిషనర్(ల) కోసం జస్టిస్ విజయ్ బిష్ణోయ్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది.తెలంగాణ రాష్ట్రం తరపున హాజరైన సీనియర్ న్యాయవాది శ్రీ సిద్ధార్థ్ లూత్రా. ప్రతివాది(ల) తరపున న్యాయవాదుల వాదనలు విన్న తరువాత కోర్టు ఈ క్రింది ఉత్తర్వును జారీ చేసింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున దాఖలు చేసిన ఈ పిటిషన్లు, తెలంగాణ హైకోర్టు 10.09.2025 తేదీన ఇచ్చిన తీర్పు మరియు ఉత్తర్వుకు వ్యతిరేకంగా దాఖలు చేయబడ్డాయి. ఆ తీర్పు ద్వారా హైకోర్టు పలు క్రిమినల్ పిటిషన్ల సమూహాన్ని పరిష్కరించి, తద్వారా సదరు ఎఫ్ఐఆర్‌లలో పేర్కొన్న నేరాలకు గాను ఇక్కడి ప్రతివాదులపై నమోదు చేసిన క్రిమినల్ విచారణలను రద్దు చేసింది.

**ఉత్తర్వులోని క్రియాశీలక భాగం ఈ విధంగా ఉంది:-**
పై ఆదేశాల దృష్ట్యా, క్రిమినల్ పిటిషన్ నెం. 4905, 4903, మరియు 8416/2025 అనుమతించబడ్డాయి. తత్ఫలితంగా, పిటిషనర్‌పై (అ) తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీ) పరిధిలోని జజ్జూరా రామగుండం పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఖీ×= నెం. 08/2025; (ఆఆ) టీజీసీ పరిధిలోని జజ్జూరా కరీంనగర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఖీ×= నెం. 13/2025; మరియు (ఆఆఆ) రామగుండం, +ఆఞ-× టౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఖీ×= నెం. 146/2025 కేసులలోని విచారణలు ఇందుమూలంగా రద్దు చేయబడ్డాయి.రాష్ట్రం తరపున హాజరైన సీనియర్ న్యాయవాది శ్రీ సిద్ధార్థ్ లూత్రా, ఈ విషయం యొక్క యోగ్యతల వరకు తాను వాదించడానికి ఏమీ లేదని చాలా నిష్పక్షపాతంగా సమర్పించారు.అయితే, సవాలు చేయబడిన తీర్పులోని 29వ పేరాలో హైకోర్టు నిర్దేశించిన విస్తృత మార్గదర్శకాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పవలసినది ఉంది. శ్రీ లూత్రా ప్రకారం, హైకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలు ఒకదానికొకటి పొంతన లేకుండా ఉన్నాయి మరియు అటువంటి పరిస్థితులలో, ఈ కోర్టు ఆ మార్గదర్శకాలను పరిశీలించి, ఆ పొంతనలేనితనాలను సరిదిద్దాలని ఆయన కోరారు.

**29వ పేరా ఈ విధంగా ఉంది:-**
ఈ తీర్పును ముగించే ముందు, ఈ కోర్టు కొన్ని పరిశీలనలు చేయడం అవసరమని భావిస్తోంది. ఇందులో చర్చించిన వాస్తవ మరియు చట్టపరమైన స్థితిని దృష్టిలో ఉంచుకుని, ప్రాథమిక హక్కులను పరిరక్షించడంతో పాటు, క్రిమినల్ ప్రక్రియను యాంత్రికంగా లేదా ఏకపక్షంగా ప్రారంభించకుండా నిరోధించే ఉద్దేశ్యంతో, సోషల్ మీడియా పోస్టుల ఆధారంగా ప్రారంభించిన విచారణలతో వ్యవహరించేటప్పుడు పోలీసు అధికారులు మరియు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ల కోసం కార్యాచరణ మార్గదర్శకాల సమితిని సూచించడం సముచితం. అటువంటి పోస్టులకు సంబంధించి ప్రథమ సమాచార నివేదికల (FIR'T) నమోదును కోరే కేసులలో ఈ ఆదేశాలు ప్రత్యేకంగా వర్తిస్తాయి. తదనుగుణంగా, పోలీసు అధికారులు ఈ క్రింది మార్గదర్శకాలకు కట్టుబడి ఉండాలని ఆదేశించబడమైనది: దావా వేసే అర్హతను ధృవీకరించుకోవడం: పరువు నష్టం లేదా అలాంటి ఇతర నేరాలకు సంబంధించి ఏదైనా ఎఫ్ఐఆర్ నమోదు చేసే ముందు, ఫిర్యాదుదారుడు చట్ట ప్రకారం "బాధితుడు" అవునో కాదో పోలీసులు ధృవీకరించుకోవాలి. దావా వేసే అర్హత లేని, సంబంధం లేని మూడవ పక్షాల ఫిర్యాదులు చెల్లుబాటు కావు, అయితే ఆ ఫిర్యాదు గుర్తించదగిన నేరానికి సంబంధించినది అయితే మినహాయింపు ఉంటుంది.. విచారణార్హమైన నేరాలలో ప్రాథమిక విచారణ: ఒక విజ్ఞప్తి/ఫిర్యాదు విచారణార్హమైన నేరాన్ని వెల్లడించినప్పుడు, పోలీసులు, నేరాన్ని నమోదు చేయడానికి ముందు, ఆరోపించబడిన నేరానికి సంబంధించిన చట్టబద్ధమైన అంశాలు ప్రాథమికంగా రుజువయ్యాయో లేదో నిర్ధారించుకోవడానికి ప్రాథమిక విచారణను నిర్వహించాలి.(. మీడియా పోస్ట్/ప్రసంగ సంబంధిత నేరాలకు అధిక ప్రమాణం: హింస, ద్వేషం లేదా ప్రజా అశాంతికి ప్రేరేపించడాన్ని వెల్లడించే ప్రాథమిక సాక్ష్యం (ప్రైమా ఫేసీ మెటీరియల్) ఉంటే తప్ప, శత్రుత్వాన్ని ప్రోత్సహించడం, ఉద్దేశపూర్వక అవమానం, ప్రజా అశాంతి, ప్రజా భద్రతకు ముప్పు లేదా రాజద్రోహం వంటి ఆరోపణలు ఉన్న ఏ కేసునూ నమోదు చేయరాదు. కేదార్ నాథ్ సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్ , 1962 సప్ (2) ఎస్.సి.ఆర్ 769, మరియు శ్రేయా సింఘాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, (2015) 5 ఎస్.సి.సి 1 కేసులలో నిర్దేశించిన సూత్రాలకు అనుగుణంగా ఈ ప్రమాణాన్ని తప్పనిసరిగా వర్తింపజేయాలి.. రాజకీయ ప్రసంగం/పోస్టుల రక్షణ: కఠినమైన, అభ్యంతరకరమైన లేదా విమర్శనాత్మక రాజకీయ ప్రసంగాలకు సంబంధించి పోలీసులు యాంత్రికంగా కేసులు నమోదు చేయరాదు. ఆ ప్రసంగం హింసను ప్రేరేపించేదిగా ఉన్నప్పుడు లేదా ప్రజాశాంతికి తక్షణ ముప్పు కలిగించినప్పుడు మాత్రమే క్రిమినల్ చట్టాన్ని ప్రయోగించవచ్చు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(a) కింద స్వేచ్ఛాయుత రాజకీయ విమర్శకు కల్పించిన రాజ్యాంగ రక్షణలను ఖచ్చితంగా అమలు చేయాలి.. విచారణార్హం కాని నేరంగా పరువు నష్టం: పరువు నష్టం అనేది విచారణార్హం కాని నేరంగా వర్గీకరించబడినందున, పోలీసులు అటువంటి విషయాలలో నేరుగా FIR లేదా నేరాన్ని నమోదు చేయలేరు. ఫిర్యాదుదారుని సంబంధిత మేజిస్ట్రేట్‌ను సంప్రదించమని ఆదేశించాలి. దీనీూలోని సెక్షన్ 174(2) కింద మేజిస్ట్రేట్ యొక్క నిర్దిష్ట ఉత్తర్వుపై మాత్రమే పోలీసు చర్య తీసుకోవచ్చు.(vi). అరెస్టు మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోవడం: అన్ని సందర్భాల్లో, పోలీసులు అర్నేష్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్, (2014) 8 ఎజఆ 273 కేసులో నిర్దేశించిన సూత్రాలను ఖచ్చితంగా పాటించాలి. ఆటోమేటిక్ లేదా యాంత్రిక అరెస్టులు అనుమతించబడవు, మరియు క్రిమినల్ ప్రొసెస్ అమలులో అనుపాత సూత్రాన్ని తప్పనిసరిగా పాటించాలి.. సున్నితమైన కేసులలో ముందస్తు న్యాయ పరిశీలన: రాజకీయ ప్రసంగం/పోస్ట్ లేదా ఇతర సున్నితమైన భావప్రకటనా రూపాలకు సంబంధించిన విషయాలలో, ప్రతిపాదిత చర్య చట్టబద్ధంగా నిలబడగలదని నిర్ధారించుకోవడానికి, పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసే ముందు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నుండి ముందస్తు న్యాయ సలహా పొందాలి. (ఆఆఆ). అసంబద్ధమైన లేదా దురుద్దేశపూరిత ఫిర్యాదులు: ఒక ఫిర్యాదు అసంబద్ధమైనదని, వేధించేదని, లేదా రాజకీయ ప్రేరేపితమైనదని తేలితే, దర్యాప్తు చేయడానికి తగినంత ఆధారాలు లేవని పేర్కొంటూ, పోలీసులు దీనీూ లోని సెక్షన్ 176(1) కింద ఆ విషయాన్ని ముగివేయాలి.మేము 29వ పేరాను క్షుణ్ణంగా పరిశీలించాము. హైకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలతో సహా, హైకోర్టు ఇచ్చిన వివాదాస్పద తీర్పు మరియు ఉత్తర్వులో మేము జోక్యం చేసుకోకూడదనే అభిప్రాయానికి వచ్చాము.పైన పేర్కొన్న వాటితో, ప్రత్యేక అనుమతి పిటిషన్లు కొట్టివేయబడ్డాయి. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తు(లు) ఏవైనా ఉంటే, అవి పరిష్కరించబడినట్లుగా పరిగణించబడతాయి.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో కృషి చేద్దాం

### -కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 22 :**
కరీంనగర్ కలెక్టర్ మాట్లాడుతూ రోడ్లపై వర్షపు నీరు నిల్వకుండా అధికారులు చూడాలని, ప్రమాదాలు జరిగే చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, గుర్తించిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి అని అన్నారు. కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. దీనికి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, రవాణా శాఖ, పోలీస్ శాఖ, ఆర్అండ్ బీ అధికారులు, ఆర్టీసీ, ఎన్ హెచ్ఏఐ పీడీ భరద్వాజ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.రోడ్డు భద్రత కమిటీ చైర్ పర్సన్ గా కలెక్టర్ మాట్లాడారు. వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదకర ప్రదేశాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్‌స్పాట్లను గుర్తించి, అక్కడ స్పీడ్ బ్రేకర్లు, రిఫ్లెక్టర్లు, హెచ్చరిక బోర్డులు, రోడ్డు మార్కింగ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాకాలంలో వరద నిలిచే రోడ్లపై ప్రత్యేక దృష్టి సారించి.. నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చి దెబ్బతిన్న రహదారులకు మరమ్మత్తులు చేయాలని పేర్కొన్నారు. వాహనదారులకు తెలిసేలా మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు, కల్వర్టులకు పసుపు రంగు వేయించి హెచ్చరిక గుర్తులు ఏర్పాటు చేయాలన్నారు.

**నగరంలో లైటింగ్ వ్యవస్థ మెరుగుపరచాలి**
కరీంనగర్ నగరపాలక పరిధిలో ప్రధాన రహదారులపై లైటింగ్ వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అవసరమైన చోట లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యాసంస్థలు, ఆస్పత్రులు, రద్దీ కూడళ్ల వద్ద ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు, వాహనదారులకు సైతం రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం నడుచుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారుల వెంట ఆక్రమణలు, రోడ్డు ప్రమాదాల నివారించేందుకు నిఘా,



పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. స్పీడ్ డిటెక్టర్లు, కెమెరాలు , సైన్ బోర్డులు, ఎమర్జెన్సీ కాల్ బాక్సుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. బ్లాక్ స్పాట్ వద్ద హైమాస్ట్ లైటింగ్ ఎన్ఫోర్స్మెంట్ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని కోరారు. ఈ ప్రక్రియ మొత్తం 60 రోజుల్లో పూర్తి కావాలని ఆదేశించారు. 15 రోజులకు ఒకసారి రవాణా శాఖ, పోలీస్ శాఖ, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు సమావేశమై రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జాతీయ రహదారిపై ప్రయాణించే వారి కోసం అందిస్తున్న టోల్ ఫ్రీ నెంబర్ 1033 గురించి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలను యువతను నట్టేట ముంచిన మోడీ ప్రభుత్వం

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పన్ తిరుపతమ్మ సుధీర్ కేంద్ర విద్యా శాఖ మంత్రిని బర్తరఫ్ చేసేంతవరకు ఉద్యమం ఆగదు**

**దేశ యువత బిజెపి ప్రభుత్వానికి గోరి కట్టడం కాయం.**



**నడిగూడెం, జూలై 22(మీడియా టుడే)-:**
నీట్ పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని లేనిపక్షంలో ప్రధాని మోడీ విద్యా మంత్రిని బర్తరఫ్ చేయాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పార్లమెంటులో నీట్ పై చర్చ పెట్టాలని కోరుతూ మంగళవారం సాయంత్రం ప్రధాని మోదీ ఇంటి ముందు శాంతి యుతంగా ధర్నా చేస్తున్న కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ,కేసీ వేణుగోపాల్ లను అక్రమఅరెస్టు ను నిరసిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల ఆదేశం మేరకు నడిగూడెం మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ నందు చైర్పన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ మాట్లాడుతూ 22 లక్షల మంది అభ్యర్థుల జీవితాలతో చెలగాటమాడిన బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని, అమరులైన 22 మంది విద్యార్థులకు కోటి రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను మంత్రి మండలి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.నీట్ అంశంపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలన్నారు.భారత ప్రధాని నరేంద్ర మోదీ మౌనం వీడాలన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని 13 ఏళ్లలో 26 కోట్ల ఉద్యోగాలు ఇవ్వకుండా మోడీ బిజెపి ప్రభుత్వం యువతను మోసం చేసిందన్నారు మోడీ దేశాన్ని దేశ ప్రజలను అన్ని రంగాలలో నాశనం చేసి వ్యవస్థలను చిన్న భిన్నం చేశారన్నారు 13 ఏళ్ల నుండి ఇచ్చిన హామీలు నెరవేర్చని బిజెపి ప్రభుత్వాన్ని దేశ ప్రజలు దేశ యువత కలిసి మోడీ ప్రభుత్వాన్ని తరిమికొట్టి గోరీ కట్టటం ఖాయమన్నారు అనంతరం నల్ల రిబ్బన్లు నోటికి కట్టుకొని నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కేంద్ర సర్పంచ్ దున్నా శ్రీనివాస్,వివిధ గ్రామాల సర్పంచులు భూక్యా వెంకటరెడ్డి, కంభంపాటి సరిత చైతన్య,వేల్పుల సోమయ్య,దున్నా నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు శ్రీనివాస్, కార్యదర్శి గుర్రం నీలిమ గాంధీ, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి,గడ్డం మల్లేష్ యాదవ్,చేవరెడ్డి రమేష్ ప్రసాద్,పాతకోట్ల నాగేశ్వరరావు,కాసాని శివలింగం,తమ్మల సుబ్బారావు,బొడ్డు గోవర్ధన్,గుండు విజయ రామారావు,అనంతుల ఉపేందర్, సూకపంగు వెంకటేశ్వర్లు బాణాల సతీష్ కుమార్, నేలమర్తి శ్యామ్,షేక్ మౌలానా,పల్లపు గోపాల్,కంభంపాటి శ్రీనివాస్,కాసాని శివకృష్ణ,గుంజ తిరుమలేష్, శ్రీరాములు శ్రీనివాస్, కొల్లి వెంకట్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల కార్యకర్త (Child Rights Activist) బాలల హక్కుల సంఘం వ్యవస్థాపకుడు పీ. అచ్యుతరావు 6వ వర్ధంతి

### బాలల హక్కుల ఉద్యమకారుడిగా దేశవ్యాప్త గుర్తింపు పొందిన అచ్యుత రావు








**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూలై 21:**
బాలల హక్కుల సంఘం ఫౌండర్ ప్రెసిడెంట్ అచ్యుత రావు గారు మనలను విడిపోయి అప్పుడే ఆరు సంవత్సరాలు అయింది. బాలల హక్కులకు ఎక్కడ ఆటంకమైన మరు నిమిషం తను వారికి అండగా ఉండేవారు,24/7 వారికి నేనున్న అనే భరోసా ఇచ్చేవారు.ఎక్కడ ఎవరికి తల్లొగ్గే వారు కాదు. చిన్నారులకు న్యాయం జరిగే వరకు పోరాడిన మహోన్నత వ్యక్తి.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రముఖ బాలల హక్కుల కార్యకర్త (జప్లుఞ్రీ =అప్టీం ాఆజఆజాఆర్) మరియు బాలల హక్కుల సంఘం వ్యవస్థాపకుడు పి. అచ్యుతరావు. సుమారు 30 ఏళ్లకు పైగా హైదరాబాద్ కేంద్రంగా పనిచేసిన ఆయన, బాల్య వివాహాలు, బాల కార్మికుల వ్యవస్థ, మరియు పిల్లలపై జరిగే లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించారు.తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ బాలల హక్కులు ఉల్లంఘన జరిగినా స్పందించి, పిల్లల రక్షణకు, పునరావాసానికి తన ఎన్జీవో ద్వారా ఎనలేని కృషి చేశారు.ఆయన జూలై 22, 2020న కరోనా వైరస్ (జూ౧ఆ-19) బారిన పడి, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.అచ్యుత రావు గారి జ్ఞాపకార్థం ఈ రోజు 22 వ తేది హిమాయత్ నగర్ లోని భూలక్ష్మి గుడి దగ్గర మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించామని అని బాలలహక్కుల సంఘం ప్రస్తుత అధ్యక్షురాలు అనూరాధ రావు గారు తెలియచేసారు.ఈ అన్న ప్రసాద కార్యక్రమంలో 500 కు పైగా పాల్గొన్నారు.

# న్యూ ఢిల్లీలో నీట్ పేపర్ లీక్ ఘటన పై కేంద్ర విద్యాశాఖ మంత్రి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన.

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 22 :**



కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ,నీట్ పేపర్ లీక్ ఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ లోని కార్ఖానగడ్డ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ శ్రేణులు శాంతియుత నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం గాంధీ విగ్రహం నుండి కరీంనగర్ ఎంపీ, కేంద్రమంత్రి బండి సంజయ్ కార్యాలయం వరకు వెళ్లి కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముట్టడించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, తాజా మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ గారు,కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు గారు,కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# తానూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ జానకి షర్మిల

**తానూర్, జూలై 22():**



నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల బుధవారం తానూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా రిసెప్షన్ కౌంటర్‌ను పరిశీలించి, ఫిర్యాదుదారులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం ముఖ్యమైన రికార్డులు, కేసు డైరీలు, పెండింగ్ కేసుల వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. స్టేషన్‌కు వచ్చే బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ ఆవరణలో ఆమె మొక్కలు నాటారు. ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు.

# పూజ్య శ్రీ శంకర స్వామి మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నాయకుడు అందెల శ్రీరాములు

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 22 న్యూస్,**



పూజ్య శ్రీ శంకర స్వామి వారు ఈరోజు భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గ కార్యాలయానికి విచ్చేసి బీజేపీ నాయకుడు శ్రీ అందెల శ్రీరాములు గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆశ్రమ చౌరబాటుదారులు, రోహింగ్యాలు, బంగ్లాదేశీయుల అంశాలపై తాము నిర్వహిస్తున్న ఉద్యమం గురించి శ్రీరాములు గారు స్వామిజీకి వివరించారు. ఈ ఉద్యమానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని, తమ వంతు సహకారం అందిస్తామని శ్రీ శంకర స్వామి వారు పేర్కొన్నారు.అదేవిధంగా, తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తూ, గోల్కొండ కోటపై కాషాయ ధ్వజం రెపరెపలాడాలని సంకల్పం వ్యక్తం చేశారు. అనంతరం శ్రీరాములు గారిని ఆశీర్వదించిన శ్రీ శంకర స్వామి వారు, వారి ప్రజాసేవా కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా "దేశ భద్రతపై రాజీ లేదు... ఆశ్రమ చౌరబాటుదారులపై మా పోరాటం నిరంతరం కొనసాగుతుంది. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ విజయమే మా సంకల్పం" అని శ్రీ అందెల శ్రీరాములు పేర్కొన్నారు.

మీడియా టుడే

గురువారం,జూలై 23, 2026

# BLA\T ప్రతి ఇంటికీ వెళ్లాలి

## KLR ఆగస్టు 3లోపు SIR కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి - కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 22 న్యూస్**




ఓటర్ల సమగ్ర ప్రత్యేక సవరణ (SIR) కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు (BLA\T) ఆగస్టు 3లోపు పూర్తి స్థాయిలో క్షేత్రస్థాయిలో పనిచేయాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=) పిలుపునిచ్చారు .నియోజకవర్గంలోని 542 బూత్‌లలో పనిచేస్తున్న దీూాలు, వారి బృందాలు, 92 మంది బూత్ ఇన్‌చార్జులు, 17 మంది డివిజన్ అధ్యక్షులు, 17 మంది అబ్జర్వర్లు, 4 మంది కో-ఆర్డినేటర్లు సమన్వయంతో పని చేసి కాంగ్రెస్ ఓట్లు గల్లంతు కాకుండా చూడాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందాలంటే ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కున... హక్కును కాపాడుకోవాలని అన్నారు. నిజమైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, మహేశ్వరం నియోజకవర్గంలో 100 శాతం ూ×= ప్రక్రియ పూర్తి అయ్యేలా దీూాలు ప్రభుత్వ అధికారులు, దీూాలతో సమన్వయం చేసుకుని పనిచేయాలని కోరారు.అలాగే, ూ×= ప్రక్రియను అడ్డం పెట్టుకుని మైనార్టీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని బీజేపీపై ఆరోపించారు. ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండేలా అవగాహన కల్పించి, మరణించిన వారి పేర్లు, నకిలీ ఓట్ల తొలగింపులో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు, ఫోన్ నంబర్లు సేకరించాలని, పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో సమిష్టిగా పనిచేసి ూ×= కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఖూ= పిలుపునిచ్చారు.-

# మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

## జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల

**తానూర్,జులై, 22():**




హరిత తెలంగాణే మన అందరి లక్ష్యం వృక్షో రక్షతి రక్షితః అనే నినాదంతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి అని నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల పిలుపునిచ్చారు, బుధవారం మండల కేంద్రమైన తానూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీకి పోలీసు అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు, అనంతరం స్టేషన్‌లోని పాత నేరస్తుల రికార్డులు, కేసులకు సంబంధించిన దస్త్రాలు, ఇతర కీలక రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్ కేసుల విచారణను వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు, తదనంతరం పోలీసు అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులతో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, పచ్చని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సాయి కిరణ్, ముథోల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ నాయక్, తానూర్ ఎస్సై షేక్ జుబేర్,తానూర్ సర్పంచ్ జాదవ్ సుగంధ, పోలీసు సిబ్బంది,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో అధికారులతో సమీక్ష సమావేశం

**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే ,జూలై 22**




నేడు హుస్నాబాద్ ఐఓసిలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గ 7 మండలాలకు సంబంధించి వర్షకాలం - 2026 ఎల్ నీ నో ప్రభావం ఎదుర్కొనేందుకు ఆయా శాఖల అధికారులతో నిర్వహించనున్న సమీక్ష సమావేశ ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కె. హైమావతి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హుస్నాబాద్ నియోజవర్గ ఎల్ నీ నో ప్రభావం ఎదుర్కొనేందుకు నిర్వహించే సన్నాహక సమావేశానికి 3 జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ, ఉద్యానవన, గ్రామపంచాయతీ, గ్రామీణాభివృద్ధి, నీటిపారుదల, విద్యుత్ తదితరులు శాఖల అధికారులందరు హాజరు అవుతారని , వారి యొక్క యాక్షన్ ప్లాన్ తెలపడం కోసం ప్రొజెక్టర్ ఏర్పాటు చెయ్యాలని, జిల్లాల వారిగా అధికారులకు సిటింగ్ తో పాటు,వాటర్ సౌకర్యం కల్పించాలని అలాగే ఉదయం నుండి సాయంత్రం వరకు సమావేశం కొనసాగుతుందని మధ్యాహ్నం లంచ్ ఏర్పాటు సైతం చెయ్యాలని, ఫర్నిచర్, మైక్ సెట్టింగ్, నిరంతర విద్యుత్, ఎక్కడ కూడా లోటు కాకుండా చూసుకోవాలనీ జిల్లా కలెక్టర్ ఆర్డీఓ రామ్మూర్తి నీ ఆదేశించారు.

# ఏన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**మందమర్రి, జులై 22,(మీడియా టుడే ).**




ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మందమర్రి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ సంతోష్ కుమార్ తో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను పరిశీలించారు. ప్రజల నుండి సేకరించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియలో జాగ్రత్త వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా వివరాలు నమోదు చేయాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రక్రియ వేగవంతానికి బూత్ స్థాయి ఏజెంట్లు, వాలంటీర్లు, యువత సహకారం తీసుకోవాలని తెలిపారు. భూభారతి, సాదా బైనమా, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు.

# వెన్నేపల్లిలో భర్త కోసం ఇంటి ముందు భార్య చిన్నారి పాపతో కలిసి బైఠాయింపు..!

## రెండో పెళ్లి చేసుకుని అన్యాయం చేశాడంటూ కన్నీరు.. మేఘన - న్యాయం చేయాలని డిమాండ్



**చిగురుమామిడి మండల రిపోర్టర్ మీడియా టుడే , జూలై 22**

మాయమాటలతో తనను నమ్మించి,జీవితాంతం తోడుంటానని ప్రమాణం చేసిన భర్త.. మరో మహిళ మోజులో పడి తనను,తన కన్న బిడ్డను రోడ్డున పడేశాడంటూ కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెన్నేపల్లి గ్రామానికి చెందిన ఈరాల మేఘన రోదిస్తూ తన భర్త ఇంటి ఎదుట బైఠాయించి మంగళవారం ధర్నాకు దిగిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతుంది.వివరాల్లోకి వెళ్తే సిద్దిపేట జిల్లా కోహెడ మండలం నాగసముద్రాల గ్రామానికి చెందిన మేఘనను సైదాపూర్ మండలం వెన్నేపల్లికి చెందిన ఈరాల రాజు అనే వ్యక్తితో 2022లో ఇరు కుటుంబాల పెద్దల సమక్షంలో కట్న కానుకలతో వివాహం జరిపించారు. వీరికి ఒక చిన్నారి కూతురు క్రిత్యశ్రీ వయస్సు 3 సంవత్సరాలు ,జన్మించింది.పెళ్లికి ముందే రాజు మరో యువతీతో ప్రేమాయణం నడిపించాడని ఇదంతా తెలిసి తనతో పెళ్లి చేయించి తనను,తన కుటుంబాన్ని నానా ఇబ్బందులు పెడుతున్నారని మేఘన రోధించారు.భర్త ప్రవర్తనలో మార్పును గమనించి భర్తను నిలదీయాగ భార్యాపిల్లలను నిర్లక్ష్యం చేస్తూ, మానసికంగా, శారీరకంగా వేధించడం ప్రారంభించారని తెలిపారు.ఈ క్రమంలోనే సదరు భర్త..భార్యకు తెలియకుండా రహస్యంగా మరో మహిళను వివాహం చేసుకున్నాడని బాధితురాలు ఆరోపిస్తుంది.రెండో పెళ్లి చేసుకున్నప్పటి నుంచి తమను పూర్తిగా వదిలేసి హైదరాబాదులో రహస్యంగా జీవిస్తున్నారని,విషయం తెలిసి తన తండ్రి గుండెపోటుతో మృతి చెందారని మేఘన కన్నీరుమున్నీరైంది .పంచాయతీలు పెట్టి ప్రజాప్రతినిధులు, కులపెద్దలు చెప్పినా తన భర్త రాజు వినకపోవడంతో విసిగిపోయిన బాధితురాలు తన చిన్నారి కూతురిని ఎత్తుకుని భర్త నివాసం ఉంటున్న ఇంటి ముందుకు చేరుకొని ధర్నాకు దిగారు.న్యాయం జరిగే వరకు ఇక్కడి నుండి కదిలేది లేదంటూ తన కుటుంబ సభ్యులతో అక్కడే బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్నారు.చిన్నారితో కలిసి తల్లి ఇంటి వద్ద ధర్నా చేయడం చూసి స్థానికులు అయ్యో పాపం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమకు న్యాయం చేయాల్సిన పోలీసులు తనపై, తమ కుటుంబసభ్యులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బాధితులు మండిపడుతున్నారు. ఇట్టి విషయమై బాధితురాలి భర్త రాజును వివరణ కోరగా తాను అందుబాటులో లేనని తాను ఎవరిని వివాహం చేసుకోలేదని, తనపై చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని స్పష్టం చేశారు.

# హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మహాధర్నా

## రాహుల్ గాంధీ , మల్లిఖార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ. అరెస్టుకు నిరసనగా

**చిగురుమామిడి మండల రిపోర్టర్ మీడియా టుడే, జూలై 22**

హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ,ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, ముఖ్య నేతల అరెస్టులకు నిరసనగా మంత్రి పొన్నం ప్రభాకర్ ధర్నా చేపట్టారు. జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల పై లాఠీచార్జిని నిరసిస్తూ రాహుల్ గాంధీ చేపట్టిన శాంతియుత నిరసన కార్యక్రమం లో నిరంకుశత్వంగా వ్యవహరిస్తు అరెస్ట్ చేయడానికి తీవ్రంగా ఖండింస్తు కాంగ్రెస్ పార్టీ మహాధర్నా. చేపట్టారు . మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ కి కారణమైన .కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి . నీట్ పేపర్ లీక్ పై హోంమంత్రి సమాధానం చెప్పాలి. అన్నారు నీట్ పేపర్ లీక్ తో ఆత్మహత్యకు పాల్పడ్డ విద్యార్థుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి ఢిల్లీలో విద్యార్థుల లాఠీచార్జి హింసపై విచారణ జరిపించాలని ఫ్లకార్డులతో నిరసన, తెలిపారు దేశంలో జరుగుతున్న అనేక పరిణామాల్లో ప్రజాస్వామ్యాన్ని విశ్వసిస్తున్న పార్టీ గా విద్యార్థులపై జరిగిన దాడికి నిరసనగా వారికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ,ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే , ప్రియాంక గాంధీ, ఎంపీలు ధర్మేంద్ర ప్రధాన్ ను రాజీనామా చేయాలని చేసిన శాంతియుత నిరసనగా నిరంకుశత్వంగా వ్యవహరిస్తూ అరెస్ట్ చేశారు. విద్యార్థుల నిరసన ప్రజాస్వామ్యంలో స్వతంత్ర ఉద్యమాన్ని, సత్యాగ్రహాన్ని తలపించింది శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థులు తిరగబడకుండా పోలీసులు కొడుతుంటే ఇంకా కొట్టండి అని గాంధేయవాది గా నిరసన తెలిపారు అనేక మంది విద్యార్థులకు గాయాలయ్యాయి.విద్యార్థుల లాఠీచార్జ్ పై కనీసం హోంమంత్రి సంఘీభావం కూడ తెలపలేదు.ఇప్పటికే ఛాత్రోంకి గుంజ్ పేరుతో దేశ వ్యాప్తంగా విద్యార్థులతో రాహుల్ గాంధీ విద్యా వ్యవస్థ పై మాట్లాడుతు విద్యార్థుల గొంతు వినిపిస్తున్నారు .నరేంద్ర మోడీ ఇంటి ముందు శాంతియుత నిరసన చేస్తే అక్రమ అరెస్టులు చేశారు దానిపై నరేంద్ర మోడీ ఇంత వరకు




మాట్లాడలేదు స్వాతంత్ర్యాన్ని తెచ్చిన పార్టీగా ప్రజాస్వామ్యానికి రక్ష కాంగ్రెస్ పార్టీ అని అన్నారు లాఠీచార్జి కి బాధ్యులైన వారిని సస్పెండ్ చేయాలి. నీట్ పేపర్ లీకేజీ కారణమైన ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి ధర్మేంద్ర ప్రధాన్ ను మోదీ ఎందుకు కాపాడుతున్నారు. అన్నారు ఈ ధర్నా కార్యక్రమంలో వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# విద్యార్థులపై లాఠీచార్జికి నిరసనగా మహేశ్వరంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 22 న్యూస్**

ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు చేపట్టిన శాంతియుత నిరసన కార్యక్రమంలో పాల్గొన్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని పోలీసులు అరెస్టు చేయడాన్ని, విద్యార్థులపై లాఠీచార్జి జరిపిన ఘటనను నిరసిస్తూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు.మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. విద్యార్థులపై బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, విద్యార్థుల సమస్యలను అణచివేయకుండా పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి తమ పదవులకు రాజీనామా చేసి విద్యార్థులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మాజీ ఎంపీటీసీ సభ్యుడు కున యాదయ్య, మాజీ మండల అధ్యక్షుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, సర్పంచ్ సంఘం అధ్యక్షుడు ఉప్పుగడ్డ గ్రామ సర్పంచ్ రాజు నాయక్, కోళ్లపడకల్ గ్రామ సర్పంచ్ చేపంగి ప్రవీణ్, పెండ్యాల గ్రామ ఉపసర్పంచ్ మంత్రి అంజయ్య, రామచంద్రగూడ ఉపసర్పంచ్ భాస్కర్ నాయక్, తుమ్మలూరు ఉపసర్పంచ్ సంగారెడ్డి, శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, ఏఎంసీ డైరెక్టర్లు మొహమ్మద్ అబ్దుల్ జావిద్, అల్లే బిక్షపతి, శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్లు పోతర్ల తిరుపతయ్య యాదవ్, మాజీ ఉపసర్పంచ్ దోమ శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇమ్మడి ప్రవీణ్ పటేల్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బంగారుగల్ల లాజర్, మన్సాన్‌పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఏర్పుల శ్రీశైలం, కల్వకోల్ కంటెస్టెంట్ సర్పంచ్ తిరుమల సుధాకర్, దిల్వార్‌గూడ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సభావాత్ రవీందర్ నాయక్, ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా, మహేశ్వరం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణగంటి ఆకాష్, సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడు గదగూటి హరికృష్ణ ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంత్రి బాలరాజ్, లోకేష్ రెడ్డి, ఏర్పుల గణేష్, 10వ వార్డు ఇన్‌చార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్, 14వ వార్డు ఇన్‌చార్జ్ పుట్లగారి చందుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోక్సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అరెస్టు కు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ధర్నా.

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిది . (జూలై 22):**

నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపైశాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేసిన ఘటనపై కాంగ్రెస్ నేత, లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గారిని అక్రమంగా అరెస్టుకు నిరసనగా నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు.బిజెపి ప్రభుత్వం మోడీ అమిత్ షా విద్యార్థులకు క్షమాపణ చెప్పి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఏఐసీసీ, టీపీసీసీ పిలుపుమేరకునాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోడిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో ధర్నా నిరసన దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూనీట్ పరీక్షలో జరిగిన అక్రమాలు, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన కేంద్ర బీజేపీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులపై పోలీసులతో లాఠీచార్జ్ చేయించడం, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని అన్నారు.విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం వారిపై నిర్బంధ చర్యలకు దిగడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు జరిగిన అన్యాయానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు, విద్యార్థులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.దేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు, విద్యార్థుల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరంపోరాడుతుందని, ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు



మేరకు ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను విరమించి, విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహేశ్వరం నియోజకవర్గంలో ముమ్మరంగా 'ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ' (SIR) కార్యక్రమం

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 22 న్యూస్**

- అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి: కేఎల్ఆర్, డీబీఆర్- ప్రజలకు అందుబాటులో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలిమహేశ్వరం నియోజకవర్గంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (TPCC) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ' (SIR) కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా రామకృష్ణాపురం డివిజన్, ఎన్టీఆర్ నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి (డీబీఆర్) పాల్గొని కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా డీబీఆర్ మాట్లాడుతూ, గత కొన్ని రోజులుగా నియోజకవర్గంలో జరుగుతున్న SIR కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బూత్ లెవల్ ఏజెంట్లు (BLA\T), బూత్ లెవల్ అధికారులు (BLO\T), కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి డివిజన్‌లో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసి అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. BLAలు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఓటరు నమోదు, సవరణ ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయడంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి



కేఎల్ఆర్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సూచనల మేరకు SIR కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇప్పటికే నమోదైన ఓటర్లు తమ వివరాల్లో ఉన్న పొరపాట్లను సరిదిద్దుకునేందుకు ఈ ప్రత్యేక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కేఎల్ఆర్, డీబీఆర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, BLA\T, BLO\T, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి విస్తరణ పనుల్లో నాణ్యతకు తిలోదకాలు..!

**అధికారుల నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం..!**

**ప్రజల సొమ్ముతో చేసే పనుల్లో అవినీతి, నిర్లక్ష్యం సహించేది లేదు..!**

**ప్రమాణాలు పాటించకపోతే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి నేరుగా ఫిర్యాదు చేస్తా: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జులై 22 :** రూ.1,200 కోట్ల భారీ వ్యయంతో మదీనాగూడ నుంచి సంగారెడ్డి వరకు చేపడుతున్న జాతీయ రహదారి--65 విస్తరణ పనుల్లో జరుగుతున్న తీవ్ర నిర్లక్ష్యం, నాణ్యతా లోపాలపై పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సౌకర్యం కోసం చేపట్టిన అభివృద్ధి పనులను కొందరు కాంట్రాక్టర్లు తమ స్వార్థ ప్రయోజనాలకు వేదికగా మార్చుకున్నారని మండిపడ్డారు. పటాన్ చెరులోని తన క్యాంపు కార్యాలయంలో జాతీయ రహదారుల సంస్థ అధికారులు, కాంట్రాక్టర్ సంస్థ ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని బీహెచ్ఈఎల్ చౌరస్తా నుంచి రుద్రారం గణేష్ గడ్డ వరకు జరుగుతున్న రహదారి విస్తరణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పూర్తిగా గాలికొదిలేశారని ఆయన ఆరోపించారు. నిర్మించిన కొద్ది రోజులకే సర్వీస్ రోడ్లు దెబ్బతినడం, వర్షపు నీటి కాలువలు కూలిపోవడం అధికారుల పర్యవేక్షణ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. రహదారి విస్తరణలో వెలికితీసిన విలువైన మట్టిని ప్రజా అవసరాలకు వినియోగించకుండా ప్రైవేట్ సంస్థలకు అమ్ముకోవడం అత్యంత బాధాకరమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులకు ఆ మట్టిని అందించాలని ఎన్నిసార్లు కోరినా స్పందించకపోవడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. రహదారి విస్తరణలో తొలగించిన మహనీయుల విగ్రహాలను పటాన్చెరు సాకి చెరువు కట్టపై ప్రతిష్ఠించాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోకపోవడం ప్రజల మనోభావాలను దెబ్బతీయడమేనని అన్నారు. ఇప్పటివరకు 20 సార్లకు పైగా సమీక్ష సమావేశాలు నిర్వహించినా పనుల్లో ఎలాంటి మార్పు కనిపించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. కాంట్రాక్టర్లు, అధికారులు వెంటనే తమ పనితీరును మార్చుకుని నాణ్యతతో పనులు పూర్తి చేయాలని, లేకపోతే ప్రజల తరపున కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు పూర్తి వివరాలతో ఫిర్యాదు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా చేస్తానని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో జాతీయ రహదారుల సంస్థ డీఈ సందీప్, కాంట్రాక్టర్ సంస్థ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అమీన్‌పూర్‌లో రూ.16.53 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి



**పటాన్‌చెరు ప్రతినిధి, మీడియా టుడే, జులై 22 :** పటాన్‌చెరు నియోజకవర్గంలోని బీరంగూడ, అమీన్‌పూర్ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.16.53 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు భూగర్భ శాస్త్ర శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలోని అమీన్‌పూర్ సర్కిల్--47లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ం×××ఖ చైర్మన్ డీసీసీ ప్రెసిడెంట్ నిర్మల జగ్గారెడ్డి, మహిళా కమిషన్ సభ్యులు శశికళ యాదవ రెడ్డి, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ పుష్ప నాయల యాదవ్, పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ మంత్రితో కలిసి పాల్గొన్నారు. ఈ నిధులతో బీరంగూడ (వార్డు--270), అమీన్‌పూర్ (వార్డు--271) ప్రాంతాల్లో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ), వర్షపు నీటి కాలువలు, స్వాగతద్వార నిర్మాణం, సెంట్రల్ మీడియన్ నిర్మాణం తదితర మౌలిక సదుపాయాల పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

## రాహుల్ గాంధీ అరెస్టు, నీట్ (నీట్ ) అక్రమాలపై బీరంగూడలో కాంగ్రెస్ ధర్నా

**ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి: కాట శ్రీనివాస్ గౌడ్**



**పటాన్‌చెరు ప్రతినిధి, మీడియా టుడే, జులై 22 :** కాంగ్రెస్ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీతో పాటు ప్రతిపక్ష నాయకుల అరెస్టులను ఖండిస్తూ, నీట్ (నీట్ ) పరీక్షల్లో జరిగిన అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీరంగూడ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, యువతపై పోలీసుల లాఠీఛార్జ్‌ను ఆయన తీవ్రంగా ఖండించారు. అలాగే, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకుల గొంతును అణచివేసే చర్యలను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ.. నీట్ పేపర్ లీక్‌పై కేంద్ర మంత్రి రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జులై 22 న్యూస్,** రాహుల్ గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష నాయకుల అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ, నీట్ పేపర్ లీక్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది.రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ చల్లా నర్సింహారెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రటరీ శ్రీమతి పారిజాత నరసింహారెడ్డి గారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జిల్లెలగూడ మున్సిపాలిటీ, ప్రశాంతి హిల్స్, బడంగ్‌పేట్, బాలాపూర్, మీర్‌పేట్ ప్రాంతాలకు చెందిన జిల్లా సెక్రటరీలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.వక్తలు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిందని ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేస్తున్న ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## భైంసాలో ప్రజా సమస్యలపై జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి

- **గ్రీవెన్స్ డేలో ఫిర్యాదుల స్వీకరణ.**
- **బాధితులకు సత్వర న్యాయం అందించాలని అధికారులకు ఆదేశం.**
- **కుటుంబ వివాదాల పరిష్కారంలో షీ టీం కౌన్సిలింగ్‌తో కుటుంబాలు కలయిక.**



**భైంసా జులై 22 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:** ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో జిల్లా పోలీసు శాఖ చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకురాగా, ప్రతి ఫిర్యాదును ఓర్పుగా విని సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు.ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ, ఫిర్యాదుదారుల సమక్షంలోనే సంబంధిత పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కేసుల పురోగతి గురించి ఆరా తీశారు. బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే అందించాలని, ప్రతి ఫిర్యాదును సానుభూతితో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పోలీసులపై ప్రజలకు విశ్వాసం పెరిగేలా ప్రతి ఫిర్యాదుపై బాధ్యతాయుతంగా స్పందించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు న్యాయం చేయడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని అన్నారు. ఎవరైనా అన్యాయానికి గురైతే నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని, ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధితులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు జిల్లా పోలీసు శాఖ కృషి చేస్తోందన్నారు. కుటుంబ సమస్యలకు షీ టీం ద్వారా పరిష్కారం గ్రీవెన్స్ డేలో వచ్చిన కుటుంబ వివాదాలకు సంబంధించి షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ నిర్వహించారు. పరస్పర అవగాహన పెంపొందించి కుటుంబ సభ్యులను ఒకే వేదికపై చర్చించేయడంతో పలువురు తమ విభేదాలను పరిష్కరించుకుని తిరిగి కలిసేందుకు అంగీకరించారు. కుటుంబ బంధాలను కాపాడే దిశగా షీ టీం చేపడుతున్న కౌన్సిలింగ్ సేవలు ప్రశంసనీయమని పలువురు అభిప్రాయపడ్డారు.సాధారణంగా కౌన్సిలింగ్ కోసం నిర్మల్ జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి ఉండగా భైంసాలోనే ఈ సేవలను అందుబాటులోకి తీసుకురావడం వల్ల ప్రజలకు సమయం, ప్రయాణ ఖర్చు ఆదా అవుతోందని బాధితులు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఇబ్బందులను గుర్తించి స్థానికంగానే సేవలు అందించాలన్న ఎస్పీ ఆలోచనపై వారు హర్షం వ్యక్తం చేశారు. పెండింగ్ ఫిర్యాదులపై కఠిన సమీక్ష గతంలో గ్రీవెన్స్ డేలో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కార స్థితిని కూడా ఎస్పీ సమీక్షించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని, అనవసర జాప్యం లేకుండా వాటిని త్వరగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రతి కేసును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రీవెన్స్ డే వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువవుతున్నాయని, ప్రజల సమస్యలను నేరుగా విని అక్కడికక్కడే పరిష్కార మార్గాలు సూచించడం వల్ల పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతోందని పలువురు అభిప్రాయపడ్డారు. జిల్లా పోలీస్ శాఖ చేపడుతున్న ఈ ప్రజా సేవా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారాయని స్థానికులు పేర్కొన్నారు.

## SIR కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎన్. ధనరాజ్ గౌడ్



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్) జులై 22 న్యూస్** ఈ రోజు నిర్వహించిన ఓటర్ల సమగ్ర ప్రత్యేక సవరణ (ా××) కార్యక్రమంలో డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్. ధనరాజ్ గౌడ్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ాׅ×× కార్యక్రమం విజయవంతం కావడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎలాలు) సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా, అలాగే అవసరమైన సవరణలు పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు, బీఎలాలు, పార్టీ కార్యకర్తలు పాల్గొని ాׅ×× ప్రక్రియపై చర్చించి, ఓటర్లకు అవసరమైన సహాయం అందించాలని నిర్ణయించారు.

## ప్రజల విశ్వాసమే పోలీసులకు బలం:జిల్లా ఎస్పీ



**తానూర్ జులై 22 మీడియా టుడే జిల్లా ప్రతినిధి** :వన మహోత్సవం 2026లో భాగంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ తానూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం తానూర్ పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ నిర్వహించి స్టేషన్ పరిసరాలు, శాంతిభద్రతలు, నేర నియంత్రణ, కమ్యూనిటీ పోలీసింగ్, బీట్ వ్యవస్థ, సీసీ కెమెరాల పనితీరు తదితర అంశాలను పరిశీలించారు.మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో అంతర్రాష్ట్ర నేరాల నియంత్రణకు మరింత అప్రమత్తంగా పనిచేయాలని, చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టమైన వాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే మహిళలు, చిన్నారుల భద్రత, సైబర్ నేరాల నివారణ, గంజాయి, గుడుంబా నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ముథోల్ సీఐ రవీంద్ర నాయక్, తానూర్ ఎస్ఐ షేక్ జుబేర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ వివిధ కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ , త్రాగునీరు, సీసీ రోడ్ల నిర్మాణం, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నాం.



**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి జూలై 22):** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించేందుకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, కాలనీ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తానూర్ మండల సమాఖ్య నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక, సమీక్ష సమావేశం



**తానూర్, జులై 22()** నిర్మల్ జిల్లా ,తానూర్ మండల సమాఖ్య కార్యాలయంలో 2025–26 వార్షిక ప్రగతి, 2026–27 ప్రణాళికలపై సమావేశం నిర్వహించారు. బ్యాంకు లింకేజీ, శ్రీనిధి రుణాల 100% రికవరీపై చర్చించారు. నూతన అధ్యక్షురాలిగా మాదాస్తు రాధ, కార్యదర్శిగా సరస్వతి, కోశాధికారిగా సుజాత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డీపీయం శోభారాణి, ఎంపీడీఓ శ్రీధర్ శుభాకాంక్షలు తెలిపారు.ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్స్ నిర్మించుకోవాలని ఎంపీడీఓ సూచించారు. ఏపీయం సులోచన,సీసీలు,సిబ్బంది,మహిళలు, పాల్గొన్నారు.

## జూలై 24 న రాష్ట్ర వ్యాప్తంగా విద్య సంస్థల బంద్



**మెదక్ జిల్లా మీడియా టుడే జులై 22** ఢిల్లీలో జరిగిన లాఠీ చార్జ్ కు నిరసనగా ఈనెల 24న జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి అని యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జగన్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థి యువతపై జరిగిన లాఠీ చార్జి కు నిరసనగా మరియు నీట్ పేపర్ కు లీకేజీ అయినా చీరా ను రద్దుచేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఈనెల 24న జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని విద్యార్థులను కోరారు యువతపై జరిగిన దాడిని యుఎస్ఎఫ్ఐ గా తీవ్రంగా ఖండిస్తున్నామని వారు అన్నారు ప్రశ్నిస్తే లాటి చార్జిలా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపకపోతే పెద్ద ఎత్తున యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం


**-జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**



**తానూర్,జులై, 22():** హరిత తెలంగాణే మన అందరి లక్ష్యం వృక్షో రక్షతి రక్షితః అనే నినాదంతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి అని నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల పిలుపునిచ్చారు, బుధవారం మండల కేంద్రమైన తానూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీకి పోలీసు అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు, అనంతరం స్టేషన్‌లోని పాత నేరస్తుల రికార్డులు, కేసులకు సంబంధించిన దస్త్రాలు, ఇతర కీలక రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్ కేసుల విచారణను వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు, తదనంతరం పోలీసు అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులతో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, పచ్చని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సాయి కిరణ్, ముథోల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ నాయక్, తానూర్ ఎస్సై షేక్ జుబేర్,తానూర్ సర్పంచ్ జాదవ్ సుగంధ, పోలీసు సిబ్బంది,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పర్యాటక అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా మీడియా టుడే జులై 22** మెదక్ జిల్లా పర్యాటక అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో గత ఐదు రోజుల నుంచి పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పర్యటించిన పర్యాటక కన్సల్టెంట్ శవంతి గుప్త, భువన్, జిల్లా పర్యాటకశాఖ అధికారి రమేష్, ఈ డి యం సందీప్ తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గత ఐదు రోజులుగా మెదక్ జిల్లా వ్యాప్తంగా నర్సాపూర్ అర్బన్ పార్క్, మెదక్ ఖిల్లా, మెట్ల బావి, బార కమాన్, పోచారం, వేల్పుగొండ తుంబురేశ్వర ఆలయం, చందంపేట, పాపన్నపేట కోటలు, కొమటూరు మజీద్, లను పరిశీలించి, వారి అనుభవాలను పర్యాటకశాఖ కన్సల్టెంట్ శవంతి గుప్త,భవన్ లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ , జిల్లా అధికారులకు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాలను వారసత్వ, ఆధ్యాత్మిక, పర్యావరణ, ప్రదేశాలుగా విభజించి జిల్లా పర్యాటక అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వానికి. నివేదించాలన్నారు. నివేదికలు సిద్ధం చేయాలని, అధికారులను ఆదేశించారు. జిల్లాలో అందరి సహకారంతో టూరిస్ట్ హబ్ గా తీర్చిదిద్దాలన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో హోరెత్తిన కాంగ్రెస్ నిరసనలు

**ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దగ్ధం - -రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల**

**అరెస్ట్ ప్రజాస్వామ్యంపై దాడి: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



**మిర్యాలగూడ, జులై 22 (మీడియా టుడే):** మిర్యాలగూడలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్ట్‌కు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నాయకత్వంలో సుమారు 1000 మంది విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి రాజీవ్ చౌక్ వరకు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ర్యాలీ అనంతరం రాజీవ్ చౌక్ వద్ద ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోందని, ప్రతిపక్షాల గొంతును అణిచివేసే ప్రయత్నం చేస్తోందని నిరసనకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతోందని తీవ్రంగా విమర్శించారు. ప్రజల హక్కులు, సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీయడమేనని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉందని, ఆ హక్కును హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని, వెంటనే కాంగ్రెస్ నాయకులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వారిని నిర్బంధాల నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ప్రజా ఆందోళనలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువజన కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు

**ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**




**మెదక్ జిల్లా మీడియా టుడే జులై 22**
బాలల చేతుల్లో పనిముట్లు కాకుండా పుస్తకాలు ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హోటళ్లు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రాంతాలు, దుకాణాలు, వ్యాపార సముదాయాల్లో పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి వెంటనే రక్షించాలని అధికారులను ఆదేశించారు.ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభమైన 20 రోజుల్లో జిల్లాలో 78 మంది చిన్నారులను రక్షించి, వారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) ముందు హాజరుపరిచి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించిన అనంతరం అప్పగించినట్లు తెలిపారు. అవసరమైన సందర్భాల్లో సంరక్షణ గృహాలకు తరలిస్తున్నామని చెప్పారు.బాల కార్మిక వ్యవస్థకు సంబంధించి జిల్లావ్యాప్తంగా 50 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించిన ఎస్పీ, బాలలను పనిలో పెట్టుకునే యజమానులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సమావేశంలో ఆపరేషన్ ముస్కాన్ బృందాలు విధుల నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు, బాల కార్మికుల గుర్తింపు, రక్షణ చర్యల్లో ఎదురవుతున్న ఇబ్బందులను వివరించాలని సూచిస్తూ, అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ జార్జ్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సతేంద్ర ప్రసాద్, విద్య, వైద్య శాఖల అధికారులు, ఎన్జీవో ప్రతినిధులు, రెండు డివిజన్లకు చెందిన ఆపరేషన్ ముస్కాన్ బృందాల సభ్యులు పాల్గొన్నారు.

# తాడూరులో జరిగే 3వ మహాసభను విజయవంతం చేయండి

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 22):**
నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు లో జరిగే మహాసభను విజయవంతం చేయాలని, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపాగ,శ్రీనివాసులు బిజినపల్లి మండలం నుండి పిలుపునిచ్చారు, బుధవారం గంగారం గ్రామంలో పంచాయతీ కార్మికుల తో కలసి కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ ఏఐటియుసి 1920 సంవత్సరంలో ఆవిర్భవించిన మొట్టమొదటి కార్మిక సంఘం మరియు దేశంలోని అతిపెద్ద కార్మిక శక్తిగా అవతరించింది, కార్మిక హక్కుల కోసం నిలబడుతూ ఉన్నత విలువలను నిర్వహిస్తూ దేశంలో రాష్ట్రంలో అనేక చారిత్రక కార్మిక చట్టాలను సాధించింది స్వతంత్ర పోరాట కాలంలో అనేకమంది కార్మిక ల కార్మిక హక్కుల కోసం దేశ స్వతంత్ర కోసం తమ జీవితాలను త్యాగం చేశారని, లాల లబ్ధిపతిరాయ్ బాలగంగాధర్ తిలక్ సుభాష్ చంద్రబోస్ జవహర్లాల్ నెహ్రూ వి,వి,గిరి, వంటి మహనీయులు ఏఐటియుసి ఉద్యమాన్ని నడిపించిందని, చెప్పుకోవడానికి మనం ఎంతో గర్వపిస్తున్నామన్నారు. రాష్ట్రంలో సింగరేణి ఆర్టీసీ మెడికల్ రంగాల్లో బలమైన ఏఐటియుసి, సంఘంగా గుర్తించబడింది అంగన్వాడి ఆశా మధ్యాహ్న భోజనం మున్సిపాలిటీ గ్రామపంచాయతీ కాంట్రాక్టు కార్మికుల కార్మికులు దిశాబ్దాల కాలం గా పోరాడి సాధించుకున్న 44 శ్రమ చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ శక్తుల కు చట్టాలను చేసేలా ప్రభుత్వం తీసుకొచ్చి, మొత్తం,నాలుగు లేబర్ కోడ్లను నూతనంగా తీసుకువచ్చింది 8, గంటల పని దినాన్ని 12 గంటలకు




పెంచే యాజమాన్యాల ప్రజా వ్యతిరేక విధానాలను నూతన, కోడ్లు, ప్రోత్సహిస్తున్నాయని, దీనిని కార్మిక లోకం,ఏకత్రటిపై నిలిచి అడ్డుకోవాలి, ఈ కార్యక్రమంలో,మంగమ్మ, గాల్లెమ్మ,లక్ష్మి, మణమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు,

# SIR ప్రక్రియ విజయవంతం చేయడమే లక్ష్యం

**ప్రశాంతి హిల్స్ డివిజన్‌లో BLAల సమావేశం**





**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 22 న్యూస్** మహేశ్వరం నియోజకవర్గంలో కొనసాగుతున్న ూ×= (ూజూవఎఱఖశ్రీ ×ఙవఅంఱజవ =వఙఱంఱశీఅ) ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రశాంతి హిల్స్ డివిజన్-58లో దీూూల సమావేశం నిర్వహించారు.మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కేఎల్ఆర్ కిచ్చెన్న (లక్ష్మా రెడ్డి) గారి ఆదేశాల మేరకు, ూ×= ఇంచార్జి దేపా భాస్కర్ రెడ్డి గారితో పాటు, డివిజన్ ూ×= ఇంచార్జిగా మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య గారు పాల్గొన్నారు. సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో దీూూలకు ూ×= ప్రక్రియపై పలు సూచనలు, మార్గదర్శకాలు అందించారు.టర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ప్రతి అర్హుడైన ఓటరు పేరు నమోదు అయ్యేలా, దీూూలతో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని నాయకులు దీూూలకు సూచించారు.ఈ సమావేశంలో గుమ్మల రవీందర్ రెడ్డి, జతవత్ రవినాయక్, కాట్నే పద్మ, సామిడి చరణ్ రెడ్డి, వరికుప్పల శివ, నక్క బాలకృష్ణ, మాదరి శ్రీనివాస్, ధరవత్ స్వామినాయక్, ఎర్రవల్లి అరుణ, మట్ట సత్యనారాయణ, బొర్రా సురేందర్ రెడ్డి, టిక్క కృష్ణ, అక్కిరెడ్డి దీక్షిత్, మూర్తి, లోకేష్, సార్ల రవి, యాదగిరిరావు, గండికోట అంజయ్య, తిరుమల రెడ్డి, మమత, దేరింగుల వంశీ, పవన్, అంకిత్, ఆలేటి నని, ప్రసాద్, శంసుందర్, వీరయ్య, గడివేముల కృష్ణ, గుడేటి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# పది రోజులుగా పొంగిపొర్లుతున్న డ్రైనేజీ

**పట్టించుకోని అధికారులు -ఎజిల్లాలగూడ ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీవాసుల ఆవేదన**

**- వెంటనే పరిష్కారం చూపాలని విజ్ఞప్తి**

**బాలాపూర్, జూలై 22 (మీడియాటుడే):** జిల్లాలగూడ 60వ డివిజన్ పరిధిలోని ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీలో గత పది రోజులుగా డ్రైనేజీ పొంగిపొర్లుతూ భరించలేని దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.డ్రైనేజీ నీరు రోడ్డుపైకి రావడంతో విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, వాహనదారులు నిత్యం తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. దుర్వాసనతో పాటు దోమలు, క్రిమికీటకాలు పెరిగి ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడే పరిస్థితి నెలకొన్నదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రతిరోజూ ఇదే మార్గంలో డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది సంచరిస్తున్నప్పటికీ సమస్యను గుర్తించి ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై కాలనీవాసులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యను పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజారోగ్యానికి ముప్పుగా మారిన ఈ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం ఎప్పుడు చూపిస్తారని ప్రశ్నిస్తున్నారు. అధికారులు ఫిర్యాదులను పట్టించుకోకపోతే ప్రజలు ఎవరిని ఆశ్రయించాలని స్థానికులు నిలదీస్తున్నారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే డ్రైనేజీ సమస్యను పరిష్కరించి, కాలనీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.



# BJPతో పౌర హక్కులకు భంగం: KLR

**రాహుల్, ప్రియాంక గాంధీల అరెస్ట్‌పై ఆగ్రహం**

**యువత శాంతియుత నిరసనలకు కాంగ్రెస్ పూర్తి మద్దతు**



**బాలాపూర్ మండల్ న్యూస్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 22 న్యూస్**
ఢిల్లీలో నీట్ (NEET) పేపర్ లీక్ వ్యవహారంపై శాంతియుతంగా నిరసనలు వ్యక్తం చేసిన యువతపై కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (KLR) తీవ్రంగా ఖండించారు.ప్రజాస్వామ్య దేశంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని KLR పేర్కొన్నారు. అలాంటి హక్కులను అణిచివేస్తూ యువతపై పోలీసులు చర్యలు తీసుకోవడం, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన విమర్శించారు.నీట్ పేపర్ లీక్ కారణంగా నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం, సమస్యను పరిష్కరించకుండా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, యువతపై కేసులు నమోదు చేసి లాఠీచార్జ్‌కు పాల్పడడం అత్యంత బాధాకరమని అన్నారు. యువత భవిష్యత్తుతో రాజకీయాలు చేయడం మానుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ప్రధాని నరేంద్ర మోదీ తమ పదవులకు రాజీనామా చేయాలని ఖూ= డిమాండ్ చేశారు.బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను, పౌరుల హక్కులను పక్కనపెట్టి నిరంకుశ ధోరణితో వ్యవహరిస్తోందని ఆరోపించిన ఆయన, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు.మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ శాంతియుత ఆందోళనలు కొనసాగిస్తున్నాయని ఖూ= తెలిపారు.

## కొల్లాపూర్ ఫారెస్ట్ రేంజ్ ట్రైన్ ల శిక్షణ ముగింపు.

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 22):**



నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ మరియు నల్లమల ప్రాంతమైన అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని కొల్లాపూర్ రేంజ్ ఫారెస్ట్ అకాడమీ హైదరాబాద్ కు చెందిన 54 మంది ఫారెస్ట్ రేంజర్ ట్రైనింగ్ అధికారులకు నిర్వహించిన శిబిరం నాగర్ కర్నూలు జిల్లాలోని సోమశిల ఏకో పార్కులో బుధవారంతో ముగిసింది. శిక్షణలో భాగంగా ట్రైనీలు అటవీ నిర్వాహన వన్యపురాణంల సంరక్షణ క్షేత్రస్థాయి విధులపై అవగాహన పొందారు. డిఎఫ్ఓ రేవంత్ చంద్ర ఆధ్వర్యంలో అటవీ అధికారులు నిర్వహించిన ఈ శిక్షణ పై ట్రైన్ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**మీడియా టుడే నాగర్ కర్నూల్‌జిల్లా ప్రతినిధి (జూలై 22):**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ కాలనీలో గల ఆశ్రమం పాఠశాలను బుధవారం టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ ఓం శ్రీ కృష్ణ అకస్మికంగా అతనికి చేశారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, పరిశుభ్రత, ఆహార నాణ్యత, వంటశాల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి మధ్యాహ్న భోజనం చేసి, వారికి అందిస్తున్న భోజనం నాణ్యతపై విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం, మెరుగైన వసతులు అందించడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు.పాఠశాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సంబంధిత అధికారులకు సూచించారు.

## ప్రజా వినియోగం కోసం నిర్మించిన రోడ్లను కాపాడుకోవడం అందరి బాధ్యత

**దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు రోడ్డుపైకి రావద్దు**

**- ట్రాక్టర్ యజమానులు రైతులు జాగ్రత్తలు పాటించాలి.**

**సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్.**

**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: జూలై 22.**
వ్యవసాయ పనుల నిమిత్తం ఇనుప దమ్ము చక్రాలు అమర్చిన ట్రాక్టర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రధాన రహదారులపైకి తీసుకురావద్దని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఒక ప్రకటనలో రైతులను, ట్రాక్టర్ యజమానులను కోరారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పొలం పనుల కోసం ట్రాక్టర్లకు దమ్ము చక్రాలను ఉపయోగించడం సహజమే అయినప్పటికీ, ఆ పనులు పూర్తి కాగానే వాటిని తొలగించి సాధారణ టైర్లతోనే రోడ్లపైకి రావాలని స్పష్టం చేశారు. ఇనుప చక్రాల రాపిడి వల్ల ప్రభుత్వాలు కోట్లాది రూపాయల ప్రజా ధనంతో నిర్మించే తారు రోడ్లు తీవ్రంగా ధ్వంసమవుతు న్నాయని అన్నారు. రహదారులు పాడైపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడటమే కాకుండా, ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజల రవాణా సౌకర్యార్థం ఏర్పాటు చేసిన రోడ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కాబట్టి రైతు సోదరులు, ట్రాక్టర్ యజ మానులు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ నరసింహ ఐపీఎస్ స్పష్టం చేశారు.

## ఆల్ఫోర్స్‌లో ఉత్సాహంగా మాక్ ఎన్నికలు




**భైంసా జూలై 22 మీడియా టుడే జిల్లా ప్రతినిధి** పట్టణంలో ఆల్ఫోర్స్ పాఠశాలలో నిర్వహించిన మాక్ ఎన్నికల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థల ఛైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థి దశలోనే ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించడం ద్వారా నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన ఆలోచన, ప్రజాస్వామ్య విలువలు పెంపొందుతాయని అన్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన తేజస్, సరస్, ధ్రువ, లక్ష్య హౌస్‌ల కెప్టెన్లు, వైస్ కెప్టెన్లకు ఆయన పతకాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్రం ప్రభుత్వం ప్రకటించిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ ప్రశ్నించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 22):**
కేంద్ర ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చలేదని, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ విమర్శించారు. మోడీ పాలనకు 12 ఏళ్లు పూర్తయిన, 24 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ ఉన్నాయని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ పాలన లీకేజీలతో నిండిపోయిందని ఆరోపించారు. రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి ప్రధాని రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.

## డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షుడిగా నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్‌కు ఘన సన్మానం



**బాలాపూర్ మండలం, జూలై 22:**
డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్ గారిని డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి ధన్‌రాజ్ గౌడ్ సమర్థవంతంగా కృషి చేసి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ధన్‌రాజ్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నూతన అధ్యక్షుడికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు

## ఢిల్లీలో జరిగిన లాఠీ చార్జ్ కు నిరసనగా ఈనెల 24న జరిగే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

### యుఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర నాయకులు ఎండి సయ్యద్




**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూలై 22):**
యు ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఈనెల 24న జరిగే రాష్ట్రవ్యాప్త బంద్ ను విజయవంతం చేయాలని చేయాలని కోరుతూ నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో ప్రగతి కళాశాల ముందు విద్యార్థులతో కలిసి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బంద్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు ఎండి సయ్యద్ మాట్లాడుతూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థి యువతపై జరిగిన లాటి చార్జి కు నిరసనగా మరియు నీట్ పేపర్ కు లీకేజీ కారణమైన అయినా ఎన్ టి ఏ ను రద్దుచేయాలని, బాధ్యత వహిస్తున్న కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఈనెల 24న జరిగే విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులపై యువతపై జరిగిన దాడిని యుఎస్‌ఎఫ్‌ఐ గా తీవ్రంగా ఖండిస్తున్నామని వారు అన్నారు. ప్రశ్నిస్తే లాటి చార్జిలా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఈ సమస్యకు పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున యుఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ నాయకులు జస్వంత్, పండు, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి: చంద్రశేఖర్ రెడ్డి

**నారాయణఖేడ్, జూలై 22:**



నీట్ (చీజుజు) పరీక్ష పేపర్ లీకేజీ ఘటనతో నిరుపేద విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నారాయణఖేడ్ పట్టణంలోని పొట్టి శ్రీరాములు చౌక్‌లో కాంగ్రెస్ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే డా. పట్లోల సంజీవ్ రెడ్డి, ఎంపీ సురేష్ షెట్కార్ ఆదేశాల మేరకు ఇంద్రా చౌక్‌లో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య గొంతుకను అణిచివేసే విధంగా కేంద్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరిని అవలంబిస్తోందని విమర్శించారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని, బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, ఢిల్లీలో ఏఐసీసీ నాయకుడు రాహుల్ గాంధీతో పాటు ఇతర కాంగ్రెస్ నాయకుల అరెస్టును తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల హక్కులు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీజేపీ శ్రేణులు

**దేశంలో అరాచక పరిస్థితులు సృష్టించేందుకు కాంగ్రెస్ కుట్రలు చేస్తోంది: బీజేపీ**

**రాహుల్ గాంధీ దేశానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ -బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**



**కొత్తగూడెం : జూలై 22 వినోద్ మీడియా టుడే**
ఢిల్లీలో జరిగిన పరిణామాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యవహార శైలిని తీవ్రంగా ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ శ్రేణులు బుధవారం కొత్తగూడెంలో దిష్టిబొమ్మను దగ్ధం చేసి ఆందోళన చేపట్టాయి. బీజేపీ జాతీయ నాయకత్వం పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలో నెలకొన్న పరిస్థితులను రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటూ కాంగ్రెస్ పార్టీ ప్రజలను రెచ్చగొట్టే రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. దేశ సమైక్యతకు విఘాతం కలిగించే శక్తులకు రాహుల్ గాంధీ పరోక్షంగా మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. పార్లమెంట్‌లో చర్చించాల్సిన అంశాలను వీధుల్లోకి తీసుకువచ్చి అల్లర్లకు ఉద్రిక్తతలకు ఆజ్యం పోయడం కాంగ్రెస్‌కు అలవాటైందని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన బాధ్యత గల ప్రతిపక్షం ప్రజాస్వామ్య వ్యవస్థనే అపహాస్యం చేసేలా వ్యవహరించడం అత్యంత బాధాకరమన్నారు. దేశ భద్రత, రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల విషయంలో బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడదని స్పష్టం చేశారు. దేశ ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలనే ముందుకు పెట్టే కాంగ్రెస్ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో ప్రజలే గట్టి బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ తన వ్యాఖ్యలు, చర్యలపై దేశ ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలను భారతీయ జనతా పార్టీ ఎప్పటికీ సహించదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మోర్చా అధ్యక్షులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# గిన్నిస్ విజేతలకు ఘన సన్మానం

**ప్రపంచ వేదికపై తెలంగాణ ప్రతిభ చాటిన యువతకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందనలు**

**గిన్నిస్ రికార్డు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రదానం**

**ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తేనే మరిన్ని ప్రపంచ రికార్డులు సాధ్యం: ఎమ్మెల్యే**



**ఉప్పల్, జూలై 22 ( మీడియా టుడే ప్రతినిధి)**
ప్రపంచ వేదికపై తెలంగాణ ప్రతిష్ఠను ఇనుమడింపజేస్తున్న గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ విజేతలను ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించి ప్రోత్సహించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. గచ్చిబౌలి స్టేడియంలో గిన్నిస్ రికార్డు సాధించిన విద్యార్థులను ఆయన ఘనంగా సన్మానించి సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 26న గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కార్యక్రమంలో నాచారం టీం మాస్టర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బి. మోహన్ కుమారుడు బి. రాము, బి. గట్టు, బి. భరత్, బి. చెన్నమ్మ, జే. కృత్విక్, బి. యక్షిత్ వర్ధన్, శివచరణ్, శివకుమార్, మాణితేజ తదితరులు ప్రతిభ కనబర్చి గిన్నిస్ రికార్డు సాధించారు. కార్యక్రమం అనంతరం వారికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సంస్థ నుంచి సర్టిఫికెట్లు, మెడల్స్ అందాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా విజేతలకు సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రదానం చేసి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర ఖ్యాతిని చాటుతున్న యువతకు ప్రభుత్వం నగదు ప్రోత్సాహకాలు, ప్రత్యేక అవార్డులు, అత్యున్నత శిక్షణ అవకాశాలు కల్పించాలని కోరారు. ఇలాంటి ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత మంది యువతలో స్ఫూర్తి నింపడంతో పాటు తెలంగాణ నుంచి మరిన్ని ప్రపంచ రికార్డు విజేతలు వెలుగులోకి వస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విజేతల విజయాలు రాష్ట్రానికే గర్వకారణమని, వారు భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఇది ప్రచురణకు సిద్ధంగా ఉండే స్థాయిలో ఉంది. శీర్షిక, భాష, పేరాగ్రాఫ్ నిర్మాణం అన్నీ ప్రాధాన్య తెలుగు దినపత్రికల శైలికి అనుగుణంగా ఉన్నాయి.

# విద్యార్థులపై లాఠీచార్జ్ ప్రజాస్వామ్యానికి మచ్చ జగన్ మోహన్



**నిర్మల్, జూలై 22 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**
నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువజన సంఘాలు చేపడుతున్న ఆందోళనల నేపథ్యంలో, నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం, ర్యాలీలను అడ్డుకోవడం, కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసిన ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉండగా, ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసు బలప్రయోగానికి పాల్పడడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. గత 22 రోజులుగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువతపై లాఠీచార్జ్ చేయడం, ర్యాలీలను అడ్డుకోవడం, నిరసనకారులపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడికి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించిందని, ఆ హక్కును హరిస్తూ ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించడం రాజ్యాంగ విలువలకు విరుద్ధమని అన్నారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ కారణంగా లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురయ్యారని, వారి కష్టార్జిత శ్రమపై నీళ్లు చల్లినట్లైందని పేర్కొన్నారు. అయినప్పటికీ అసలు దోషులను గుర్తించి శిక్షించాల్సిన ప్రభుత్వం, సమస్యను పక్కనబెట్టి నిరసన చేస్తున్న విద్యార్థులను అణచివేయడంపై దృష్టి పెట్టడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు .విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటం ఏ ప్రభుత్వానికీ తగదని, విద్యా వ్యవస్థపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఏర్పడిన అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. నీట్ పరీక్షల నిర్వహణలో పారదర్శకత, విశ్వసనీయతను పునరుద్ధరించేందుకు సమగ్ర చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా బీఎస్పీ తరఫున కేంద్ర ప్రభుత్వానికి పలు డిమాండ్లు చేశారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో లేదా స్వతంత్ర సంస్థతో నిష్పాక్షిక విచారణ జరిపి అసలు దోషులను కఠినంగా శిక్షించాలని, ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, పోలీసు దాడులకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి విద్యా వ్యవస్థపై విశ్వాసాన్ని పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. చివరగా, విద్యార్థుల హక్కులను అణచివేసే చర్యలను బీఎస్పీ ఎప్పటికీ సహించబోదని, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పార్టీ వారి పక్షాన పోరాటం కొనసాగిస్తుందని అడ్వకేట్ జగన్ మోహన్ స్పష్టం చేశారు.

# అర్హులైన ప్రతి ఓటు జాబితాలో ఉండేలా చూడాలి

**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: జూలై 22.**
అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు జాబితాలో కొనసాగేందుకు కృషి చేయాల్సిన బాధ్యత బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలపై ఉందని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 26వ వార్డులో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు ఓటు అని పేర్కొన్నారు. నిజమైన అర్హులైన ఓటర్ల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగిపోకుండా చూడాలని, అవసరమైన పత్రాలతో ప్రతి ఒక్కరూ సర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ వివరాలను సరిచేసుకోవాలని సూచించారు. బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలు సమన్వయంతో పనిచేస్తూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని కోరారు. ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్



షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, కాంగ్రెస్ నాయకులు పాలగాని కృష్ణ, వల్దాస్ దేవేందర్, శ్రీనివాస్, ధర్మ నాయక్, బి ఎల్ వో లు శ్రీదేవి, వీరమ్మ, శారద తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు: దేప భాస్కర్ రెడ్డి




**బాలాపూర్ , జూలై 22 (న్యూస్):**
ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ మహేశ్వరం నియోజకవర్గంలోని పహాడీ షరీఫ్, షాహినగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. పహాడీ షరీఫ్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు యూసుఫ్ ఖాద్రి, షాహినగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అహ్మద్ బౌమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, రాహుల్ గాంధీ అరెస్టు ప్రజాస్వామ్య విలువలపై దాడి అని తీవ్రంగా ఖండించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. నీట్ (చీజుజు) పరీక్షలో చోటుచేసుకున్న అక్రమాలు, పేపర్ లీకేజీలపై విద్యార్థుల తరఫున రాహుల్ గాంధీ ప్రశ్నించినందుకే కేంద్ర ప్రభుత్వం భయపడి ఆయనను అరెస్టు చేసిందని విమర్శించారు. ప్రశ్నించే స్వరాలను అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి వైఫల్యాల కారణంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు రోడ్డెక్కి ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని దేప భాస్కర్ రెడ్డి అన్నారు. తమ పరిపాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు నమోదు చేస్తూ రాజకీయ కక్షసాధింపులకు పాల్పడుతోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, అలాగే నీట్ పరీక్షలో నష్టపోయిన విద్యార్థులకు తక్షణమే న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ పాఠశాల విద్యార్థుల ప్రభంజన

## -అంతర్జాతీయ స్కాలర్షిప్ టెస్ట్ ఐటిఓ ఇండియన్ ఒలంపియాడ్ టెస్ట్ పోటీ పరీక్షలలో ప్రతిభ




**మిర్యాలగూడ, జూలై 22 (మీడియా టుడే):** మిర్యాలగూడ పట్టణ హౌసింగ్ బోర్డ్ కాలనీ నందుగల లిటిల్ ఫ్లవర్ పాఠశాల లో అంతర్జాతీయ స్కాలర్షిప్ టెస్ట్ ఐటిఓ ఇండియన్ ఒలంపియాడ్ టెస్ట్ 2025-26 సంవత్సరంలో భాగంగా జరిగిన పోటీ పరీక్షలలో విద్యార్థినీ విద్యార్థులు వారి ప్రతిభను కనబరచి బహుమతులు గెలుచుకున్నారు. పాఠశాల యాజమాన్యం కేకే.జయరాజన్ ఈ బహుమతులను విద్యార్థులకు అందజేశారు. మొదటగా రాష్ట్రస్థాయిలో నాలుగో ర్యాంకు 9వ తరగతి విద్యార్థిని జి.వేదాన్షిరెడ్డి కి వెయ్యి రూపాయలు బహుమతిని, రాష్ట్రస్థాయిలో ఆరో ర్యాంకు వి.తరుణి పదవ తరగతి విద్యార్థినికి ఏడు వందల రూపాయలు బహుమతిని, బి.లిఖితవర్ష పదవ తరగతి విద్యార్థినికి ఒక స్వర్ణ పథకంతో పాటు క్లాస్ ఎక్సలెన్స్ అవార్డును ఇవ్వడం జరిగింది. కేకే.అశ్వతి పదవ తరగతి విద్యార్థినికి ఒక స్వర్ణ పథకం తోపాటు క్లాస్ టాపర్ బహుమతిని అందచేశారు. ఈ పోటీ పరీక్షలలో 20 మంది విద్యార్థినీ విద్యార్థులు స్వర్ణ, వెండి, రజత పథకాలతో పాటు నగదు బహుమతులను గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేకే.జయరాజన్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఇలాంటి పోటీ పరీక్షలలో పాల్గొనాలని చక్కని బహుమతులు గెలుచుకోవాలని విద్యార్థులందరినీ కూడా ప్రోత్సహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల హెచ్ఎం సుజయ్ కుమార్, పాఠశాల సైన్స్ మాస్టర్ వినీష్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్పి పార్టీకి పలువురు రాజీనామా




**నిజామాబాద్ ( మీడియా టుడే ) జూలై 22.:** బహుజన సమాజ్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ నీరడీ లక్ష్మణ్ తో పాటు,అర్బన్ ఇంచార్జ్ కె.రాజ్ కుమార్,మహిళా నాయకులు తార, శారద లు బీఎస్పీ పార్టీకి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు నీరడి లక్ష్మణ్ ప్రకటించారు. బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బహుజన సమాజ్ పార్టీ ఆత్మ గౌరవాన్ని ఇచ్చే పార్టీ అని,ఈ పార్టీలో ఉంటూ జాతిని విడదీసిన మందకృష్ణ మాదిగ కాళ్లు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ తన పుట్టినరోజు సందర్భంగా మొక్కడం చారిత్రక తప్పిదం అని నీరడి లక్ష్మణ్ అన్నారు. దీనిని నిరసిస్తూ బహుజన సమాజ్ పార్టీకి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అర్బన్ ఇంచార్జి కె. రాజ్ కుమార్, మహిళా నాయకురాలు పి.తార,శారద,లు కలిసి రాజీనామా చేసినట్లు వారు తెలిపారు.తమ రాజీనామా పత్రాలను బిఎస్పి పార్టీ కార్యాలయానికి పంపిస్తామని తెలిపారు.

# విషాదకర సంఘటన



**కాగజ్ నగర్ , మీడియా టుడే జూలై 22** ఒక చిన్న నిర్లక్ష్యం ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది.ఆ బిడ్డ కుటుంబానికి ఈ ఘటన తీరని విషాదాన్ని నింపింది.కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం గూడెం గ్రామానికి చెందిన నికాడి లోకేష్(14) యువకుడు గుర్తు తెలియని బ్యాటరీని నోటితో ఒక్కసారిగా పేలిపోయింది .ఈ ఘటనలో లోకేష్ అనే యువకుని మూతి భాగం దెబ్బతింది ఈ నేపద్యంలో స్థానికులు కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించి క్రమంలో మార్గమధ్యలో యువకుడు మృత్యువాత పడ్డాడు క్షణిక అజాగ్రత్త కుటుంబంలో జీవితాంతం తీరని విషాదాన్ని మిగిలించింది.

# పటాన్ చెరు నూతన సీఐ రవీందర్ ముదిరాజ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఇంద్రేశం

## ముస్సిపల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఐలాపురం నాగరాజు ముదిరాజ్




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జులై 22 :** పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ కు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన రవీందర్ ముదిరాజ్ ను ఇంద్రేశం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐలాపురం నాగరాజ్ ముదిరాజ్ మర్యాదపూ ర్వకం కలిశారు. ఈ సందర్భంగా సీఐ ని శాలివాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ జేశారు.? పటాన్‌చెరు ప్రజలకు మరింత మెరుగైన, నిష్పక్షపాతమైన సేవలు అందిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో విజయం సాధించాలని కోరారు. ఎక్కడ విధులు నిర్వహించిన శాంతి భద్రతల విషయంలో రాజీ పడని ఆఫీసర్ గా పేరుందన్నారు. పటాన్ చెరు లో కూడా తనదైన శైలిలో విధులు నిర్వహించి ప్రజలకు సేవలందించాలని కోరారు.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**పాలకవీడు మీడియా టుడే, మండల రిపోర్టర్: జులై 22** విద్యుత్ షాక్ తో నాగిరెడ్డి గూడెం గ్రామ వాసి మల్గిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మృతి చెందడం జరిగింది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎన్ఎస్పి కాలువ లైనింగ్ పనులలో మల్గిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తండ్రి జానకిరామ్ రెడ్డి వయస్సు 45 సంవత్సరాలు అను వ్యక్తి గత 4 రోజులకు ముందు కాలువ లైనింగ్ పనులలో డ్రైవర్ గా చేరి కాలువ పనులలో చేస్తున్నాడు, ఈ క్రమంలో బుధవారం రోజు జనరేటర్ బాక్స్ ను అక్కడ నుండి వేరొక చోటకు మార్చుతున్న సమయంలో పైన విధ్యుత్ మెయిన్ లైన్ టచ్ అయి ఉండటాన్ని గమనించక విద్యుత్ షాక్ గురై అక్కడే మృతి చెందాడని స్థానికులు తెలిపారు.

# గుండెపోటుతో మృతి చెందిన మోహన్‌రెడ్డికి కంఠరెడ్డి తిరుపతిరెడ్డి ఘన నివాళి



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 22:** మెదక్ పట్టణంలోని 5వ వార్డుకు చెందిన ర్యాలమడుగు గ్రామ వాసి గంగన్నగారి మోహన్‌రెడ్డి గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి మృతుడి నివాసానికి చేరుకుని మోహన్‌రెడ్డి పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.మోహన్‌రెడ్డి ఆకస్మిక మరణం అత్యంత విషాదకరమని పేర్కొన్న తిరుపతిరెడ్డి, ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్యరెడ్డి, మహీంద్రా మాజీ చైర్మన్ మదన్‌మోహన్‌రావు, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలగౌడ్, పాపన్నపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, నాయకులు సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అగ్ర నేతల అరెస్టులకు దేశవ్యాప్తంగా నిరసనల పర్వం



**నిజామాబాదు జులై 22 (మీడియా టుడే ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీల అరెస్టులకు దేశవ్యాప్తంగా నిరసనల పర్వం కొనసాగుతుంది, ఈ సందర్భంగా ట్రాన్సజెండెర్లు జరీనా, గంగాతో పాటు వారి ట్రాన్సజెండర్లందరితో నిజామాబాద్ కార్పొరేషన్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో నిరసన చేపట్టడం జరిగింది. 11 వ డివిజన్ లోని బహుజన కాలని లో డిసిసి కార్పొరేషన్ అధికార ప్రతినిధి మల్యాల గోవర్దన్ సమన్వయంతో అంబేద్కర్ చిత్రపటం వద్ద ట్రాన్జెండర్ల కాంగ్రెస్ నాయకులతో నిరసన పాటిస్తూ మద్దతు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం సాక్షిగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై కేంద్ర ప్రభుత్వ, పోలీసుల పాశవిక దాడికి ఖండిస్తున్నామని అన్నారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను అరెస్ట చేసి, పేపర్ లీక్ చేసిన వాళ్లను జైల్లో పెట్టాల్సింది పోయి.. విద్యార్థులపై పాశవిక దాడి జరిపారని ఫైర్ అయ్యారు. నీట్ పరీక్ష పేపర్ లీక్‌తో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు ప్రజాస్వామ్య వాణిని అణచివేసే ప్రయత్నమే ఈ నిర్బంధమని బొబ్బిలి రామకృష్ణ పేర్కొన్నారు. కేంద్రానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న ఈ కార్యక్రమంలో మాట్లాడుతూన్యాయం, జవాబు దారీతనం కోసం సాగే ప్రజాస్వామ్య పోరాటానికి కాంగ్రెస్ పార్టీ మద్దతు కొనసాగిస్తుందని, యూవత్ కాంగ్రెస్ పార్టీ యువతకు గట్టిగా అండగా నిలుస్తుందని అన్నారు.మీరు మమ్మల్ని జైల్లో పెట్టవచ్చు, మమ్మల్ని అణచివేయడానికి ప్రయత్నించవచ్చు, కానీ న్యాయం, జవాబుదారీతనం కోసం పోరాడుతున్న లక్షలాది మంది యువ భారతీయుల ఆగ్రహాన్ని మీరు అణచివేయలేరు," అని అన్నారు.నీట్ పరీక్షల్లో అక్రమాలు, అవకతవకలకు నిరసనగా రామకృష్ణ తో పాటు ఇతర కాంగ్రెస్ నేతలు ప్రతీకాత్మకంగా ఒకరి చేతులకు ఒకరు తాడుతో సంకెళ్లు వేసుకొని నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,కార్పొరేటర్లు కరీం, అన్వర్,నయీం, నవాజ్,ముదసిర్,అవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ తాలూకా టీఎన్‌జీఓస్ యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

## అధ్యక్షుడిగా ఎం.డి. మిస్కిన్, ప్రధాన కార్యదర్శిగా పి. దత్తు ఎన్నిక

**నారాయణఖేడ్, జూలై 22:** నారాయణఖేడ్ తాలూకా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ (టీఎన్‌జీఓస్) నూతన కార్యవర్గ ఎన్నికలు బుధవారం ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షుడిగా ఎం.డి. మిస్కిన్, ప్రధాన కార్యదర్శిగా పి. దత్తు, అసోసియేట్ కార్యదర్శిగా కె. రవీందర్, ట్రెజరర్‌గా భాస్కర్ ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా సంతోష్ కుమార్, రజిత, సాయన్న, జాయింట్ సెక్రటరీలుగా అరుణ్, విట్టవ్వ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ముజమ్మిల్, పబ్లిసిటీ సెక్రటరీగా రుక్మారెడ్డి ఎన్నికయ్యారు. ఈసీ సభ్యులుగా నాగలక్ష్మి, లక్ష్మణ్ కుమార్, పండరీ, సూర్యకాంత్, ప్రవీణ్, రాజు నాయక్ ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారిగా జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కసిని శ్రీకాంత్ వ్యవహరించి ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు ఎం.డి. జావిద్ అలీ, జిల్లా ప్రధాన కార్యదర్శి వి. రవి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, జిల్లా ట్రెజరర్ శ్రీనివాస్ హాజరై నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు. వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఎం.డి. మిస్కిన్ మాట్లాడుతూ, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సేవా సమస్యల



పరిష్కారానికి సమిష్టిగా కృషి చేస్తామని, యూనియన్‌ను మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఉద్యోగిని కలుపుకొని ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

## -కాక్రోచ్ పార్టీకి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరు దేశద్రోహులు



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 22 :** అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కాక్రోజ్ పార్టీకి మద్దతు తెలుపుతున్న పార్టీలు, నాయకులు దేశద్రోహానికి పాల్పడినట్టేనని ధన్పాల్ సూర్యనారాయణ అన్నారు. ప్రధాని మోదీ నివాసం వద్ద అరాచకం సృష్టించిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బుధవారం నగరంలోని నిఖిల్ సాయి చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీది అరాచకం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాక్రోచ్ పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే ఒకప్పుడు ఆప్ పార్టీ సోషల్ మీడియా వలంటీర్గా పనిచేశాడని గుర్తు చేశారు. ప్రధాని మోదీ భారత్ను ప్రపంచ దేశాల్లో అగ్రస్థానానికి తీసుకొచ్చేందుకు కష్టపడుతుండగా కాంగ్రెస్ మాత్రం అధికారం కోసం అరాచకాలకు పాల్పడుతోందని విమర్శించారు. కాక్రోచ్ పార్టీకి మద్దతు తెలుపుతున్న నాయకులంతా దేశద్రోహులేనని ధ్వజమెత్తారు. దీక్ష చేపట్టిన సోనమ్ వాంగ్ చుక్ గతంలో జాతీయ వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టడంతో, ఆయనపై జాతీయ భద్రతా చట్టం కింద కేసు నమోదైందని గుర్తు చేశారు. కాక్రోచ్ పార్టీకి మద్దతు తెలిపే ప్రతిఒక్కరూ బంగ్లాదేశ్, పాకిస్తాన్కు మద్దతు తెలిపినట్లేనన్నారు. మమతా బెనర్జీ, స్టాలిన్, అద్దంకి దయాకర్, ప్రకాష్ రాజ్ ఇలా చెప్పుకుంటూ పోతే అనేక మంది హిందూ వ్యతిరేకులు ఏకమవుతున్నారని చెప్పారు.నీట్ పరీక్ష పేరుతో ఢిల్లీలో అరాచకం సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. నీట్ లీకేజీపై కేంద్ర ప్రభుత్వం సీరియస్గా ఉందన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని గుర్తు చేశారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ఎందుకు రాజీనామా చేయాలని ప్రశ్నించారు. విద్యార్థుల పాఠ్యాంశాల్లో అక్బర్, ఔరంగజేబు వంటి వారి చరిత్రను తొలగించినందుకా అని అన్నారు. అంతకు ముందు పోలీసులు దిష్టి బొమ్మ దహనాన్ని అడ్డుకోవడంతో కొంతసేపు తోపులాట జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్కర్ లక్ష్మీనారాయణ, నాగోళ్ల లక్ష్మీనారాయణ, ఎర్రం సుధీర్, ఇప్పకాయల కిషోర్, చింతకాయల రాజేందర్, బెల్లాల్ శశాంక్, బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్, న్యాలం సునీత రాజు, బంటు ప్రీతి ప్రవీణ్, మండలాధ్యక్షులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పోరాటం

**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: జూలై 22.** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (టీూా) నిర్వహిస్తున్న పరీక్షల్లో వరుసగా జరుగుతున్న పేపర్ కులు, అవకతవకలు కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. బీజేపీ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోంది. విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టినందుకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి. పేపర్ లీక్‌లకు బాధ్యులైన వారిపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి.విద్యార్థుల గొంతును కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా వినాలి. పరీక్షా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందేలా శాశ్వత సంస్కరణలు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. విద్యార్థులు, యువత, నిరుద్యోగుల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం నిరంతరం కొనసాగుతుంది. 12 సంవత్సరాల్లో 152 పేపర్లు లీక్ అయితే ఎంత మందిపై చర్యలు తీసుకున్నారు? సూర్యాపేట నుంచి వినిపించే మీ గొంతు ఢిల్లీ వరకు చేరాలి. ప్రతి విద్యార్థి "ఛాత్రోన్ కీ గూంజ్"లో నమోదు చేసుకుని తన స్వరాన్ని వినిపించాలి. సూర్యాపేట పట్టణంలోని 60 ఫీట్ల రోడ్డులో ఉన్న సృజన స్కూల్ గ్రౌండ్స్‌లో యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి నాగిరెడ్డి మమత సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన "ఛాత్రోన్ కీ గూంజ్" కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, గుంటూరు మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్ వలీ కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాది, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ, పోతు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమ పిల్లలను ఉన్నత స్థాయికి చేర్చాలనే ఆశతో తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తుంటే, విద్యార్థులు కూడా అహర్నిశలు శ్రమించి పరీక్షలకు సిద్ధమవుతున్నారని తెలిపారు. అయితే పేపర్ లీకుల కారణంగా వారి కష్టమంతా వృథా అవుతూ, విద్యార్థుల ఆశలు అడియాశలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఢిల్లీలో నిరంతరం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. రూ.30 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు పేపర్లను విక్రయిస్తూ నిజాయితీగా చదివే విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఈ పేపర్ లీకుల కారణంగా అనేక మంది విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారని, కొందరు ప్రాణాలు కూడా కోల్పోయారని విచారం వ్యక్తం చేశారు. కూలి చేసి, కష్టపడి పిల్లలను చదివిస్తున్న తల్లిదండ్రుల కలలను ఈ లీకులు ఛిద్రం చేస్తున్నాయని అన్నారు. విద్యార్థులను కష్టపడి చదివేలా ప్రోత్సహించి, చివరికి కొందరు అక్రమాలకు పాల్పడి వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడం అత్యంత దురదృష్టక రమని విమర్శించారు. గత 12 సంవత్సరాల్లో 152 పేపర్ లీకులు జరిగినప్పటికీ, బాధ్యులపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకున్నారో కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీ ప్రశ్నిస్తున్నారని తెలిపారు. కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడినా, ఇప్పటివరకు బాధ్యులను శిక్షించకపోవడం దురదృష్టకర మన్నారు. ఈ అంశంపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారీ నిరసన చేపట్టగా, శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులపై లాఠీచార్జ్ చేయడం, బలవంతంగా అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. విద్యార్థుల పట్ల బాధ్యత కలిగిన ప్రతిపక్ష



నాయకుడిగా రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ఈ అంశాన్ని లేవనెత్తేందుకు ప్రయత్నించినప్పటికీ మాట్లాడే అవకాశం ఇవ్వలేదని, అందుకే విద్యార్థులకు అండగా జంతర్ మంతర్ ఆందోళనలో పాల్గొన్నారని తెలిపారు. భారతదేశ యువత, విద్యార్థుల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీకి మద్దతుగా ప్రతి విద్యార్థి, ప్రతి యువకుడు ఈ ఉద్యమంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. అప్పుడే భవిష్యత్తులో ఇలాంటి పేపర్ లీకులను అరికట్టడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు ఐక్యంగా పోరాడాలని కోరారు.పేపర్ లీక్‌లకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి విద్యార్థి ఛాత్రోన్ కీ గూంజ్ (విద్యార్థుల స్వరం) కార్యక్రమంలో నమోదు చేసుకుని ఈ ఉద్యమానికి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. పోరాటాల పురిటి గడ్డ సూర్యాపేట నుంచి వినిపించే మన గొంతు ఢిల్లీ వరకు చేరాలని, ప్రతి విద్యార్థి ఛాత్రోన్ కీ గూంజ్"లో నమోదు చేసుకుని తన స్వరాన్ని బలంగా వినిపించాలని నాయకులు కోరారు.

# గ్రామ గడపకే వైద్యం.. వట్టిపల్లిలో 350 మందికి ఉచిత వైద్య సేవలు

**జగదేవ్‌పూర్, జూలై 22 (మీడియా టుడే ) :** జగదేవ్‌పూర్ మండలం వట్టిపల్లి గ్రామపంచాయతీ ఆవరణంలో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరంలో 350 మందికి పైగా గ్రామస్తులకు ఉచితంగా రక్త పరీక్షలు, ఎక్స్‌రే, ఈసీజీ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కళ్లద్దాలు, మందులు, సిరప్‌లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ చింతల విద్యాధర్ మాట్లాడుతూ, పేద ప్రజలకు గ్రామంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించడం అభినందనీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో నిర్వహించాలని ఆకాంక్షించారు. గ్రామస్థులు కూడా వైద్య బృందాన్ని అభినందిస్తూ, ఇలాంటి శిబిరాలను తరచూ నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్



నాగరాజు, బాల వికాస్ గ్రామ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు ఎస్. కనకయ్య, కార్యదర్శి టి. వెంకట్ రాంరెడ్డి, మాజీ సర్పంచులు రజిత రాజేందర్ రెడ్డి ,సత్యనారాయణ, ఎల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ అమరేందర్ రెడ్డి,మునీర్, దుబ్బాసి రమేష్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, యువత, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని ఢిల్లీ పోలీసులు అరెస్టు నిరసిస్తూ

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో -భారీ నిరసన కార్యక్రమం**

**కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్ ప్రతినిధి మీడియా టుడే జూలై 22**

షాపూర్ నగర్ కుత్బుల్లాపూర్ సర్కిల్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జ్ లు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని, ప్రతిపక్ష నాయకులపై చర్యలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ .చేశారు. అలాగే నీట్ పేపర్ లీకేజ్ కారణంగా వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకులు.కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## విద్యార్థులపై లాఠీచార్జ్ దారుణం

**మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి ఖండన**

**మెదక్ జిల్లా మీడియాటోడి జూలై 22**



ఢిల్లీలో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు.ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు రాజ్యాంగం కల్పించిందని, ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం సమంజసం కాదన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం వినాల్సిందే తప్ప బలప్రయోగంతో నిరసనలను అణచివేయకూడదని సూచించారు.నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేసిన ఆమె, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని కోరారు. అలాగే పార్లమెంట్‌లో నీట్ పేపర్ లీకేజీ, విద్యార్థుల సమస్యలపై సమగ్ర చర్చ నిర్వహించాలని డిమాండ్ చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు.ఢిల్లీలో విద్యార్థుల ఆందోళన సందర్భంగా జరిగిన ఘటనలపై స్వతంత్ర న్యాయ విచారణ జరిపించాలని, నీట్ పేపర్ లీకేజీ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు తగిన పరిహారం అందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా పారదర్శక పరీక్షా విధానాన్ని అమలు చేసి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని పద్మా దేవేందర్‌రెడ్డి కోరారు.

## భాజపా వలిగొండ మండల శాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

**మీడియా టుడే వలిగొండ జూలై : 22**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ప్రధాని నివాసం ముట్టడి కార్యక్రమానికి నిరసనగా బుధవారం రోజు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామ చందర్ రావు చలో గాంధీ భవన్ పిలుపుతో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు గాంధీభవన్ కి వెళ్ళకుండా పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ భాజపా జిల్లా శాఖ పిలుపు మేరకు వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ, ఈ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తాము పాలిస్తున్న రాష్ట్రాలలో అనుసరిస్తున్న విధానాలను, ఆ పార్టీ సిద్ధాంతాలను ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని, ఆ పార్టీకి దేశంలో పుట్టగతులు లేవని గమనించి, అనేక దేశ విచ్ఛిన్నకర శక్తుల రూపంలో విధ్వంసాలు సృష్టిస్తుంటే ఆ పార్టీ వ్యతిరేకించేది పోయి వారికి కొమ్ముగాస్తుండడం చాలా సిగ్గుచేటని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మైసోళ్ళ రామనర్సు, రాష్ట్ర నాయకులు బంధారపు లింగస్వామి, జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, కనతాల అశోక్ రెడ్డి, బచ్చు శ్రీనివాస్, బిజెపి మండల నాయకులు మందుల నాగరాజు, గంగాదారి దయాకర్, బుంగమట్ల మహేష్, పెద్ద కిట్టు, మైసోళ్ళ చిన్న మత్స్యగిరి, కీర్తి వెంకటేశం, దయ్యాల వెంకటేశం, పల్లెర్ల నరసింహ, కొత్త రామచంద్రం, సోలిపురం జనార్దన్ రెడ్డి, పాండు, జంగయ్య, లింగస్వామి, సైదులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారత్,అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలి

**సూర్యాపేట జిల్లా / హుజూర్ నగర్ మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్:**




సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో మోడీ, ట్రంప్ దిష్టిబొమ్మల దగ్ధం.సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ సమితి పిలుపుమేరకు భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందాలను తక్షణమే రద్దు చేయాలని మోడీ ట్రంప్ లా దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు మాట్లాడుతూ ఈ వాణిజ్య ఒప్పందవలన భారతదేశ రైతాంగం రోడ్డును పడవలసి వస్తుందని వారన్నారు. ట్రంప్ ఇప్పటికే అనేక రకాల సుంకాలు తన ఇష్టానుసారం పెంచుతూ మనపై భారం అవుతున్నాడు. వాణిజ్య ఒప్పందవలన మన రైతులు పండించే గోధుమ నూనె గింజలు యాపిల్స్ అనేక రకాల పంటలు భవిష్యత్తులో పండించే పరిస్థితి ఉండదు. మన రైతాంగ మొత్తం రోడ్డున పడవలసి వస్తుంది. ఈ ఒప్పందాన్ని యావత్తు ప్రజానీకం వ్యతిరేకించవలసిందిగా కోరారు ఈ కార్యక్రమం లో ఎస్ కె ఎం నాయకులు కంబాల శ్రీనివాస్, పల్లె వెంకటరెడ్డి, కొప్పోజు సూర్యనారాయణ, ఎల్లావుల రాములు, దుగ్గి బ్రహ్మం, గుండు వెంకటేశ్వర్లు, రేపాకుల మురళి, జక్కుల రమేష్, పాశం వీరబాబు, ఎల్లావుల రమేష్. చిన్న వీరమల్లు మామిడి వెంకయ్య,పాశం వెంకట్ నారాయణ దొంతగాని సత్యనారాయణ, ఎల్లావుల ఉమా, జడ వెంకన్న,వట్టపు సైదులు, రేపాకుల వీరస్వామి, వట్టికూటి విజయ్. జక్కుల రమణ. తదితరులు పాల్గొన్నారు.

## కీలక అభివృద్ధి పనులకు సంబంధించిన
# భూసేకరణ పనులు వేగవంతంగా చేపట్టాలి

**-కలెక్టర్ చిత్రా మిశ్రా**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 22 :**

జిల్లాలో చేపట్టిన కీలక సాగునీటి, రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా రెవెన్యూ, ఇరిగేషన్‌తో పాటు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా సాధించాలని స్పష్టం చేశారు.బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో రెవెన్యూ, ఇరిగేషన్, భూ సేకరణ విభాగం,నేషనల్ హైవేస్ అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.సమీక్షలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు, మిడ్ మానేరు, గౌరవెల్లి రిజర్వాయర్ కాలువలు, కాకతీయ కాలువ, కాళేశ్వరం ప్రాజెక్టు, కొత్తపల్లి–మనోహరాబాద్ రైల్వే లైన్ కరీంనగర్ మానేరు రివర్ ఫ్రంట్ తదితర ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనుల పురోగతిని కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత మేర భూసేకరణ పూర్తయింది, ఎంత పెండింగ్‌లో ఉంది, ఎదురవుతున్న సమస్యలు ఏమిటి, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కరీంనగర్––జగిత్యాల ఫోర్‌లేన్ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పురోగతిపై ఆరా తీశారు. ఇప్పటివరకు ఎంత సేకరించారు.ఇంకా ఎంత మిగిలి ఉంది, పనులు ఎప్పటిలోగా పూర్తవుతాయని వివరాలు తెలుసుకున్నారు. అలాగే కొత్తపల్లి–మనోహరాబాద్ రైల్వే లైన్ భూసేకరణ, రైల్వే ఓవర్ బ్రిడ్జిల ఆర్‌ఓబీలు నిర్మాణానికి అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రాజెక్టుల ప్రభావిత రైతులకు, నిర్వాసితులకు పరిహారం చెల్లింపులు ఆలస్యం కాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకా ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తికాని ప్రాంతాల్లో వెంటనే సర్వే చేపట్టి భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, ఎప్పటికప్పుడు కౌంటర్లు దాఖలు చేసి వివాదాలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అవార్డుల జారీ, పరిహారం చెల్లింపులు, పునరావాసం ఆర్ అండ్ ఆర్ వంటి అంశాలను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. భూములు, ఇళ్లు కోల్పోతున్న రైతులు, ప్రజలకు నిబంధనల ప్రకారం సకాలంలో పరిహారం అందించి, పునరావాస చర్యలను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. భూసేకరణలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ఆలస్యం జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, భూ సేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి ప్రాజెక్టు డైరెక్టర్ భరద్వాజ్, కరీంనగర్ ఆర్డీవో షర్మిల, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో కాంగ్రెస్ నేతల మీడియా సమావేశం

**ఇంటి దగ్గర జిల్లా మీడియా టుడే జూలై 22**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షుడు, నర్సాపూర్ నియోజకవర్గ ఎస్ఐఆర్ కోఆర్డినేటర్ అన్వేష్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఎస్ఐఆర్ పేరుతో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న ఓట్లను తొలగించి ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తోందని ఆరోపించారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా ప్రతిపక్షాలకు అనుకూలమైన ఓట్లను తొలగించడం వల్లే బీజేపీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.తెలంగాణలో ఎస్ఐఆర్ పేరుతో ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏ-2లు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 88 శాతం ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే 100 శాతం పూర్తి చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వెల్దుర్తి మండల అధ్యక్షుడు, మెదక్ జిల్లా అధికార ప్రతినిధి మహేష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి, రాష్ట్ర ఫిషర్మెన్ సెల్ కార్యదర్శి తలారి మల్లేష్, మాజీ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, నల్లచెరువు శేఖర్ గౌడ్, సొసైటీ డైరెక్టర్



కృష్ణగౌడ్, ఉపసర్పంచ్ పవన్ యాదవ్, పాండు శేఖర్ గౌడ్, జగ్గ శంకరయ్య, దుర్గా గౌడ్, బంజే రవి, మహిళా జిల్లా అధ్యక్షురాలు ముక్తా బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆరోగ్య సేవలు, వైద్య పరిశోధనలకు ములుగులో
# అత్యాధునిక కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**



**ములుగు జిల్లా జులై(మీడియా టుడే )**

గిరిజన ఆరోగ్య సేవలు, వైద్య పరిశోధనలను మరింత బలోపేతం చేసే దిశగా ములుగు జిల్లాలో అత్యాధునిక కేంద్రం ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావును ఆయన ఛాంబర్‌లో బీబీనగర్ ఎయిమ్స్ డీన్ రిసెర్చ్ డా. రాహుల్ నరాంగ్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసి, ములుగు జిల్లాలో సమ్మక్క––సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ సహకారంతో “సెంటర్ ఫర్ ట్రైబల్ హెల్త్ అండ్ అకడమిక్ ఎక్సలెన్స్” ఏర్పాటు చేసే ప్రతిపాదనపై చర్చించింది. ఈ సందర్భంగా ప్రతిపాదిత కేంద్రం లక్ష్యాలు, గిరిజన ఆరోగ్య సేవల బలోపేతం, వైద్య పరిశోధనలు, అకడమిక్ సహకారం, గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య రంగ అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతిపాదిత కేంద్రం ద్వారా గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన ఆరోగ్య సేవలను మరింత చేరువ చేయడం, తలసీమియా, రక్తహీనత, టెలిమెడిసిన్ సేవలను విస్తరించడం, సికిల్ సెల్ అనీమియా, మలేరియా, డెంగ్యూ, క్షయవ్యాధి, స్క్రబ్ టైఫస్, జునోసిస్ వ్యాధుల వంటి, గిరిజన ప్రాంతాల్లో అధికంగా కనిపించే వ్యాధులపై ప్రత్యేక పరిశోధనలు నిర్వహించడం, గ్రామీణ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడం, గిరిజన యువతకు ఆరోగ్య విద్య, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అందించడం, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు ప్రత్యేక శిక్షణ కల్పించడం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించినట్లు తెలిపారు.గ్రామస్థాయిలో వ్యాధుల పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను విస్తరించడం, ఎయిమ్స్ బీబీనగర్––సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో వైద్య సేవలు, అకడమిక్ కార్యక్రమాలు, పరిశోధనలను విస్తరించే కార్యాచరణను రూపొందించడం ద్వారా ములుగు జిల్లాను గిరిజన ఆరోగ్య సేవలు, వైద్య పరిశోధనలు, ప్రజారోగ్య అధ్యయనాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డీఎంహెచ్‌వో డా. గోపాలరావు, ములుగు ఏరియా ఆసుపత్రి, ఏటూరునాగారం ఆసుపత్రుల సూపరింటెండెంట్లు డా. చంద్రశేఖర్, డా. సురేష్, ఎయిమ్స్ వైద్య బృందం సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల ఆర్టిజన్ల, అన్‌మ్యాన్ వర్కర్ల హామీలను వెంటనే అమలు చేయాలి

**ఉద్యోగుల ఆగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుంది- బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న**

**ములుగు,జూలై22(మీడియా టుడే)**

విద్యుత్ కార్మికుల ఆర్టిజన్ల, అన్‌మ్యాన్ వర్కర్ల ఏప్రిల్ 8 నుండి చేసిన సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయకపోవడం దారుణమని బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న విమర్శించారు.. సమ్మె విరమింపజేసే సమయంలో ప్రభుత్వం పలు హామీలు ఇచ్చి, అనంతరం వాటిని పూర్తిగా విస్మరించిందని ఆయన ఆరోపించారు.. రాష్ట్రవ్యాప్తంగా ప్రాణజూ హైదరాబాద్ కార్యాలయాల వద్ద నిరసనలు చేపడుతున్న ఆర్టిజన్ల, అన్‌మ్యాన్ వర్కర్లను ఎక్కడికక్కడ పోలీసులు అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని అన్నారు. సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలు కూడా ఇప్పటి వరకు చెల్లించకపోవడం ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.ప్రభుత్వం తరపున ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన గానీ, సమస్యల పరిష్కారంపై స్పష్టమైన హామీ గానీ ఇవ్వలేదని భూక్య జంపన్న అన్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్లలో టాడా వ్యవస్థలను ఏర్పాటు చేయడం వల్ల క్షేత్రస్థాయిలో ఎలాంటి ఉపయోగం లేదని, అయితే ఈ పనుల్లో కోట్ల రూపాయల అవినీతి జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు.జిల్లాల్లో జేసీఎం పోస్టులను భర్తీ చేయకపోవడంతో విద్యుత్ సిబ్బందిపై పనిభారం పెరిగి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలను విడుదల చేసి, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు




.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే, ఆర్టిజన్లు, అన్‌మ్యాన్ వర్కర్ల ఆగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదని బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న హెచ్చరించారు.

# శంకరాజపల్లిలో ఘనంగా మెడికల్ షాప్ ప్రారంభోత్సవం

**హాజరైన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దేవులపల్లి విజయ్ కుమార్**

**ములుగు జిల్లా ఏటూరునాగారం జులై22(మీడియా టుడే)**

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం శంకరాజపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ షాప్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సర్పంచ్ దేవులపల్లి విజయ్ కుమార్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గ్రామానికి చెందిన గడవేణి సంతోష్ ఈ నూతన మెడికల్ షాపును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేవులపల్లి విజయ్ కుమార్ గారు సంతోష్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్తగా ప్రారంభించిన ఈ వ్యాపారంలో సంతోష్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, వ్యాపారంలో మంచి అభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు.గ్రామ ప్రజలకు అందుబాటులోకి వచ్చిన ఈ మెడికల్ షాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు



హర్షం వ్యక్తం చేశారు. తమ ఆహ్వానాన్ని మన్నించి, నూతన వ్యాపార ప్రారంభోత్సవానికి తరలివచ్చి ఆశీర్వదించినందుకు మండల కాంగ్రెస్ అధ్యక్షులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామ ముఖ్యులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ బి ఆర్ టి యు (టాటూ ) ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా ఎస్.కే. సత్తార్ మియా

### -ఆటో కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి -- ఎస్.కే. సత్తార్ మియా



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో 12-07-2026న తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ రాష్ట్ర స్థాయి సమావేశం రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షులు రాంబాబు యాదవ్ , రాష్ట్ర నాయకులు నారాయణ పాల్గొనగా, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఆటో కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులను నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు. అందులో భాగంగా ఖమ్మం జిల్లా ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో సంవత్సరాలుగా నిరంతరం కృషి చేస్తూ, కార్మికుల పక్షాన పోరాడుతున్న ఎస్.కే. సత్తార్ మియా ని తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా రాష్ట్ర నాయకత్వం నియమించింది.నియామక పత్రాన్ని అందుకున్న అనంతరం ఎస్.కే. సత్తార్ మియా రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ఖమ్మం జిల్లాలోని ప్రతి ఆటో కార్మికుడి సమస్య పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేస్తానని, ఆటో కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతానని తెలిపారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆటో కార్మికుల సంక్షేమానికి అనేక చర్యలు తీసుకుందని, అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆటో కార్మికుల పరిస్థితి దయనీయంగా మారిందని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆటో కార్మికులకు ప్రతి సంవత్సరం రూ.12,000 ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చినప్పటికీ, ఇప్పటి వరకు ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు.అలాగే ఉచిత బస్సు పథకం అమలుతో ప్రజలకు కొంత ప్రయోజనం కలిగినప్పటికీ, వేలాది మంది ఆటో కార్మికుల ఆదాయం తీవ్రంగా తగ్గిపోయిందని, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, వాహనాల నిర్వహణ ఖర్చులు, ఫైనాన్స్ వాయిదాల భారంతో అనేక మంది ఆటో కార్మికులు అప్పుల పాలై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కొంతమంది ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక ఆత్మహత్యలకు కూడా పాల్పడిన సంఘటనలు బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన అనంతరం ఖమ్మం విచ్చేసిన ఎస్.కే. సత్తార్ మియా గారు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, తనకు ఈ బాధ్యతలు అప్పగించేందుకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సత్తార్ మియా ని శాలువాతో సత్కరించి అభినందించారు. రాబోయే రోజుల్లో ఖమ్మం జిల్లాలోని అన్ని పది నియోజకవర్గాలు, మండలాల్లో ఆటో యూనియన్‌ను బలోపేతం చేస్తూ, స్థానిక పార్టీ నాయకత్వంతో సమన్వయం చేసుకుని ఆటో కార్మికులను సంఘటితం చేయాలని సూచించారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు నిర్వహిస్తూ, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయానికి ఆటో కార్మికులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎస్.కే. సత్తార్ మియా మాట్లాడుతూ, ఆటో కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం రూ.12,000 ఆర్థిక సహాయం అందించడంతో పాటు ఆటో కార్మికులకు ప్రత్యేక సంక్షేమ నిధి, ప్రమాద బీమా, ఆరోగ్య భద్రత, పిల్లల విద్యకు ఆర్థిక సహాయం, ఫైనాన్స్ రుణాలపై వడ్డీ రాయితీలు, ఆటో స్టాండ్ల అభివృద్ధి వంటి సంక్షేమ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి, వారి సమస్యల పరిష్కారానికి కార్మిక సంఘాలతో చర్చలు జరిపి, సంక్షేమ కార్యక్రమాలకు అండగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించడం వల్ల ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.ఆటో కార్మికుల హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని, ఖమ్మం జిల్లాలోని ప్రతి మండలం, ప్రతి ఆటో స్టాండ్‌ను సందర్శించి కార్మికులను సంఘటితం చేస్తామని, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఎస్.కే. సత్తార్ మియా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు పాషా, ఆటో యూనియన్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## హవేలీఘనపూర్ మండల నేతలతో కంఠరెడ్డి తిరుపతి రెడ్డి చిట్‌చాట్



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 22**
మెదక్ జిల్లా హవేలీఘనపూర్ మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులతో జిల్లా నాయకుడు కంఠరెడ్డి తిరుపతి రెడ్డి మెదక్ జిల్లా పార్టీ కార్యాలయంలో చిట్‌చాట్ నిర్వహించారు.మండలంలోని తాజా రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు, పార్టీ సంస్థాగత బలోపేతంపై నాయకులతో చర్చించారు. గ్రామాల్లో ప్రజలతో మమేకమై వారి సమస్యలను ఎప్పటికప్పుడు పార్టీ దృష్టికి తీసుకురావాలని సూచించారు.పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత విస్తృతంగా నిర్వహిస్తూ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే మండలంలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, స్థానిక సమస్యల పరిష్కారంపై నాయకుల నుంచి సూచనలు, అభిప్రాయాలను స్వీకరించారు.ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్య రెడ్డి, మండల సీనియర్ నాయకుడు సతీష్ రావు, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్, మహేంద్ర అండ్ మహేంద్ర మాజీ చైర్మన్ మదన్ మోహన్ రావుతో పాటు హవేలీఘనపూర్ మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలి

### రాజకీయ పార్టీల సహకారంతో ప్రతి అర్హత కలిగిన ఓటరు వివరాలు నమోదు చేయాలి.

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.



**ములుగు జిల్లా జులై22(మీడియా టుడే)**
109- ములుగు ఎస్టీ నియోజకవర్గంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం ాల మేరకు పారదర్శకంగా, సమయపాలనతో పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు. బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, 2026 జూన్ 25 నుంచి బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహిస్తూ ప్రతి ఓటరు నుంచి ఎన్యూమరేషన్ ఫారాలు సేకరిస్తున్నారని తెలిపారు. జిల్లాలో సుమారు 83.03 శాతం ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బూత్ లెవల్ ఏజెంట్లు, బూత్ లెవల్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రతి బూత్ పరిధిలో మిగిలి ఉన్న ఓటర్లను మరోసారి సంప్రదించి, పెండింగ్‌లో ఉన్న ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, డిజిటైజేషన్‌ను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.బీఎల్ఓ యాప్ ద్వారా వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, డిజిటైజ్ చేసిన ఫారాలను వెంటనే అప్‌లోడ్ చేయాలని సూచించారు. అవసరమైన చోట రీ-విజిట్ నిర్వహించి, ఏ ఒక్క అర్హత కలిగిన ఓటరు కూడా మిగిలిపోకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఆగస్టు 10వ తేదీ నుంచి ప్రారంభమయ్యే క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఓటర్ల పేర్ల చేర్పు, సవరణలు, తొలగింపులు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే జరుగుతాయని స్పష్టం చేశారు. ఓటరు మరణించినా లేదా ఇతర కారణాలతో పేరు తొలగించాల్సిన సందర్భాల్లో కూడా నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి, డిడబ్ల్యూఓ ప్రేమలత, తహసీల్దార్ విజయ భాస్కర్, ఎన్నికల సిబ్బంది సలీం, నితీష్, రమాదేవి, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ మైనారిటీల స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల గడువు జూలై 31 వరకు పొడిగింపు

### అర్హులైన యువతీ, యువకులు, మహిళలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి బి. రామ్మోహన్

**ములుగు జిల్లా జులై22(మీడియా టుడే)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ మైనారిటీల ఆర్థిక సాధికారత కోసం అమలు చేస్తున్న వివిధ స్వయం ఉపాధి పథకాల కింద ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ గడువును 2026 జూలై 31 వరకు పొడిగించినట్లు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి బి. రామ్మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన క్రైస్తవ మైనారిటీ యువతీ, యువకులు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద కుట్టు మిషన్ల పంపిణీ, చిన్న వ్యాపారాలు ప్రారంభించేందుకు రూ.50 వేల ఆర్థిక సహాయ పథకం, అలాగే డ్రైవర్ సాధికారత కార్యక్రమం కింద ఈ-బైక్‌లు, ఈ-స్కూటీలు, పెట్రోల్ బైక్‌లు, స్కూటీల పంపిణీ ఒక్కో యూనిట్ విలువ రూ.1.50 లక్షల వరకు కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఈ పథకాల కోసం దరఖాస్తులను వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చని పేర్కొన్నారు. కుట్టు మిషన్లు, చిన్న వ్యాపార యూనిట్లకు 21 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన క్రైస్తవ మైనారిటీ అభ్యర్థులు, ఈ-బైక్, ఈ-స్కూటీ, మోటార్ బైక్ యూనిట్లకు 21 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన అభ్యర్థులు అర్హులని తెలిపారు.అలాగే కుటుంబ వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలకు మించకుండా, గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలకు మించకుండా ఉండాలని స్పష్టం చేశారు.అర్హులైన క్రైస్తవ మైనారిటీ యువతీ, యువకులు, మహిళలు గడువు తేదీ 2026 జూలై 31లోపు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి బి. రామ్మోహన్ కోరారు. మరిన్ని వివరాల కోసం 040-29801130 లేదా 040-23391067 నంబర్లను సంప్రదించాలని సూచించారు.



# ఓటరు జాబితా సవరణలో పారదర్శకతకు ప్రాధాన్యం

### మరణించిన, డబుల్, శాశ్వతంగా మారిన, గైర్హాజరు ఓటర్ల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయాలి

### ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి



**ములుగు జిల్లా మల్లంపల్లి జులై22(మీడియా టుడే)**
ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం మల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి పరిశీలించారు.ఈ సందర్భంగా బీఎల్ఓలకు పలు సూచనలు చేస్తూ, మరణించిన, డబుల్ నమోదైన, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన, గైర్హాజరుగా ఉన్న ఓటర్ల వివరాలను విడివిడిగా జాబితాలు సిద్ధం చేయాలని ఆదేశించారు.2002 ఓటరు జాబితా నుంచి ఇప్పటి వరకు గుర్తింపు కాని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించి, వారిని తప్పనిసరిగా గుర్తింపు ప్రక్రియలోకి తీసుకురావడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఇప్పటికే గుర్తింపు చేసిన ఓటర్ల వివరాల్లో ఉన్న వ్యత్యాసాలు, లోపాలను తగ్గించేలా క్షుణ్ణంగా పరిశీలించి సరిదిద్దాలని సూచించారు. చనిపోయిన ఓటర్లు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్లు, డబుల్ నమోదైన ఓటర్ల పేర్లను తొలగించే ముందు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో ధృవీకరణ చేపట్టాలని, తదుపరి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్ల సంతకాలు తీసుకుని మాత్రమే సంబంధిత ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని బీఎల్ఓలకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మల్లంపల్లి మండల డిప్యూటీ తహసీల్దార్ మమత, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ నితీష్, ఆర్ఐ విజేందర్, బీఎల్ఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హరీష్‌రావుకు మంత్రి సీతక్కను విమర్శించే నైతిక హక్కు లేదు

### ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్

### రైతుల కోసం మంత్రి సీతక్క నిరంతరం కృషి చేస్తున్నారు

### - బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు మానుకోవాలి ములుగు మండలం అధ్యక్షులు ముశినేపల్లి కుమార్ గౌడ్



**ములుగు జిల్లా జులై22(మీడియా టుడే)**
ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ మాట్లాడుతూ, మంత్రి సీతక్కపై విమర్శలు చేసే నైతిక విలువ బీఆర్ఎస్ నాయకుడు హరీష్‌రావుకు లేదని అన్నారు. ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు, ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముశినేపల్లి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి సీతక్క ముందస్తు చర్యలు చేపడుతున్నారని భానోత్ రవిచందర్ తెలిపారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సమన్వయం చేసుకుంటూ చెరువుల ద్వారా సాగునీరు విడుదల చేసే చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.ములుగు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముశినేపల్లి కుమార్ గౌడ్ మాట్లాడుతూ, వాస్తవాలు తెలుసుకోకుండా బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మబోరని అన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు ములుగు రైతులను నిర్లక్ష్యం చేసిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు విమర్శలు చేయడం విడ్డూరమని విమర్శించారు.ములుగు మండలం పొట్లాపూర్ ప్రాంతంలో రూ.140 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం మంత్రి సీతక్క కృషికి నిదర్శనమని ఇద్దరు నాయకులు పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, అవాస్తవ ప్రచారాలు, చిల్లర రాజకీయాలను బీఆర్ఎస్ నాయకులు మానుకోవాలని హెచ్చరించారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కల్యాణి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, పంచాయతీరాజ్ స్టేట్ డైరెక్టర్లు బైరెడ్డి భగవాన్ రెడ్డి, గుమ్మడి సోమయ్య, డీసీసీ ఉపాధ్యక్షుడు పల్లె జైపాల్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, చైర్మన్లు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

### కాంగ్రెస్ పార్టీ యువ నేత రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును ఖండించిన

# ఏటూరు నాగారం మండల టౌన్ అధ్యక్షుడు బండారి లక్కీ

### ధర్మేంద్ర ప్రధాన్ ,మోదీ, అమిత్ షా రాజీనామా చేయాలి విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి



ములుగు జిల్లా ఏటూరునాగారం జులై22(మీడియా టుడే విద్యార్థులపై జరిగిన లాఠీ ఛార్జీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై డిల్లీలో ఆందోళన చేసిన విద్యార్థులపై లాఠీఛార్జ్ కు నిరసనగా కాంగ్రెస్ నేతలు ధర్నా చేస్తుంటే పోలీసుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం...విద్యార్థులపై మరియు కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పై లాఠీఛార్జ్ కు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు...దేశంలోని యువత పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం సరికాదని ఏటూరునాగారంమండలం యూత్ టౌన్ అధ్యక్షుడు బండారి లక్కీతీవ్ర స్థాయిలో మండిపడ్డారుదేశంలో యువతకు అవకాశాలు పూర్తిగా సన్నగిల్లాయని, వారికి ఉన్న ఏకైక మార్గమైన పోటీ పరీక్షల వ్యవస్థను సైతం నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారుజంతర్ మంతర్ వద్ద ఆందోళనల్లో గాయపడి న రామ్‌మనోహర్ లోహియా ,దిల్లీలో విద్యార్థులపై దాడి ఘటనపై ప్రధాని ఎందుకు మౌనంగా ఉన్నారని బండారి లక్కీ ప్రశ్నించారు.. ఈ ఘటనపై ప్రధాని వెంటనే విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారుభారత్ లో తమకు భవిష్యత్తే లేదన్న విద్యార్థుల ఆవేదన పూర్తిగా న్యాయమైనదేనని స్పష్టం చేశారుఈ పరిస్థితులకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు విద్యార్థులపై లాఠీఛార్జ్ కు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 22):** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ గోడౌన్ యార్డులో సీసీ రోడ్డు మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు బుధవారం టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో సీసీ రోడ్డు, కాంపౌండ్ వాల్ నిర్మాణంతో రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను సులభంగా మార్కెట్‌కు తీసుకురావడంతో పాటు, మార్కెట్ ప్రాంగణం మరింత భద్రంగా, పరిశుభ్రంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత మల్లేష్, వైస్ చైర్మన్ రాసమల్ల వెంకటయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు , ప్రజాప్రతినిధులు, అధికారులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఏలినో ప్రభావంతో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలి : ఏఈఓ సాయి



**మీడియా టుడే వలిగొండ జూలై : 22**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో ఎలినో ప్రభావంతో రైతులు ప్రత్యామ్నాయ పంటలవైపు మొగ్గు చూపాలని ఏఈఓ సాయి రైతులకు తెలిపారు. వానకాల ప్రత్యామ్నాయ పంటల సాగు ప్రత్యేక సదస్సులో సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర వ్యవసాయ, వాతావరణ శాఖ సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యవసర ప్రత్యామ్నాయ పంటల సాగు ప్రణాళికను రూపొందించడం జరిగిందని, ఎలినో ప్రభావంతో ఈ వానకాలం సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదు అవుతుందని, భూగర్భ జలాలు అడుగంటుపోయే ప్రమాదం ఉందని తద్వారా తక్కువ నీటితో సాగయ్యే అధిక దిగుబడి నిచ్చే పంటలను సాగు చేయాలని సూచించడం జరిగినది. ముఖ్యంగా అధిక నీటితో పండే వరి పంటను తగ్గించి ప్రత్యామ్నాయంగా కంది, పెసర, మినుము, నువ్వులు, రాగి, జొన్నయ్జు సజ్జ వంటి వైద్య ఖతొందరగా చేతికొచ్చే పంటలను తక్కువ నీటితో పండించుకోవచ్చునీ వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిధుల మళ్లింపును నిరసిస్తూ మల్లంపల్లిలో జీవో పన్నెండు రద్దుకై డిప్యూటీ తహసిల్దార్ కి సీఐటీయూ వినతి



**జేడీ మల్లంపల్లి జులై 22.(మీడియా టుడే )**
భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టడాన్ని మరియు సీఎస్సీ హెల్త్ టెస్టుల నిర్వహణను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ మమతకు వినతిపత్రం అందజేశారు; ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ, ప్రమాద, సహజ మరణాలు మరియు వైకల్య పరిహార స్కీములను ప్రైవేట్ సంస్థలకు అప్పగించేలా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ పన్నెండును వెంటనే రద్దు చేయాలని, ఇప్పటికే బ్రోకర్ సంస్థ ద్వారా ప్రైవేట్ కంపెనీలకు మళ్లించిన ముప్పై నాలుగు వందల అరవై కోట్ల రూపాయలతో పాటు సీఎస్సీ హెల్త్ టెస్టుల పేరుతో దుబారా చేస్తున్న ఏడు వందల యాభై కోట్ల రూపాయల బోర్డు నిధులను కాపాడాలని కోరారు; పందొమ్మిది వందల తొంభై ఆరు కేంద్ర చట్టం మరియు వెల్ఫేర్ బోర్డు నిబంధనలను తుంగలో తొక్కి, అడ్వైజరీ కమిటీ ఆమోదం లేకుండా కార్మిక శాఖ అధికారులు కమిషన్ల కోసం గుర్తింపు లేని కంపెనీలకు కోట్ల రూపాయలు కట్టబెడుతున్నారని విమర్శిస్తూ, అనుమతులను రెన్యువల్ చేయకుండా బోర్డు ద్వారానే కార్మిక సంక్షేమ పథకాలను నేరుగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేయగా, ఈ కార్యక్రమంలో కార్మికులు మన్సూర్తి అశోక్, కృష్ణ, బాల్గు గణేష్, రమేష్, దేవేందర్, సాంబయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి పునాది

### మాజీ. ఎమ్మెల్యే- కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ప్రతినిధి మీడియా టుడే జూలై 22**
కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ అధ్యక్షతన షాపూర్ నగర్‌లోని వారి నివాసంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు 'సర్ ఓట్ మ్యాపింగ్' కార్యక్రమానికి సంబంధించిన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'సర్ ఓట్ మ్యాపింగ్' కార్యక్రమం లక్ష్యాలు, అమలు విధానం, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, బూత్ స్థాయి కార్యకలాపాలపై నాయకులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రతి కార్యకర్త ప్రజలకు చేరువై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు,బిఎల్వోలతో సమన్వయం పరుచుకుంటూ నూతన ఓట్లను నమోదు చేయుటతో పాటు నకిలీ ఓట్ల తొలగింపునకు కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం

### బాబుక్యాంపు ప్రభుత్వ పాఠశాలను పట్టించుకోని పాలకులు

### విద్యానగర్ ఆరోగ్య ఉపకేంద్రం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది



**కొత్తగూడెం: జూలై 22 వినోద్ మీడియా టుడే**
కోట్ల రూపాయలతో విద్యాభివృద్ధి వైద్య సేవల పేరుతో ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ బాబుక్యాంపు ప్రభుత్వ పాఠశాల విద్యానగర్ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో నెలకొన్న దయనీయ పరిస్థితులు ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయని సీపీఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు మండిపడ్డారు. సీపీఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల, ఆరోగ్య ఉపకేంద్రంలో సమస్యలను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ, సుమారు 200 మంది విద్యార్థులు చదువుతున్న పాఠశాలలో కనీస మౌలిక వసతులు కూడా లేకపోవడం ప్రభుత్వ విద్య పట్ల పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు లేకపోవడం, ఉన్నవి కూడా అపరిశుభ్రంగా ఉండటం, నీటి సరఫరా లేక దుర్వాసన వెదజల్లడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరో తరగతి విద్యార్థులకు ఇప్పటికీ పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందకపోవడం విద్యాశాఖ వైఫల్యమని విమర్శించారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులు నెలల తరబడి వేతనాలు, బిల్లుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి దారుణమని అన్నారు. ఇన్ని సమస్యల మధ్య కూడా ఈ పాఠశాల పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించడం ఉపాధ్యాయుల అంకితభావానికి నిదర్శనమే తప్ప ప్రభుత్వ ఘనత కాదని లిక్కి బాలరాజు స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రంగా కొనసాగుతున్న పాఠశాలలో గదులు సరిపోక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అదనపు తరగతి గదులు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యానగర్ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని పరిశీలించిన ఆయన, ప్రహరీ గోడ లేకపోవడంతో రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారడం అత్యంత ఆందోళనకరమని అన్నారు. మూడు వేల మందికి వైద్య సేవలు అందించే ఈ కేంద్రంలో తాగునీటి సౌకర్యం కూడా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కనీస భద్రత, మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాబుక్యాంపు ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు విద్యానగర్ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రానికి ప్రహరీ గోడ నిర్మించి, మిషన్ భగీరథ తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను, విద్యార్థులను కలుపుకుని సీపీఎం ఆధ్వర్యంలో దశలవారీ ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు గడల నరసింహారావు, ఎం.ఎస్. ప్రకాష్, సతీష్, బాలకృష్ణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టును కాంగ్రెస్ నేతలు ఖండించారు

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 22:**
ఢిల్లీలో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులకు మద్దతుగా వెళ్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ, ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని అన్నారు. యువత, విద్యార్థుల సమస్యలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. దేశ ప్రయోజనాల కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. మెదక్ మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు మాట్లాడుతూ, మహిళలు, యువత, విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న వారికి మద్దతుగా వెళ్తున్న రాహుల్ గాంధీని అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ మాట్లాడుతూ, జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థులకు సంఘీభావం తెలిపేందుకు వెళ్తున్న రాహుల్ గాంధీని అడ్డుకుని అరెస్టు చేయడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. మెదక్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మందుగుల గంగాధర్ మాట్లాడుతూ, నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలు విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమని ఆరోపించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ దిశగా నడిపిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర నాయకుడు మహిపాల్ రెడ్డి, మెదక్ మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మందుగుల గంగాధర్, రామాయంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ బెజవాడ



లావణ్య నాగరాజు, మెదక్, రామాయంపేట మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ తడుపునూరు చంద్రపాల్, బొజ్జ పవన్, మేడి మధుసూదన్ రావు, మైనారిటీ నాయకులు సయ్యద్ ఓమర్, ఎం.డి. ఫాసిల్, మహమ్మద్ షఫీ, సిద్ధ రాములు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలోని జాతీయ రహదారులపై ఆక్రమణలు,

# అనధికార పార్కింగ్ లను వెంటనే తొలగించాలి



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి రమేష్ రెడ్డి జూలై 22**
సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం రహదారి భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సుప్రీంకోర్టు జారీ చేసిన రహదారి భద్రతా మార్గదర్శకాల అమలుపై జిల్లా రోడ్డు భద్రతా కమిటీ, జాతీయ రహదారి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్‌తో పాటు జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జాతీయ రహదారులపై ఎలాంటి అక్రమ ఆక్రమణలు, అనధికార పార్కింగ్‌కు అవకాశం లేకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రహదారులపై ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించి, తిరిగి ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో పెద్దమందడి మండలం వెల్టూర్ నుంచి పెబ్బేరు మండలం రంగాపూర్ వరకు జాతీయ రహదారి పరిధిలో ఉన్న అక్రమ ఆక్రమణలు, అనధికార పార్కింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులపై దాబాలు, వ్యాపార సంస్థల వద్ద అనధికార పార్కింగ్‌ను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట పార్కింగ్ స్థలాలను గుర్తించి సరైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో అదనపు పార్కింగ్ బేలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులకు ఇరువైపులా 20 మీటర్ల పరిధిలో ఎలాంటి ఆక్రమణలు అనుమతించరాదని స్పష్టం చేశారు. ఎవరైనా ఆక్రమిస్తే వెంటనే తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రహదారుల వెంట ఉన్న వ్యాపార సంస్థలకు అవసరమైన ట్రేడ్ లైసెన్సులు ఉన్నాయా లేదా సంబంధిత శాఖలు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు నిరంతర నిఘా, ప్యాట్రోలింగ్ నిర్వహించాలని, ప్రమాదకర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఫుడ్ ప్లాజాలు, విశ్రాంతి కేంద్రాల వద్ద కూడా రహదారి భద్రతా ప్రమాణాలను పాటించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వెల్టూరు, కనిమెట్ట, తోమలపల్లి ప్రాంతాల్లో అండర్‌పాస్ పనులు మంజూరై, రెండు చోట్ల పనులు పురోగతిలో ఉన్నాయని మరో చోట కూడా వేగవంతం చేయాలన్నారు. కనిమెట్ట వద్ద రహదారి చిన్నగా ఉండడంతో ప్రమాదకరంగా మారిందని, రహదారి సమస్యను త్వరలో పరిష్కరించాలని ఆదేశించారు. ముమ్మళ్లపల్లి సర్వీస్ రోడ్డు పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని, మోజెర్ల క్రాస్ రోడ్, పాలెం క్రాస్ రోడ్ వద్ద అండర్‌పాస్ నిర్మించే అవకాశాలను, లేదా ప్రమాదాలు చోటుచేసుకోకుండా ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని హై వే అధికారులకు సూచించారు. కొత్తకోట మదర్ తెరిసా జంక్షన్‌లో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్తకోట సమీపంలోని నేషనల్ హైవే ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన (ఫుడ్ పిరమిడ్ ప్రాంగణం) పార్కింగ్ సౌకర్యాన్ని హైవేపై ప్రయాణించే ప్రజలందరూ వినియోగించుకునే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జాతీయ రహదారుల పిడి బన్సల్, ఆర్ అండ్ బి ఈఈ పరిమళ, డిటిఓ సురేష్ కుమార్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు, మున్సిపల్, రెవెన్యూ, పోలీసు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు

# రాష్ట్రంలోని తొలిసారి సరికొత్త పారిశుధ్య ప్రణాళికకు శ్రీకారం

### చైర్ పర్సన్ సామినేని సుజాత

**మీడియా టుడే ఎర్రుపాలెం:**
పరిశుభ్రతలో మధిర మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చేదిద్దేందుకు ప్రజలందరూ పూర్తిగా సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత పిలుపునిచ్చారు. పారిశుధ్య నిర్వహణను సరికొత్త ప్రమాణాలతో ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో మున్సిపల్ కార్యాలయంలో మన మధిర- మన బాధ్యత అనే కార్యక్రమంలో భాగంగా ప్రతిష్టాత్మకమైన 90 రోజుల శానిటేషన్ యాక్షన్ ప్లాన్ను మంగళవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వచ్ఛమైన లక్ష్యంతో మధిరను రాష్ట్రంలోని తొలిసారిగా ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టడంతో ఎంతో గర్వకారణంగా ఉందని కొనియాడారు. ఈ బృహత్తర కార్యక్రమం కేవలం అధికారుల బాధ్యతే కాకుండా ప్రతి పౌరుడు తన వంతు కర్తవ్యం గా భావించి భాగస్వాములైనప్పుడే సార్థకత అవుతుందని స్పష్టం చేశారు. పట్నంలోని ప్రతి వార్డులను పారిశుధ్య కార్యక్రమాలుచేపట్టనున్నట్లు ఆమె వెల్లడించారు. తొలిదశలో పైలెట్ ప్రాజెక్టు కింద 4,8,17,18,19 ఈ వార్డును ఎంపిక చేసి చెత్త సేకరణ విధానాన్ని మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ వార్డులలో ప్రత్యేక షెడ్యూల్ అమలు చేస్తున్నామని సోమవారం, బుధవారం,గురువారం, శనివారం రోజుల్లో తడి చెత్తను, అలాగే మంగళవారం,శుక్రవారం, రోజుల్లో పొడి చేస్తున్న స్వీకరిస్తారని ఈ సరికొత్త విధానం విజయవంతం కావడానికి పట్టణపుర ప్రజలందరూ సహకరించాలని కోరారు. గృహణులు, పౌరులు, ఎవరికి వారు బాధ్యత తీసుకొని ఇంటి వద్ద తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు, ప్రజల చైతన్యం అధికారుల పర్యవేక్షణలో మధిరను రాష్ట్రంలో నెంబర్ వన్ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ 90 రోజులు యాక్షన్ ప్లాన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ధనికుమార్, మున్సిపల్ కమిషనర్ శామ్యూల్ పాల్, వార్డ్ కౌన్సిలర్లు బి రమణ, నాయక్, బి రేవతి ,జి మాధురి ,ఎస్కే ప్రసిద్దున్, ఎన్ రాజేశ్వరి, ఎం వినయ్ కుమార్ ,బి విజయ్ కుమారి, డి నాగార్జున, మున్సిపల్ అధికారులు, మెప్మా





సిబ్బంది, శానిటేషన్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## టీజీసీజీటా ఎన్నికల్లో డా. సురేందర్ రెడ్డి ప్యానెల్ ఉమ్మడి ఖమ్మం జిల్లాల యూనిట్ ఎన్నికలు ఏకగ్రీవం



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఖమ్మం, తెలంగాణ గవర్నమెంట్ కళాశాల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యూనిట్ ఎలక్షన్లలో డా. కే సురేందర్ రెడ్డి ప్యానల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు, ఎస్ఆర్ అండ్ బిజిఎన్ ఆర్ ప్రభుత్వ కళాశాల ఖమ్మం యూనిట్ అధ్యక్షులుగా డా. వి బ్రహ్మం, కార్యదర్శిగా డా. బూరుగు శ్రీనివాస్, కోశాధికారిగా డా. డి సుజాత, ఉపాధ్యక్షులుగా డా. ఇనుపనూరి కిరణ్ కుమార్, కౌన్సిల్ మెంబర్ గా పళ్ళ శ్రీనివాస్ ఎన్నికయ్యారు, ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఖమ్మం యూనిట్ అధ్యక్షులుగా డా. ఎస్ శ్యామలాదేవి, కార్యదర్శిగా సిహెచ్ మల్లేశం ఎన్నికైనారు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల నేలకొండపల్లి అధ్యక్షులుగా డా. జి శ్రీనివాస్ కుమార్, కార్యదర్శిగా డా. ఎస్ శ్యాం ప్రసాద్ ఎన్నికయ్యారు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర యూనిట్ అధ్యక్షులుగా డా. ఎం రవీందర్ రెడ్డి, కార్యదర్శిగా డా. జి అరుణ ఎన్నికయ్యారు, జే.వి.ఆర్ ప్రభుత్వ కళాశాల సత్తుపల్లి యూనిట్ అధ్యక్షులుగా డా. ఎస్ బాబు, కార్యదర్శిగా డా. సిహెచ్ పూర్ణచందర్ ఎన్నికయ్యారు, కొత్తగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల యూనిట్ అధ్యక్షులుగా డా ఎన్ విద్యా ప్రవీణ, కార్యదర్శిగా డాక్టర్ బి వెంకన్న ఎన్నికయ్యారు, పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యూనిట్ అధ్యక్షులుగా డా బి కొండలరావు, కార్యదర్శిగా డా. డి రమేష్ ఎన్నికైనారు, ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల యూనిట్ అధ్యక్షులుగా టీ ప్రభాకర్, కార్యదర్శిగా డా. ఎం వెంకటేశ్వర్లు ఎన్నికైనారు, మణుగూరు ప్రభుత్వ కళాశాల అధ్యక్షులుగా రాపల్లి వీణ, భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల యూనిట్ అధ్యక్షులుగా డా కపిలభారతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉమ్మడి జిల్లాలోని ప్రాథమిక సభ్యులు ఏకాభిప్రాయంతో జిల్లాలలోని వివిధ కళాశాల యూనిట్లలో సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, రాష్ట్ర అధ్యక్షులు డా. ఎన్ గోపి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎన్. మాధవరావు కు ఎన్నికైన సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. డా. కే సురేందర్ రెడ్డి నాయకత్వంలో కళాశాల అధ్యాపకుల సమస్యలు పరిష్కారం అయ్యాయని ప్రభుత్వ సహకారంతో జీవో నెంబర్ 21 ద్వారా జూనియర్ కళాశాల సర్వీస్ ను పరిగణలోకి తీసుకొని కెరియర్ అడ్వాన్స్మెంట్ స్కీమ్ కి లబ్ధి పొందేలా సురేందర్ రెడ్డి కృషి చేశారని, క్యాడర్ కు సంబంధించిన అనేక అంశాల పరిష్కారానికి కృషి చేసిన ఈ నాయకత్వాన్ని బలపరుస్తున్నట్లు ఎన్నికైన సభ్యులు వివరించారు. జులై 26న జరిగే జిల్లా ఎన్నికలలో, ఆగస్టు 2వ తారీఖు జరిగే రాష్ట్ర ఎన్నికలలో సురేందర్ రెడ్డి గారి నాయకత్వాన్ని బలపరుస్తూ ఏకాభిప్రాయంగా తీర్మానించడం జరిగింది.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ కార్యక్రమం నిర్వహించిన ధరావత్ సురేష్ నాయక్



**జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం మీడియా టుడేజూలై 22:**
పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరవ మామిడాల యశస్విని రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు, కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పాలకుర్తి నియోజకవర్గ ఎస్ ఐఆర్ కో-ఆర్డినేటర్ ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ ఏజెంట్ల బి ఎల్ఏ డైలీ యాక్టివిటీలను కొడకండ్ల మండలంలోని ఏడునూతుల, నర్సింగాపురం, రంగాపురం, రామవరం, కొడకండ్ల గ్రామాల్లో నిర్వహించి ఓటర్ల జాబితా పరిశీలన, ఓటర్ల వివరాల ధృవీకరణ, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో నమోదు చేయడం, తప్పుగా నమోదైన వివరాలను సవరించడం, మరణించిన ఓటర్ల పేర్లను తొలగించడం వంటి ప్రక్రియలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి పౌరుడు తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సరిచేసుకోవాలని, కొత్తగా అర్హత పొందిన వారు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి అర్హుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండటం ద్వారానే ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి అందే యాకయ్య, పసునూరి మధుసూదన్ వెన్నం శ్రీనివాస్, కలీం, శ్రీనివాస్, స్థానిక సర్పంచులు దూలం మమత సతీష్ ఉమా--అంజయ్య, లలిత, గిరగాని క్రాంతి కుమార్, బత్తుల వెంకన్న, మనోహర్ దామోదర్, కుమారస్వామి, అరుణ్ వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు యువజన నాయకులు మహిళలు బిఎల్ఏ లు బిఎల్ఓ లు నూతన కంటి నాగరాజు, శ్రీకాంత్, సోమశేఖర్, గోపాల్ వెంకన్న, వెంకటయ్య సోషల్ మీడియా శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల గుర్తింపులో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలి


### జర్నలిస్టు సంఘం నేత తుమ్మ కృష్ణ



**మార్కుక్ జూలై 22 మీడియా టుడే**
తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో, క్రియాశీలక పాత్రను పోషించిన జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించి, వారి సేవలకు, త్యాగానికి తగిన గౌరవం ఇవ్వాలని జర్నలిస్టు సంఘం నేత తుమ్మ కృష్ణ కోరారు. హైదరాబాద్ లో సచివాలయం ఎదురుగా ఉన్న తెలంగాణ అమర జ్యోతిలో, తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం, సంక్షేమంపై, జర్నలిస్టులతో ఉద్యమ గుర్తింపు కమిటీ నిర్వహించిన సంప్రదింపుల సమావేశంలో భాగంగా మంగళవారం జర్నలిస్టులతో నిర్వహించిన సమావేశంలో తుమ్మ కృష్ణ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా తుమ్మ కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ లోని అనేక ప్రాంతాల్లో జర్నలిస్టులు ఉద్యమకారులతో కలిసి ర్యాలీలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారని, పలుచోట్ల ఉద్యమ జాయింట్ యాక్షన్ కమిటీలకు నాయకత్వం వహించారని తుమ్మ కృష్ణ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఉద్యమాన్ని ప్రపంచానికి చాటిచెప్పే బాధ్యతను నిర్వర్తించారనీ, అలాగే ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నందుకు పలువురు జర్నలిస్టులు తమ ఉద్యోగాన్ని కోల్పోయారని, అయినప్పటికీ, వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనపెట్టి తెలంగాణ సమాజం కోసం తమ జీవితాలను అంకితం చేశారని తుమ్మ కృష్ణ తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఎంపిక కమిటీ ఈ అంశాన్ని సానుభూతితో పరిశీలించి, ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొని సేవలందించిన జర్నలిస్టులకు ఉద్యమకారులుగా గుర్తింపు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టులందరికీ స్వాతంత్ర సమర యోధులుగా గుర్తించి వారికిచ్చే గౌరవం ఇవ్వాలని, 300 గజాల ఇంటి స్థలంతో పాటు ఇంటిని నిర్మించి ఇవ్వాలని ప్రైవేటు ఆసుపత్రులలో కుటుంబ సభ్యులందరికీ ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలని 55 సంవత్సరాల పైబడిన జర్నలిస్టులందరికీ పింఛన్ అందజేయాలని కోరారు అనంతరం ఈ వివరాలతో కూడిన వినతిపత్రాన్ని కమిటీ సభ్యులు ప్రొఫెసర్ కోదండరాంకు అందజేశారు.

## కంటి వైద్య శిబిరాల సేవలకు గుర్తింపుగా లయన్స్ క్లబ్ జిల్లా చైర్పర్సన్గా సాలె కిషన్కు బాధ్యతలు

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జూలై 22**



పిట్లం మండలంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరంతరం ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో విశేష కృషి చేసిన లయన్స్ క్లబ్ సభ్యుడు సాలె కిషన్కు అరుదైన గౌరవం దక్కింది. ఆయన సేవలను గుర్తించిన లయన్స్ క్లబ్ ఉన్నత నాయకత్వం,రెండోసారి జిల్లా చైర్పర్సన్ (ఐఅర్తీఐఖ్ జష్తుఐతీజూవతీంశీఅ)గా నియమించింది. కంటి పరీక్షలు, ఉచిత శస్త్రచికిత్సల కోసం రోగులను ఎంపిక చేసి ఆసుపత్రులకు తరలించడం, అవసరమైన వారికి కంటి అద్దాలు అందించడం వంటి సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సాలె కిషన్ సమాజానికి విశేష సేవలందిస్తున్నారు. ఈ సేవలను గుర్తించి మరోసారి జిల్లా స్థాయి బాధ్యతలు అప్పగించడం పట్ల లయన్స్ క్లబ్ సభ్యులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాలె కిషన్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి లయన్స్ క్లబ్ ఉన్నత నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, పేద ప్రజలకు సేవలందించేందుకు మరింత కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు సాలె కిషన్కు అభినందనలు తెలియజేసి, ఆయన సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ వసతి గృహాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 22**
వనపర్తి పట్టణంలోని బాలుర గిరిజన సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేలా ప్రతిరోజూ శుభ్రత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాంనగర్ కాలనీలోని కళాశాల విద్యార్థుల గిరిజన సంక్షేమ హాస్టల్ను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్లోని వంటగది, స్టోర్రూమ్ను పరిశీలించి ఆహార పదార్థాల నిల్వ, పరిశుభ్రతను తనిఖీ చేశారు. అనంతరం హాస్టల్ ఆవరణ, డ్రైనేజీ వ్యవస్థ, మరుగుదొడ్లు, ఇతర వసతులను పరిశీలించారు. హాస్టల్లో మొత్తం ఎంతమంది విద్యార్థులు ఉన్నారు అని ఆరా తీయగా.. 140 మంది సామర్థ్యానికి గాను ప్రస్తుతం 111 మంది విద్యార్థులు ఉన్నారని వార్డెన్ను సమాధానమిచ్చారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేలా హాస్టల్లో ప్రతిరోజూ శుభ్రత చర్యలు చేపట్టాలని వార్డెన్ను ఆదేశించారు. మరుగుదొడ్లు, హాస్టల్ గదులు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. హాస్టల్ సమీపంలోని నాలా చెత్త, పూడికతో ఉండటాన్ని గమనించిన కలెక్టర్ వెంటనే మున్సిపల్ కమిషనర్కు నాలాను శుభ్రం చేయించి డ్రైనేజీ సమస్యను పూర్తిగా పరిష్కరించాలని ఆదేశించారు. హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు నీటి సమస్య కూడా లేకుండా చూడాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడి హాస్టల్లో అందుతున్న వసతులు, భోజన నాణ్యత, తాగునీరు, ఇతర సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మధు, మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ ఉన్నారు.

## వర్షం వస్తే బాలాపూర్ చౌరస్తాలో ట్రాఫిక్ జామ్.. నరకం అనుభవిస్తున్న ప్రజలు



**బాలాపూర్, జూలై 22 (న్యూస్):**
వర్షం కురిసిన ప్రతిసారి బాలాపూర్ చౌరస్తాలో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడి వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై వర్షపు నీరు నిల్వ ఉండటం, భారీగా వాహనాలు చేరడం వల్ల కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభిస్తోంది. ఉద్యోగులు, విద్యార్థులు, అత్యవసర పనుల కోసం వెళ్లే ప్రజలు గంటల తరబడి ట్రాఫిక్లో చిక్కుకుని అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా పీక్ అవర్స్లో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, వర్షపు నీరు నిల్వ కాకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, ట్రాఫిక్ నియంత్రణకు అదనపు పోలీసు సిబ్బందిని నియమించాలని ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు. వర్షాకాలంలో బాలాపూర్ చౌరస్తా వద్ద తరచూ ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యపై అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పిట్లం గురుకుల జూనియర్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు.. 24న హాజరు కావాలని సూచన

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జులై 22**




మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (వీజీూదీజఔ=జూూ) పరిధిలోని ఎంజేపీటిబీసీడబ్ల్యూఆర్ఐఈఎస్ (వీజీూదీజఔ=×జూూ) బాలికల జూనియర్ కళాశాల, పిట్లంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (వీూజ, దీూజ, జజూజ) కోర్సుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థినులు ఈ నెల 24వ తేదీ (శుక్రవారం) ఉదయం 11 గంటలకు పిట్లంలోని గురుకుల జూనియర్ కళాశాలలో నేరుగా హాజరుకావాలని సూచించారు. విద్యార్థినులు ఇంటర్నెట్ నుంచి డౌన్లోడ్ చేసి, చదివిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అటెస్టేషన్ చేసిన ూూజ మార్కుల మెమో, ఒరిజినల్ టీసీ, బోనాఫైడ్, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, 5 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, అలాగే వీటి మూడు సెట్ల జిరాక్స్ ప్రతులు తప్పనిసరిగా తీసుకురావాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. అర్హత కలిగిన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సీతారాముల స్వామికి ప్రత్యేక పూజలు

### సీతారామచంద్ర స్వామికి విశేష అభిషేకము

**మర్కూక్ జూలై 22(మీడియా టూ డే )**



పాండురంగ ఆశ్రమ 95వ ఆషాడి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కి విశేష అభిషేకము, పుష్పార్చన క్రతువులను వైభవపేతంగా జరిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సంస్కృత సోదరులుగా పేరుగాంచిన కొడవటి గంటి మహాదేవ శర్మ శ్రీనాథ శర్మల వ్యాఖ్యానం ఆకట్టుకుంది. ఆశాడి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు గురువారం శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి వారికి రుద్రాభిషేకం విశేష పూజ నిర్వహించనున్నారు

## కాంగ్రెస్ నారాయణరెడ్డి మరణం

**పార్టీకి తీరంలోటు కుత్బుల్లాపూర్కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్.కోలన్ హనుమంత్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్ ప్రతినిధి మీడియా టుడే జూలై 22**



భగత్ సింగ్ నగర్ లోని నారాయణ నివాసానికి వెళ్లి ఆయన భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారుకుత్బుల్లాపూర్ నియోజకవర్గం, భగత్ సింగ్ నగర్కు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణ రెడ్డి అకాల మరణం చెందారు. ఆయన మరణవార్త తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు భగత్ సింగ్ నగర్లోని నారాయణ రెడ్డి నివాసానికి వెళ్లిన కొలన్ హన్మంత్ రెడ్డి, ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. పార్టీ బలోపేతానికి నారాయణ రెడ్డి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఆయన అకాల మరణం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం నారాయణ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. ఈ కష్టసమయంలో కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కొలన్ హన్మంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఆయన ఆత్మకు సద్గతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు భగత్ సింగ్ నగర్ కాలనీ నివాసితులు పాల్గొని నారాయణ రెడ్డికి నివాళులు అర్పించారు.

## ఏకలవ్య పాఠశాలల్లో లోపాలపై కలెక్టర్ అంకిత్ ఆగ్రహం

**మెనూ పాటించకపోతే చర్యలు తప్పవు**

**తాగునీరు, ఆరోగ్యం, డిజిటల్ విద్య, క్రీడలకు ప్రత్యేక ఆదేశాలు**

**కొత్తగూడెం జూలై 22 వినోద్ మీడియా టుడ**




జిల్లాలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై జిల్లా కలెక్టర్ అంకిత్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మౌలిక వసతుల లోపాలు నిర్ణీత మెనూ అమలు కాకపోవడం, ఆరోగ్య పరీక్షల్లో జాప్యం, తాగునీటి సమస్యలు, డిజిటల్ సదుపాయాల కొరత వంటి అంశాలపై అధికారులను నిలదీస్తూ వెంటనే పరిస్థితులు మెరుగుపర్చాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో టేకులపల్లి, ములకలపల్లి, దుమ్ముగూడెం, గండుగులపల్లి, గుండాల, చర్ల, పాల్వంచ ఏకలవ్య పాఠశాలల పనితీరును సమీక్షించిన కలెక్టర్, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అత్యాధునిక సౌకర్యాలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావు ఉండదని హెచ్చరించారు. క్షేత్రస్థాయి తనిఖీల్లో కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని వెల్లడించిన కలెక్టర్, ఇకపై ప్రతి పాఠశాలలో మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని, నాణ్యమైన పోషకాహారం అందించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే చపాతీ మేకింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య రక్షణకు సికిల్ సెల్, వార్షిక ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని, ప్రతి ఏకలవ్య పాఠశాలకు పార్ట్టైమ్ వైద్యుడిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అన్ని పాఠశాలల్లో ఆర్ఓ వాటర్ కూలర్లు ఏర్పాటు చేయాలని, దుమ్ముగూడెం, చర్ల పాఠశాలలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీటి కనెక్షన్ వెంటనే కల్పించాలని సూచించారు. డిజిటల్ విద్యకు ప్రాధాన్యత ఇస్తూ హైస్పీడ్ ఇంటర్నెట్, ఆధునిక కంప్యూటర్ ల్యాబ్లు, అవసరమైన కంప్యూటర్లు సమకూర్చాలని ఆదేశించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించేలా క్రీడా మైదానాల అభివృద్ధి, క్రమం తప్పకుండా పోటీల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సూచించారు గండుగులపల్లి ఏకలవ్య పాఠశాలలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, అదనపు భూమి కేటాయింపు అంశాలను వేగంగా పూర్తి చేయాలని ఐటీడీఏ అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో పరిశుభ్రత, పచ్చదనం, తల్లిదండ్రుల కోసం వేచి ఉండే షెడ్లు, అతిథి గృహాలు, విద్యుత్, భద్రతా చర్యలు, అంతర్గత రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు."గిరిజన విద్యార్థుల భవిష్యత్తుతో ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దు. ఏకలవ్య పాఠశాలలు ఆదర్శ విద్యాసంస్థలుగా నిలిచేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి. లోపాలు పునరావృతమైతే బాధ్యులపై చర్యలు తప్పవు" అని జిల్లా కలెక్టర్ అంకిత్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ ఆర్సీఓ అరుణకుమారి, ఏకలవ్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కను బ్రతికించాలి

**కోదాడ, జూలై 22 (మీడియా టుడే)-:**




కోదాడ పట్టణంలోని పి.ఎం. శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సుశీలాబాయి ఆధ్వర్యంలో బుధవారం మొక్కల నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల చేత పాఠశాల ఆవరణలో మామిడి పండ్ల మొక్కలు, పాఠశాల ముందు మరియు బయట పరిసర ప్రాంతాల్లో వివిధ రకాల పూల మొక్కలను నాటించారు. పాఠశాల పరిసరాలను పచ్చదనంతో నింపి, పరిశుభ్రమైన మరియు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు సుశీలాబాయి మాట్లాడుతూ, "మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రతి విద్యార్థిని కనీసం ఒక మొక్కను నాటి, దానిని పెంచి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలి" అని సూచించారు. విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు బాధ్యత వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొని పాఠశాల పరిసరాలను మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు సహకారం అందించారు.

మీడియా టుడే

గురువారం,జూలై 23, 2026

# ఆరోగ్యం మహాభాగ్యం - ప్రభుత్వ వైద్యమే ప్రజలకు మహా వరం

**తక్షణ స్పందన -- ఒక కుటుంబానికి అండగా నిలిచిన**

**బెక్కెం వేణుగోపాల్ రెడ్డి - వెల్టూరు గ్రామం,**



**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జులై 22**

చిన్నంబావి మండలం, అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన మేకల జ్యోతి భర్త వసంత్ కుమార్ తీవ్రమైన కిడ్నీ సంబంధిత వ్యాధితో చాలా కాలంగా బాధపడుతున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి చికిత్సకు అనుకూలంగా లేక తీవ్ర ఆందోళనలో ఉన్న సమయంలో మేకల జ్యోతి భర్త వసంత కుమార్ కుటుంబ సభ్యులు చిన్నంబావి మండల పరిధిలోని వెల్టూరు గ్రామానికి చెందిన బెక్కెం వేణుగోపాల్ రెడ్డిని సంప్రదించారు. తక్షణమే స్పందించి సమాచారం అందుకున్న వెంటనే బెక్కెం వేణుగోపాల్ రెడ్డి నిమ్స్ నెఫ్రాలజీ విభాగాధిపతితో నేరుగా మాట్లాడి రోగికి అత్యవసర వైద్య చికిత్స అందేలా చర్యలు చేపట్టారు. కేవలం సిఫారసుతో ఆగిపోకుండా, చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయంపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.3 లక్షల (ఎల్ ఓ సి) మంజూరు కు కిడ్నీ వ్యాధి చికిత్స అత్యంత ఖర్చుతో కూడుకున్నదని గుర్తించిన బెక్కెం వేణుగోపాల్ రెడ్డి వెంటనే ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి సంప్రదించారు. వారి చొరవతోముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్ ) ద్వారా రూ.3 లక్షల ఎల్ ఓ సి, మంజూరై, రోగికి చికిత్సకు మార్గం సుగమమైంది.ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు, ఒక నిరాశలో ఉన్న కుటుంబానికి కొత్త ఆశను, కొత్త జీవితాన్ని అందించిన మానవతా స్పందన. మేకల జ్యోతి భర్త వసంత కుమార్ వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రజా సమస్యలపై ప్రజా అవసరాలపై ఆపద్బాంధవుడుగా నిలుస్తున్న బెక్కెం వేణుగోపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వారి దృష్టికి వచ్చిన ఏ సమస్యనైనా ఎవరి సమస్యనైనా తన సమస్యగా భావించి తన భుజస్కందాలపై వేసుకొని సమస్య పరిష్కారం అయ్యేంతవరకు నిరంతరం కృషి చేస్తూ వారి సమస్యలను నెరవేరుస్తున్న ప్రజా నాయకుడు బేక్కెం వేణుగోపాల్ రెడ్డికి ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి వారి అవసరాలను నెరవేరుస్తూ వారికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల్లో మనలను పొందుతున్న బెక్కెం వేణుగోపాల్ రెడ్డి, కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రత్యామ్నాయ పంటలతోనే సాగుకు భరోసా

**ఎల్‌నినో ప్రభావంపై పెద్దమారూర్ రైతులకు అవగాహన**




**చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ జూలై 22:**

ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. చిన్నంబావి మండలం పెద్దమారూర్ గ్రామ రైతు వేదికలో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో రైతులకు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు విధానాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ బి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నందున రైతులు నీటిని పొదుపుగా వినియోగిస్తూ శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరించాలని సూచించారు. ఆయిల్‌పామ్, పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, కూరగాయలు వంటి తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకుంటే నష్టాలను తగ్గించుకోవచ్చని వివరించారు.రైతులు అడిగిన పలు వ్యవసాయ సంబంధిత సందేహాలకు అధికారులు శాస్త్రీయంగా సమాధానాలు ఇచ్చారు. పంటల ఎంపిక, సాగు నిర్వహణ, నీటి వినియోగం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పాటించాల్సిన మెళకువలపై విలువైన సూచనలు అందించారు.అవగాహన సదస్సు రైతులకు ఎంతో ఉపయోగపడిందని గ్రామ రైతులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ధర్మారెడ్డి, నరసింగరావు, సాయిబాబు, కిరణ్, శ్రీకాంత్, ఆటో నాగేష్, తిప్పలయ్య, తెలుగు మద్దిలేటి, మేకల మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిర్మల్ రెడ్డి

**మర్కుక్ జూలై 22 మీడియా టుడే**



మర్కుక్ మండలంలోని పాములపర్తి గ్రామనికి చెందిన రాజంగారి సత్తమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాములపర్తి తిర్మల్ రెడ్డి వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఆయన వెంట గ్రామ అధ్యక్షుడు క్రాంతి కుమార్,గ్రామ ఉపాధ్యక్షుడు మలేష్,లక్ష్మణ్,కిషన్,సుధాకర్ గౌడ్,నర్సింలు.మలయ్య నాగరాజు, పరుశరామ్ తదితరులు పాల్గొన్నారు

# భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను ప్రైవేటు కంపెనీలకు ఇవ్వొద్దు

**సీఐటీయు - జీవో నెం.12 వెంటనే రద్దు చేయాలని డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం**



**ములుగు జిల్లా మల్లంపల్లి జులై22(మీడియా టుడే)**

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు మళ్లించడాన్ని నిలిపివేయాలని, జీవో నంబర్ 12ను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ మమతకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికుల ప్రమాద మరణం, శాశ్వత/పాక్షిక అంగవైకల్యం, సహజ మరణం వంటి మూడు సంక్షేమ పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయాలని ప్రభుత్వం జీవో నంబర్ 12 జారీ చేసిందన్నారు. ఈ నిర్ణయంతో వెల్ఫేర్ బోర్డు నుంచి వందల కోట్ల రూపాయలు ప్రైవేటు సంస్థలకు బదిలీ అవుతున్నాయని ఆరోపించారు.అదేవిధంగా, సీఎస్సీ హెల్త్ టెస్టుల పేరుతో బోర్డు నిధులు భారీగా ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర భవన నిర్మాణ కార్మికుల చట్టం--1996, రాష్ట్ర వెల్ఫేర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా నిధులను వినియోగించడం సరికాదన్నారు. భవన నిర్మాణ కార్మికుల అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేసి, ఆ కమిటీ ఆమోదంతోనే నిధులను ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతులను పునరుద్ధరించకుండా, సంక్షేమ పథకాలను నేరుగా వెల్ఫేర్ బోర్డు ద్వారానే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు మంతుర్తి అశోక్, కృష్ణ, గణేష్, రమేష్, దేవేందర్, సాంబయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి

**- డిప్యూటీ సీఈవో,సిద్ధిపేట,మర్కుక్ మండల స్పెషల్ ఆఫీసర్ సంధ్య**

**-మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి రాము**

**మర్కూక్ జూలై 22(మీడియా టూ డే )**

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఈవో సిద్దిపేట,మర్కూక్ మండల స్పెషల్ ఆఫీసర్ సంధ్య,మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి రాము మర్కూక్ మండలంపాములపర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తుగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అధిక నీటి అవసరం ఉన్న వరి పంటకు బదులుగా పంట మార్పిడి విధానాన్ని అనుసరించి కూరగాయలు, నూనెగింజల (ఆయిల్ సీడ్) పంటలను సాగు చేయాలని సూచించారు.అలాగే ప్రతి రైతు తన పొలంలో నీటి కుంటలను నిర్మించుకొని,వర్షపు నీటిని నిల్వ చేసుకోవాలని,తద్వారా అవసరమైన సమయంలో పంటలకు జీవనాధార నీటిని అందించవచ్చని వివరించారు.వ్యవసాయ శాఖ అధికారులు సూచించే శాస్త్రీయ సాగు పద్ధతులను పాటిస్తూ,వాతావరణ హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనించి పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని రైతులకు సూచించారు.ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక,నీటి యాజమాన్యం,పంట మార్పిడి వంటి చర్యలు తీసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,ఉప



సర్పంచ్ జుట్టు సుధాకర్ పాలకవర్గ సభ్యులు చిన్నబోయిన మల్లేశ్,మ్యాకల శ్రీనివాస్,దండు కరుణాకర్,చెక్కల వరలక్ష్మి స్వామి,మంగి కిషన్,తాడూరి నవనీత లక్ష్మణ్ గౌడ్,కార్యదర్శి నరేందర్,అంగన్వాడీ టీచర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జీరో యాక్సిడెంట్ జోన్‌గా మెదక్.. రహదారి భద్రతపై కలెక్టర్ ప్రతిమా సింగ్ ఫోకస్

**పాఠశాలల వద్ద స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు తప్పనిసరి్న జాతీయ రహదారులపై ప్రత్యేక భద్రతా చర్యలు్న నేషనల్ హైవే టాస్క్ ఫోర్స్ ఏర్పాటు**




**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 22:**

మెదక్ జిల్లాను జీరో యాక్సిడెంట్ జోన్‌గా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, ఆర్‌అండ్‌బీ, పోలీసు, నేషనల్ హైవేస్ అధికారులతో కలిసి రహదారి భద్రతపై సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల ప్రాణ రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాలని, ప్రమాదాలకు గురయ్యే బ్లాక్‌స్పాట్లను గుర్తించి తక్షణమే భద్రతా చర్యలు అమలు చేయాలని సూచించారు.జాతీయ రహదారులపై అక్రమ పార్కింగ్, అనధికార నిర్మాణాలు, ఫ్లెక్సీల ఏర్పాటుపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెట్రోల్ బంకులు, వాణిజ్య సంస్థలకు అనుమతులు జారీ చేసే సమయంలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రహదారి భద్రత పర్యవేక్షణ కోసం నేషనల్ హైవే టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, జిల్లాలోని అన్ని పాఠశాలల సమీపంలో ×=జ నిబంధనల ప్రకారం వేగ నియంత్రికలు, ప్రమాద హెచ్చరిక బోర్డులు, ఇతర రహదారి భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వడియారం, రామాయంపేట జంక్షన్ ప్రాంతాల్లో రహదారి భద్రతను మరింత బలోపేతం చేయాలని, సీసీ కెమెరాలు, స్ట్రీట్ లైట్లు, బారికేడ్లు, రేడియం స్టిక్కర్లు, రంబుల్ స్ట్రిప్స్, పేవ్‌మెంట్ మార్కింగ్స్ వంటి సదుపాయాలను మెరుగుపరచాలని సూచించారు. వర్షాకాలంలో నీటి నిల్వలు, పాదచారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు.ఎన్‌హెచ్-163పై చేపట్టిన సంయుక్త తనిఖీల్లో గుర్తించిన ప్రాంతాల్లో రహదారి భద్రతా పనులు వేగంగా కొనసాగుతున్నాయని అధికారులు సమావేశంలో వివరించారు. ఈ చర్యలతో జాతీయ రహదారిపై ప్రయాణించే ప్రజలకు మరింత సురక్షితమైన వాతావరణం కల్పించగలమని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, ఇన్‌చార్జి ఆర్‌అండ్‌బీ ఈఈ శంకర్, నేషనల్ హైవేస్ అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

**కలెక్టర్ ప్రతిమా సింగ్- గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు**

**నిర్వహించాల్సి్న పాఠశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేయాల్సి్న**

**అక్రమ రవాణాపై కఠిన చర్యలు- :ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**

**మెదక్, జిల్లా మీడియా టుడే జూలై 22:.**

మెదక్ జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్‌తో కలిసి ఎక్సైజ్, పోలీసు, వైద్య శాఖ అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలన్నింటిలో యాంటీ డ్రగ్ కమిటీలు మరియు రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో పాన్ షాపులు, గుట్కా, పొగాకు ఉత్పత్తుల విక్రయాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పోలీస్, రెవెన్యూ, వైద్య శాఖలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి మత్తు పదార్థాలు, పొగాకు ఉత్పత్తుల అక్రమ విక్రయాలను అరికట్టాలని తెలిపారు. యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా జువూరూ చట్టం కింద విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం సమాజానికి తీవ్ర ముప్పుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు.జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మత్తు పదార్థాల నివారణపై నిరంతరం అవగాహన



కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలపై కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డా. గణేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్‌తో పాటు ఎక్సైజ్, పోలీసు, వైద్య శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కోదాడలో మాంగళ్య షాపింగ్ మాల్ 33వ శాఖ గొప్ప ప్రారంభం




**కోదాడ, జూలై 22 (మీడియా టుడే)-:**

2012లో తెలంగాణ రాష్ట్రం వరంగల్‌లో ప్రారంభమైన మాంగళ్య షాపింగ్ మాల్, వస్త్ర వ్యాపార రంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తూ వేగంగా విస్తరిస్తోంది. నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందిస్తూ ప్రజల ఆదరణను పొందిన మాంగళ్య, ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో తన ఉనికిని చాటింది.ఈ క్రమంలో కోదాడ లో 33 శాఖను గొప్పగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటి ఆషికా రంగనాథ్ ముఖ్య అతిథిగా హాజరై, దీప ప్రజ్వలన చేసి మాల్‌ను ప్రారంభించారు. అనంతరం మాల్‌లోని వివిధ విభాగాలను సందర్శించి, అభిమానులతో సంతోషంగా మమేకమయ్యారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చి ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు.రిబ్బన్ కటింగ్ అనంతరం నటి ఆషికా రంగనాథ్ మాట్లాడుతూ,కోదాడ ప్రజలు మాంగళ్య షాపింగ్ మాల్‌కు మంచి ఆదరణ అందిస్తారని నమ్మకం ఉంది. వారి ఆశీర్వాదాలతో ఈ మాల్ మరింత విజయవంతమవుతుంది" అని అన్నారు.కార్యక్రమంలో శాసన సభ్యురాలు నాలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కుసుమ వెంకట రత్నం బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నరు మాంగళ్య షాపింగ్ మాల్ డైరెక్టర్లు కాసం నమశివాయ, కాసం మల్లికార్జున, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ:"ప్రతి వర్గానికి, ప్రతి సందర్భానికి అనువైన నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించడమే మా విజయ రహస్యం" అని తెలిపారు.

"మా స్వంత హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఆధునిక మార్కెట్ ట్రెండ్స్‌కు అనుగుణంగా డిజైన్ చేసి, వస్త్ర వ్యాపారంలో ముందంజలో కొనసాగుతున్నాం" అని పేర్కొన్నారు.మాంగళ్య షాపింగ్ మాల్‌లో మహిళలు, పురుషులు, యువత, పిల్లల కోసం తాజా ఫ్యాషన్ కలెక్షన్స్, అలాగే వివాహాలు, శుభకార్యాలకు ప్రత్యేకమైన భారీ వెడ్డింగ్ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ మాల్ ప్రారంభంతో కోదాడ ప్రజలు ఇకపై పెళ్లి షాపింగ్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ ప్రాంతంలోనే నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు కొనుగోలు చేయవచ్చు.రూ.99 నుంచి ప్రారంభమై రూ.1 లక్ష వరకు ధరల శ్రేణిలో వస్త్రాలు అందుబాటులో ఉండటంతో పాటు, మాంగళ్య ఒక సంపూర్ణ ఫ్యామిలీ షాపింగ్ మాల్ గా ప్రత్యేక గుర్తింపు పొందింది.ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లో విజయవంతంగా కొనసాగుతున్న మాంగళ్య షాపింగ్ మాల్, రాబోయే రోజుల్లో ఈ మూడు రాష్ట్రాల్లోనే 10 కొత్త ప్రాజెక్టులు ప్రారంభించనుండగా, భవిష్యత్తులో తమిళనాడు రాష్ట్రానికి కూడా విస్తరించనున్నట్లు డైరెక్టర్లు తెలిపారు.దేశవ్యాప్తంగా వినియోగదారుల విశ్వాసాన్ని పొందిన మాంగళ్య షాపింగ్ మాల్, పాన్ ఇండియా స్థాయిలో నంబర్ వన్ షాపింగ్ మాల్‌గా నిలుస్తోంది.కోదాడ ప్రజలు తమ తమ శుభ కార్యక్రమం ఏది ఉన్న ఒకసారి మాంగళ్య షాపింగ్ మాల్ కు సకుటుంబ సపరివారంగా విచ్చేసి ఒక నూతన షాపింగ్ ఒరవడి సృష్టించాలని డైరెక్టర్స్ కోరారు

## 108 అంబులెన్స్ లో గర్భిణీ మహిళ సుఖ ప్రసవం

**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జులై 22**




కొల్లాపూర్ మండల పరిధిలోని సోమశిల గ్రామానికి చెందిన అనూష (23) అనే గర్భిణీ మహిళకు అర్ధరాత్రి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. ఈ సమాచారం అందిన వెంటనే 108 సిబ్బంది సోమశిల గ్రామానికి చేరుకొని అనూషను ఆసుపత్రికి తీసుకెళ్లే క్రమంలో మార్గమధ్యలో పురిటి నొప్పులు రావడం జరిగింది. పురిటి నొప్పులు అధికమవడంతో 108 అంబులెన్స్ మెడికల్ టెక్నీషియన్ నరేందర్ అంబులెన్సును మార్గమధ్యలో ఆపి నార్మల్ డెలివరీ చేశాడు. అనూష పండంటి మగ బిడ్డ జన్మించాడు. తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉండడంతో వారిని కొల్లాపూర్ మాత శిశు సంక్షేమ ఆస్పత్రిలో అడ్మిట్ చేయడం జరిగింది. ఆపద సమయంలో ఆదుకున్న అంబులెన్స్ సిబ్బందిని మెడికల్ టెక్నీషియన్ నరేందర్ పైలెట్ రాఘవేంద్ర ఆశా వర్కర్ చిన్న లక్ష్మమ్మను అనూష కుటుంబ సభ్యులు అభినందించారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్ మరియు వనపర్తి జిల్లా మేనేజర్ రత్నమయ్య అంబులెన్స్ సిబ్బందిని అభినందించడం జరిగింది

## రాష్ట్రంలోనే తొలి స్థానంలో కల్హేర్ ఎస్ఐఆర్ ప్రక్రియ 100 శాతం పూర్తి

### బీఎల్‌వోలు, ఐకేపీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ప్రజల సహకారంతో లక్ష్యం సాధించాం: తహసీల్దార్ శివ శ్రీనివాస్

**నారాయణఖేడ్ ,కల్హేర్, జూలై 22:**



భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)–2025 కార్యక్రమంలో భాగంగా కల్హేర్ మండలంలో చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను 100 శాతం విజయవంతంగా పూర్తి చేసినట్లు తహసీల్దార్ శివ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 2002, 2025 ఓటర్ల వివరాల అనుసంధానం, ప్రతి ఇంటికి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేయడం, వాటిని తిరిగి వివరాలతో సేకరించడం, ఓటర్ల వివరాలను ధృవీకరించడం వంటి ప్రక్రియలను మండలంలో పూర్తిచేసినట్లు తెలిపారు. చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, తెలంగాణ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణకు గడువు జూలై 10, 2026గా నిర్ణయించినప్పటికీ, ఆ గడువుకు ముందుగానే 100 శాతం లక్ష్యాన్ని పూర్తిచేసిన రాష్ట్రంలోని తొలి మండలంగా కల్హేర్ నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ విజయానికి నారాయణఖేడ్ సబ్‌కలెక్టర్ ఉమాహారతి, ఐఏఎస్ మార్గదర్శకత్వం, సమర్థవంతమైన ప్రణాళిక ఎంతో దోహదపడిందని ఆయన అన్నారు. అలాగే కృషి చేసిన బీఎల్‌వోలు, ఐకేపీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు, ప్రజలకు హృదయపూర్వక అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

## సంగారెడ్డి జిల్లా:నారాయణఖేడ్ పట్టణంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా స్థాయి విస్తృత సమావేశం




సంగారెడ్డి జిల్లా:నారాయణఖేడ్ పట్టణంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా స్థాయి విస్తృత సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కమ్యూనిస్టు పార్టీలకు చెందిన సుమారు 60 మంది కార్యకర్తలు ఎస్. చిరంజీవి ఆధ్వర్యంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఆ×ఖీది) పార్టీలో చేరారు. వారికి పార్టీ రాష్ట్ర నాయకులు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అదే కార్యక్రమంలో ఎస్. చిరంజీవిని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కన్వీనర్‌గా నియమిస్తూ పార్టీ నాయకత్వం బాధ్యతలు అప్పగించింది. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోజి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బి. రాములు యాదవ్ పాల్గొని పార్టీ బలోపేతంతో పాటు పలు ప్రజా సమస్యలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోజి రెడ్డి మాట్లాడుతూ,తెలంగాణలో పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మరింత బలోపేతం చేయాలని,ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు .అనంతరం రాష్ట్ర కార్యదర్శి బి.రాములు యాదవ్ మాట్లాడుతూ,చీజుజు పేపర్ లీక్ ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల ఆశించిన స్థాయిలో పాలన అందించడం లేదని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని,సంక్షేమం,అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ఎస్. చిరంజీవి లక్ష్మణ్ మోచప్ప గణేష్ సోయల్ శోభ పండరి పాటు పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బొలెరో వాహనం నుంచి గ్రానైట్ బండలు దింపుతుండగా ప్రమాదం

### - ముగ్గురు కూలీలకు తీవ్ర గాయాలు

### సమయానికి స్పందించిన 108.. ముగ్గురు కూలీల ప్రాణాలు కాపాడిన అంబులెన్స్ సిబ్బంది పైలట్ నాగరాజు, ఈ ఎం టి ప్రవీణ్

**మీడియా టుడే నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 22**



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చిన్న కోర్పోలు గ్రామ పరిధిలో బొలెరో వాహనం నుంచి గ్రానైట్ బండలు దింపుతున్న సమయంలో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో చెన్నారావుపేట మండలం రామన్నకుంట తండాకు చెందిన ముగ్గురు కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో ఇస్లావత్ మోహన్పై గ్రానైట్ బండ పడటంతో అతని కాలు విరిగింది. అలాగే రామచంద్రు, భాస్కర్లకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే 108 అత్యవసర అంబులెన్స్ సేవలకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న 108 అంబులెన్స్ పైలెట్ వైనాల నాగరాజు, ఈఎంటీ ప్రవీణ్ క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి, అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు ఘటనపై విచారణ చేపట్టినట్లు సమాచారం.

# కీసర డివిజన్ బిజెపి కార్యవర్గ సమావేశం

### ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్




**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర జూలై 22**

కీసర డివిజన్ మొదటి కార్యవర్గ సమావేశం బుధవారం డివిజన్ అధ్యక్షులు కోల బాలరాజు యాదవ్ అధ్యక్షతన పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ విచ్చేసి నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే రోజులలో బిజెపి పార్టీ కీసర డివిజన్ జిల్లాలో శక్తివంతమైన రాజకీయ పార్టీగా ఎదుగుతుందని ఆయన తెలిపారు. సర్ కార్యక్రమంలో కార్యకర్తలు నిర్విరామంగా పనిచేయాలని సూచించారు. పట్లోల విక్రం రెడ్డి మాట్లాడుతూగత రెండు ప్రభుత్వాల పరిపాలన చూసి విరక్తి చెందిన తెలంగాణ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని, కీసర డివిజన్లో తొందర్లో టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి వలసలు ఉంటాయని తెలియజేశారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లాల తిరుమల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బోడ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ కీసర డివిజన్లోని స్థానిక సమస్యలపై రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మెడలు వంచి పనులు చేయిస్తామని, డివిజన్లోని అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సిసి రోడ్లు, స్మశాన వాటికలు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామని తెలియజేశారు. కీసర డివిజన్ తరఫున మాజీ వార్డ్ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలకు అధ్యక్షుడు కోల బాలరాజు ముఖ్య అతిథులచే సన్మానం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రాగుల అశోక్ ముదిరాజ్, కీసర డివిజన్ ఇంచార్జ్ గౌరారం జగన్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మెట్టు కృష్ణ యాదవ్, దొబ్బల శ్రీశైలం, కొలుకురి నాగేష్, మాజీ మండల అధ్యక్షుడు దేశం మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కొలిచెలిమి కృష్ణ, నల్ల వెంకటరెడ్డి, నాగరాజు ముదిరాజ్, జిల్లా నాయకులు ఏలూరు సత్యనారాయణ, కోల అశోక్ యాదవ్, చీర సురేష్, ఊట్కూరు పవన్ గౌడ్, గోసుల శ్రీనివాస్, కోల మహేందర్ యాదవ్, ఎల్ఐసి సత్యం, తోకటి దుర్గేష్, పొట్ట ఆంజనేయులు, రామిడి భూపాల్ రెడ్డి, జంగయ్య, లక్ష్మీనారాయణ, శాలిని, ఉమా రెడ్డి, మల్లేష్, రమేష్ గౌడ్, మధు వివిధ గ్రామాల సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

### రాహుల్ గాంధీ అరెస్టును ఖండించిన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 22**

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు సిరిసిల్ల పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శాంతియుతంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఢిల్లీలో ప్రధాని నివాసం ముందు శాంతియుతంగా నిరసన తెలిపిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్, గ్రంథాలయం చైర్మన్ సత్యనారయణ గౌడ్, నియోజకవర్గం కో ఆర్డినేటర్ విచ్చేశారు. అది శ్రీనివాస్ మాట్లాడుతూ.. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలు, పేపర్ లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వ అసమర్థత కారణంగానే పేపర్ లీకేజీలు జరిగాయని, దీంతో లక్షలాది మంది యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని విమర్శించారు. రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన చర్య అని,ముక్కు నుండి రక్తం కారుతున్న పోలీసులు ఏడ్చుకుంటూ పోయారని శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు, యువతపై పోలీసులతో బలప్రయోగం చేయించడం బీజేపీ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. యువతపై లాఠీ ఛార్జ్ చేసిన బీజేపీ ప్రభుత్వన్ని గద్దె దింపే రోజులు దగ్గరపడ్డాయాని హేచ్చరించారు. శాంతియుతంగా సాగుతున్న నిరసనను ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసేలా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. వెంటనే కేంద్ర మంత్రి దర్మేంద్ర ప్రధన్ ని తక్షణమే రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, మండల అధ్యక్షులు, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి: మిట్టమీది బాలరాజ్



**మహబూబ్‌నగర్ మీడియా టుడే ప్రతినిధి: 6వ**

డివిజన్ ఏనుగొండ వార్డ్ కార్యాలయంలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని మిట్టమీది బాలరాజ్, బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ)తో సమావేశమై ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై చర్చించారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి పూర్తి చేయాలని బీఎల్ఓను ఆయన కోరారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ వివరాలను సరిచేసుకోవాలని మిట్టమీది బాలరాజ్ విజ్ఞప్తి చేశారు.

## గొత్తికోయగూడెంలో వైద్య శిబిరం.

### కొండాయి వైద్య అధికారిడా. హెచ్.ప్రణీత్ కుమార్ ఆధ్వర్యంలో



కొండాయిలో గొత్తికొయగూడెం వైద్య శిబిరం మరియు హౌస్ టూ హౌస్ ఫీవర్ సర్వే చేయడం జరిగింది. ఇందులో భాగంగా హెల్త్ క్యాంపు మరియు ఇంటి ఇంటికి తిరిగి ఫీవర్ సర్వే చేయడం జరిగింది. 52 మందికి మందులు ఇవ్వడం జరిగింది, ఇశీదులో భాగంగా ముగ్గురికి మలేరియా పరీక్షలు చేయగా ఈ పరీక్షలో నెగెటివ్ రిపోర్ట్ వచ్చింది, అలాగే గర్భిణీలను పరీక్షించి వారికి కూడా తగిన మందులు పంపిణీ చేయడం జరిగింది, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోమని అలాగే వేడి చేసిన నీరు కాచి త్రాగమని సుచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమశీలో హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ రావు,ఎఎన్ఎమ్ సమ్మక్క,ఆశలు లక్ష్మి పాల్గొన్నారు.

## భూముల రీ సర్వే కచ్చితత్వంతో చేయాలి

### వివరాలు పక్కాగా నమోదు చేయాలి- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### భూ భారతి కింద భూముల రీ సర్వే పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్: మీడియా టుడే, జూలై 22**

: భూ భారతి కింద భూముల రీ సర్వే కచ్చితత్వంతో చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరిలో భూ భారతి కింద రోవర్ యంత్రంతో భూముల రీ సర్వే పనులు కొనసాగుతుండగా, బుధవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే యంత్రంతో వివరాలు ఎలా తీసుకుంటారో పరిశీలించి.. అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో భూ భారతి కింద భూముల రీ సర్వే పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో సర్వే పై రైతులకు ముందుగా సమాచారం అందించాలని సూచించారు. భూముల వివరాలను పూర్తి కచ్చితత్వంతో నమోదు చేయాలని స్పష్టం చేశారు. రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శి ఇతర అధికారులు సమన్వయంతో పనులు గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, ఏడీ సర్వే శ్రీనివాస్, తహసీల్దార్ జయంత్ అధికారులు సిబ్బంది ఉన్నారు.

## పరిసరాలు శుభ్రంగా ఉంచుకుందాం.. రోగాలను తరిమికొడదాం

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకాష్, వైస్ చైర్‌పర్సన్ ఎండి అహ్మద్



**కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 22( మీడియా టుడే):**

ఆసిఫాబాద్ మున్సిపల్ :పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని వ్యాధులను తరిమికొట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకాష్, వైస్ చైర్‌పర్సన్ ఎండి అహ్మద్ పిలుపునిచ్చారు. ఆసిఫాబాద్ పట్టణంలోని దస్నాపూర్ వార్డులో బుధవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులను చేపట్టారు. ఈ సందర్భంగా వారు వార్డులో విస్తృతంగా పర్యటించి పారిశుద్ధ్య పనులను స్వయంగా పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ వర్షాకాలం, ఇతర సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్తగా పట్టణంలో పారిశుద్ధ్య పనులను వేగవంతం చేసినట్లు తెలిపారు. డ్రెయిన్లలో చెత్తాచెదారం నిలిచిపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, క్రమం తప్పకుండా బ్లీచింగ్ పౌడర్ పిచికారీతో పాటు దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో, రోడ్లపై వేయకుండా మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకే అందజేయాలని వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆసిఫాబాద్‌ను పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన పట్టణంగా తీర్చిదిద్దడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీకి మద్దతు తెలిపిన సేవాదళ్ నాయకులు పిట్టల బాలరాజ్

### శ్రీ జయరామ్ ఆశ్రమంలో నిర్బంధం

**మీడియా టుడే, జూలై22/ఆలేరు ఆర్సీ:**



దేశ రాజధాని న్యూఢిల్లీలో నీట్ పేపర్ లికేజీ అంశంపై ఢిల్లీలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో పార్లమెంటు ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ కరిగే,డీకే శివకుమార్ సీఎం,ఎంపీ ప్రియాంక గాంధీలను అక్రమ అరెస్టులను తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు తీవ్రంగా ఖండించారు. నిరసనగా ఢిల్లీలో చేపట్టిన ధర్నా కార్యక్రమానికి రాహుల్ గాంధీకి శ్రీ జయరాం ఆశ్రమం చౌక్ నుండి కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీకి మద్దతుగా వెళుతున్న క్రమంలో నిర్బంధముతో ఢిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాలను ఆపలేరని నీట్ పేపర్ కు కారణమైన విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ నాయకత్వంలో ఢిల్లీకి బయలుదేరడం జరిగింది. రాష్ట్ర మహిళా సేవాదళ్ అధ్యక్షురాలు సంగీత,జనగాం జిల్లా రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రెటరీ సుంకర శ్రీనివాస్ రెడ్డి, ఆదినారాయణ, సత్యనారాయణ,కిషన్, శ్యామల రవీందర్,దరిపల్లి ప్రవీణ్,గుమ్మడవెల్లి రమేష్, అంకం రాజేష్,డాకూర్ ప్రకాష్, భువనగిరి పట్టణ అధ్యక్షులు, తదితరులు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.

# ఆర్టీసీ.. ఇదేం సమయపాలన?

**ఆ గంటల తరబడి రావు.. వస్తే వరుసగా నాలుగొస్తాయి! - జగిత్యాల--ధర్మారం రూట్‌లో ప్రయాణికుల పడిగాపులు**

**ఇబ్బందుల్లో విద్యార్థులు, ఉద్యోగులు, రోగులు - పట్టించుకోని అధికారులు.. క్షేత్రస్థాయిలో నరకం!**





**జగిత్యాల మీడియా టుడే - జూలై 22**

ఒకవైపు "ప్రజల రవాణా వ్యవస్థే మన ఆర్టీసీ" అంటూ పెద్ద ఎత్తున ప్రచారాలు చేస్తున్న అధికారులు, క్షేత్రస్థాయిలో ప్రయాణికులు పడుతున్న అడుగడుగునా నరకాన్ని మాత్రం పట్టించుకోవడం లేదు. జగిత్యాల--ధర్మారం ప్రధాన రూట్‌లో ఆర్టీసీ సమయపాలన పూర్తిగా గాడి తప్పడంతో నిత్యం వేలాది మంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

**ఒకేసారి రావడమేంటో.. గంటల తరబడి ఆపడమేంటో!**

గతంలో ఈ రూట్‌లో ప్రతి 20 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉండేది. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి పూర్తిగా తలకిందులైంది. బస్సు కోసం బస్టాండ్లలో గంటల తరబడి వేచి చూసినా ఒక్క సర్వీసు కూడా కనిపించదు. తీరా వేచిచూసి విసిగిపోయిన తర్వాత.. ఒకేసారి రెండు, మూడు బస్సులు వరుసగా రేసు గుర్రాల్లా వస్తాయి. బస్సుల రాకపోకలలో కనీస సమన్వయం లేకపోవడంతో ప్రయాణికుల నుంచి తీవ్రమైన ఆగ్రహం వ్యక్తమవుతోంది.

**అందరికీ అప్పనంగా నష్టమే!**

సమయానికి బస్సులు రాకపోవడం వల్ల అన్ని వర్గాల ప్రజలూ నానా అవస్థలు పడుతున్నారు:విద్యార్థులు ఓ ఉద్యోగులు: సమయానికి బస్సులు లేక స్కూళ్లు, కాలేజీలు, ఆఫీసులకు ఆలస్యంగా చేరుకుని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.?రైతులు ఓ వ్యాపారులు: సమయానికి మార్కెట్లకు, విధులకు వెళ్లలేక వ్యాపారాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.? అత్యవసర బాధితులు: ఆసుపత్రులకు వెళ్లాల్సిన రోగులు, వృద్ధులు, మహిళలకు ఈ రాకపోకల ఆలస్యం శాపంగా మారింది.ప్రతిరోజూ బస్సు కోసం గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ఒకేసారి రెండు, మూడు బస్సులు వచ్చినా ఏం లాభం? అధికారులు ఇప్పటికైనా నిద్రమత్తు వదిలి, బస్సు వేళలను సరిచేయాలి." ఒక నిత్య ప్రయాణికుడి ఆవేదన?ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఏవి? ఇకనైనా అధికారుల్లో చలనం వస్తుందా??ఈ రూట్‌లో ప్రయాణికుల రద్దీ చాలా ఎక్కువగా ఉంటుంది. ఆర్టీసీకి భారీగా ఆదాయం తెచ్చిపెట్టే మార్గాల్లో ఇదీ ఒకటి. ప్రస్తుతం ఈ మార్గంలో ఎక్కువగా 'పల్లె వెలుగు' బస్సులు మాత్రమే నడుస్తుండటంతో, ప్రయాణ సమయం గంటల కొద్దీ పెరుగుతోందని నిత్య ప్రయాణికులు వాపోతున్నారు. వేగంగా వెళ్లేందుకు కొన్ని ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసులను కూడా ఈ రూట్‌లో పునరుద్ధరిస్తే లేదా కొత్తగా ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరుతున్నారు.?అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వంతో పాటు ఆర్టీసీ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి. జగిత్యాల--ధర్మారం రూట్‌లో బస్సు సర్వీసులను శాస్త్రీయంగా పునర్వ్యవస్థీకరించి, నిర్ణీత వ్యవధిలో నడిచేలా చర్యలు తీసుకోవాలి. అదనపు సర్వీసులతో పాటు ఎక్స్‌ప్రెస్ బస్సులను అందుబాటులోకి తెచ్చి, ప్రయాణికుల కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మన జాతీయ జెండా - దేశ స్వతంత్ర పోరాటానికి ప్రతీక

**తెలుగువాళ్లంతా గర్వపడే రోజు -పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉషారాణి**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 22 మీడియా టుడే**

సెయింట్ జూడ్స్ ప్రైమరీ పాఠశాల లో బుధవారం నాడు జాతీయ పతాక దినోత్సవాన్ని పాఠశాల కరస్పాండెంట్ జసింత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జూలై 22 జాతీయ పతాకాన్ని గురించి పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు జాతీయ పతాక గౌరవాన్ని గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉషారాణి వివరించారు. జాతీయ పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉషారాణి మాట్లాడుతూ జూలై 22 భారత జాతీయ పతాకాన్ని రాజ్యాంగ సభ అధికారికంగా ఆమోదించిన చారిత్రక రోజు గురించి విద్యార్థులకు తెలియజేశారు. త్రివర్ణ పతాకం వెనుక చరిత్ర పింగళి వెంకయ్య కృషి మూడు రంగులు మరియు అశోక చక్రం ప్రాధాన్యాన్ని గుర్తుచేస్తూ దేశభక్తిని చాటే ప్రత్యేక దినంగా ఈరోజు నిలిచిందని విద్యార్థులకు తెలియజేశారు. దేశ స్వాతంత్ర పోరాటానికి ప్రతీకగా నిలిచిన తివర్ణ పథకం వెనుక ఉన్న చరిత్ర, త్యాగాలు, దేశభక్తి భావాన్ని ప్రతి భారతీయుడికి గుర్తు చేయడం ఈరోజు ప్రధాన ఉద్దేశం అన్నారు. స్వతంత్రం ప్రకటించబడటానికి కొన్ని వారాల ముందు తీసుకున్న ఈ కీలక నిర్ణయం భారత చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. ఆ తర్వాత 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్రం లభించిన సందర్భంగా త్రివర్ణ పతాకం తొలిసారి స్వతంత్ర భారతదేశ జాతీయ జెండాగా ఎగురవేయబడింది అన్నారు. భారత జాతీయ పతాక రూపకల్పనను స్వాతంత్ర సమరయోధుడు పింగళి వెంకయ్య రూపొందించారని విద్యార్థులకు తెలియజేశారు. ఒక తెలుగు వ్యక్తి దేశానికి జాతీయ జెండా అందించడం నిజంగా తెలుగు వారందరికీ గర్వ కారణమని విద్యార్థులకు తెలిపారు. భారతీయులుగా మనమంతా ఎప్పుడు గర్వపడుతూనే ఉంటామని విద్యార్థులకు వివరించారు. జాతీయ పతాకం పై భాగంలో కాషాయం,మధ్యలో తెలుపు, కింది భాగంలో ఆకుపచ్చ రంగులతో కూడిన ఈ పథకం మధ్యలో నీలిరంగు అశోక చక్రం ఉంటుందని ఈ చక్రంలో 24 ఆకులు ( స్పోక్స్) ఉంటాయని విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. జూలై 22 కేవలం ఒక తేదీ మాత్రమే కాదు భారతదేశ ఐక్యత,



సమైక్యత, స్వతంత్ర పోరాట స్ఫూర్తిని గుర్తుచేసే చారిత్రక రోజని విద్యార్థులకు తెలియజేశారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, జాతీయ పతాక గౌరవాన్ని కాపాడడం ప్రతి భారతీయుడి బాధ్యత అనే సందేశాన్ని పాఠశాల విద్యార్థులకు తెలియజేశారు. జాతీయ పతాక దినోత్సవ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శాతవాహన కంప్యూటర్ సైన్స్ విభాగంలో కార్యశాల

**-కోడింగ్ సాఫ్ట్వేర్ తో అద్భుతాలు సృష్టించవచ్చు -ఆచార్య ఉమేష్ కుమార్.**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 22 :**

కరీంనగర్ స్థానిక శాతవాహన విశ్వవిద్యాలయంలో సైన్స్ కళాశాలలోకంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో 'కోడ్‌క్రాఫ్ట్ పైథాన్' (జశీనవఎతీఝట ్రావ్‌ప్ర్షశీఅ) అంశంపై ఒకరోజు వర్క్‌షాప్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాకాంత్ అధ్యక్షతన నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రస్తుత సాఫ్ట్వేర్ ప్రపంచంలో కోడింగ్ ఆదారిత ఆప్ లను తయారు చేయడం మరియు వాటిని అభివృద్ధి పరచే కోర్సులకు ఉన్నతమైన డిమాండ్ ఉన్నదని ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ఆధునిక ప్రపంచానికి సరిపోయే విధంగా తయారు చేసుకోవచ్చన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్ విశిష్ట అతిథులుగా విచ్చేసి నేటి సాంకేతిక ప్రపంచంలో కోడింగ్ నైపుణ్యాల ప్రాముఖ్యతను తెలుసుకొని వాటిని నేర్చుకొని విద్యార్థులు అత్యుత్తమ అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.ప్రముఖ రిసోర్స్ పర్సన్‌గా కేయూ కంప్యూటర్ సైన్స్ అసోసియేట్ ప్రొఫెసర్, ఈసీ మెంబర్ డాక్టర్ బి. రమా రెడ్డి హాజరై, పైథాన్ ప్రోగ్రామింగ్ భాషలోని మెలకువలు, ఆధునిక అప్లికేషన్లపై విద్యార్థులకు సమగ్ర అవగాహన తెలియజేస్తూ విద్యార్థులు ప్రాక్టికల్ నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి ఇలాంటి వర్క్‌షాప్‌లు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ వర్క్‌షాప్‌నకు డా. ఎం. అర్జున్ గౌడ్ కన్వీనర్‌గా వ్యవహరించగా, కో-కన్వీనర్లుగా జి. నర్సింహాచారి, జి. జయంతి, ఎ.




శ్రీనివాస్, కె. సారిక, ఎ. ఆలన లు కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ విద్యార్థులు, సైన్స్ కళాశాల విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు

# ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల డ్రపౌట్ లేకుండా చూడాలి


**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**




**నిర్మల్ కలెక్టరేట్ జూలై 22, 2026 (మీడియా టుడే)**

ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల డ్రాపౌట్ లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విద్యాశాఖపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న బోధన, సౌకర్యాలు, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజూ తప్పనిసరిగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదు చేయాలని చెప్పారు. ఉపాధ్యాయుల హాజరు రోజూ 90 శాతానికి తగ్గకుండా ఉండాలని పేర్కొన్నారు. నూతన విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ మిగిలి ఉంటే పూర్తి చేయాలని ఆదేశించారు. బడికి తరచూ రాని, దీర్ఘకాలికంగా హాజరుకాని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారు తరగతులకు వచ్చే విధంగా చొరవ చూపాలని అన్నారు. విద్యార్థుల అపార్ ఐడి నమోదు పూర్తి చేయాలని చెప్పారు. అపార్ ఐడి నమోదులో సాంకేతిక ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పిల్లలకి ఎవరికైనా ఆధార్ కార్డ్ లేనట్లయితే, వారు ఆధార్ కార్డు పొందేలా కృషి చేయాలన్నారు. పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో పిల్లల సంఖ్య మరింత పెంచేలా చూడాలన్నారు. అధునాతన బోధనా పద్ధతులు, బృంద చర్చలు, విద్యార్థులు - ఉపాధ్యాయుల ముఖాముఖి, నిరంతర ప్రోత్సాహం వంటి అంశాల ద్వారా చదువులో వెనుకబడిన పిల్లల ప్రగతికి పాటుపడాలన్నారు. ఎప్పటికప్పుడు పోషకులతో సమావేశాలు నిర్వహిస్తూ, అన్ని విషయాలు చర్చించాలన్నారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ హెచ్ఎం లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నాగలిగిద్ద మండలం వివిధ గ్రామాలలో గడ్డి మందులు కొట్టించాలి



వర్షాకాలం గడ్డి పిచ్చి ముక్కలు లేవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు

నాలుగిద్ద మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గడ్డి మందు కొట్టించాలని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గణపతి ఎంపిడిఓ గారికి వినపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా సహకారదర్శి గణపతి మాట్లాడుతూ వర్షాకాలం కావున గడ్డి పిచ్చి మొక్కలు గ్రామాలలో విపరీతంగా పెరగడంతో గల్లీలలో రాత్రి సమయంలో విషపురుగులు తిరగడంతో ప్రజలకు హాని ఉంటుంది అంతేకాక దోమల బెరడా బాగా పెరిగిందని దీంతో ప్రజలు విష జనాలకు గురయ్యా అవకాశం ఉంది కావున వివిధ గ్రామపంచాయతీలో గడ్డి మందులు కొట్టించాలని లేదా గ్రామ పంచాయతీ కార్మికులతో గడ్డిని తొలగించి మోరి క్లీన్ చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమల నియంత్రణ చేయాలని అన్నారు కేవీపీస్ నాయకులు తుక్కారం రమేష్ ఉన్నారు

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం మీడియా టుడే జూలై 22:**






దేవరుప్పుల మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సులో డీసీసీ బ్యాంక్ దేవరుప్పుల బ్రాంచి మేనేజర్ గణేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్, బ్యాంక్ మేనేజర్ గణేష్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అందించే పథకాలను డీసీసీ బ్యాంక్ దేవరుప్పుల బ్రాంచి ద్వారా సద్వినియోగం చేసుకోవాలని, బ్యాంకుల ద్వారా తీసుకున్న ఋణాలను సకాలంలో చెల్లించి బ్యాంకుల అర్థికాఅభివృద్ధికి తోడ్పాటు అందిచాలని, డీసీసీ బ్యాంక్ లో రాణి రుద్రమదేవి డిపాజిట్ స్కీం పైన ఇతర బ్యాంకుల కన్నా అత్యధిక వడ్డీ శాతం అందిస్తున్నదని, బ్యాంకులు అందిచే అన్నీ రకాల సేవలను ప్రజలు, రైతులు, వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ రవి, పిఎసిఎస్ సెక్రటరీ కృష్ణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్‌నినోపై అప్రమత్తం కావాలి..

## అంతాయగూడలో రైతులకు అవగాహన




**జగదేవ్‌పూర్, జూలై 22 (మీడియా టూడే):**

జగదేవ్‌పూర్ మండలం అంతాయగూడ గ్రామంలో ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పిస్తూ మంగళవారం గ్రామసభ నిర్వహించారు. హేమ బాలమణి సురేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటి అవసరమయ్యే పంటలను సాగు చేయాలని, వాతావరణ సూచనలకు అనుగుణంగా వ్యవసాయ పనులు చేపట్టాలని రైతులకు సూచించారు. నీటి సంరక్షణ, పంటల నిర్వహణలో ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీవో ఖాజముద్దీన్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వర్షాభావం నేపథ్యంలో వరి సాగు వద్దు

**- ప్రత్యామ్నాయ పంటలే మేలు: డా. కొమరం లక్ష్మణరావు.**

**మణుగూరు ,జులై 22 (మీడియా టుడే):**




మండల పరిధిలోని అనంతారం గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి డాక్టర్ కొమరం లక్ష్మణరావు రైతులకు ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆశించిన స్థాయిలో కురిసే పరిస్థితి లేకపోవడంతో రైతులు వరి సాగుకు దూరంగా ఉండాలని సూచించారు.వరి పంటకు బదులుగా పామాయిల్, పెసర, కంది, మినుములు, వేరుశనగ, నువ్వులు, కూరగాయలు వంటి తక్కువ నీటి అవసరమున్న ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని వివరించారు.ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల కారణంగా విద్యుత్ ఉత్పత్తి కూడా తగ్గిపోయిందని, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరా పరిమితంగా ఉన్నందున బోర్లు, బావులపై ఆధారపడి వరి సాగు చేపట్టడం ఆర్థికంగా నష్టదాయకమవుతుందని తెలిపారు. భూగర్భ జలాలను సంరక్షించడం ప్రతి రైతు బాధ్యత అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఒక రైతు వరి నాట్లు వేస్తున్నట్లు గుర్తించిన డాక్టర్ కొమరం లక్ష్మణరావు నేరుగా పొలానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. రైతుతో మాట్లాడి మిగిలిన భూమిలో వరి నాట్లు వేయకుండా అవగాహన కల్పించి నిలిపివేయించారు. వర్షాభావ పరిస్థితుల్లో ప్రభుత్వ సూచనలను పాటించడం ద్వారా రైతులు నష్టాలను నివారించుకోవచ్చని చెప్పారు.గ్రామాల వారీగా ప్రత్యామ్నాయ పంటల సాగుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తున్నామని తెలిపారు. రైతులు వాతావరణ శాఖ, వ్యవసాయ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు పాటిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు కొంగర ఉపేందర్ రావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# హకీంపేట క్రీడా పాఠశాలలో ఉచిత సీటు సంపాదించిన విజ్ డమ్ విద్యార్థి



**రాయికల్ : మీడియా టుడే: జూలై 22:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహించే తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ లో విస్డం స్కూల్ రాయికల్ చెందిన 3వ తరగతి విద్యార్థి సమ్మెట విరాట్ నా/గా మల్లయ్య ( సూర్యం) పోరుమల్ల వాస్తవ్యుడు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ లో 4 వ తరగతి లో ప్రవేశం పొందాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్లో సీటు సంపాదించిన విద్యార్థులకు నాలుగవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్య భోజనం వసతితో పాటు ఉచిత శిక్షణ కూడా ఉంటాయన్నారు.ప్రతి సంవత్సరం మా విద్యార్థులు క్రీడల్లో రాష్ట్ర స్థాయి లో రాణిస్తూ పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకువస్తున్నారని,పోటీల్లో పాల్గొనాలంటే పాఠశాల తో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా అవసరం అని,ఇక ముందు కూడా క్రీడల్లో ప్రతిభ చూపే విద్యార్థులకు పాఠశాల నుండి ప్రత్యేక శిక్షణ, ప్రోత్సాహం ఉంటాయని అన్నారు. ఉచిత సీటు సంపాదించిన విద్యార్థి విరాట్ ను పాఠశాల కరస్పాండెంట్ ఏ.ఎం రాజురెడ్డి డైరెక్టర్ నివేదిత రెడ్డి లు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి ఈ టి లు రవీష్ రెడ్డి, సునీత విద్యార్థి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మీరు చేసే చిన్న సహాయం కూడా ఒక ప్రాణాన్ని కాపాడుతుంది

**అరుదైన వ్యాధితో బాధ పడుతున్న బాణాల శౌర్య**

**నిరుపేద కుటుంబం సహాయం కోసం ఎదిరిచూపు**

**దాతలు ముందుకు వస్తేనే...**



**మీడియా టుడే, జూలై22/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన బాణాల శౌర్య తండ్రి బాణాల అరుణ్ గత కొన్ని రోజుల నుండి ("మీఖశ్రీఅస్త్రఖుత్ ×అఖుత్అశ్రీతీశ్రీవ నార్వశీజూశీతీశీంఅం " అనే) అరుదైన వ్యాధితో పోరాడుతుంది. ఈ విషయాన్నీ గ్రహించిన జూకంటి బాబు తన వంతు సహాయంగా అ చిన్నారి వైద్యానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఆ అమ్మాయికి ఇంకా చికిత్స కోసం ఆర్థిక సహాయం అవసరం ఉంది. మనలో ప్రతి ఒక్కరు తమకు తోచినంత సహాయం చేస్తే చిన్నారి బానాల శౌర్యకు మెరుగైన చికిత్స అందుతుంది. మీరు చేసే చిన్న సహాయం కూడా ఒక ప్రాణాన్ని కాపాడుతుంది.

# జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన విద్యార్థుల పై లాఠీ చార్జి చేసినందకు మోడీ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**బీజేపీ పాలనలో ప్రశ్నాపత్రాల లీకేజీలు నిత్యకృత్యంగా మారాయి**

**యాదాద్రి డీసీసీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**



**మీడియా టుడే, జూలై22/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ) అధ్యక్షుడు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.బీజేపీ పాలనలో దేశవ్యాప్తంగా పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలు వరుసగా జరుగుతూ, కోట్లాది మంది విద్యార్థుల ఆశయాలు, వారి భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని ఆయన ఆరోపించారు.ఆలేరు పట్టణంలోని మహాత్మ గాంధీ,బాబా సాహెబ్ అంబెడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆ తర్వాత నిరసన దీక్ష చేపట్టి,భారీ ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లెక్కల ప్రకారం గత కొన్నేళ్లలో దేశవ్యాప్తంగా 152 పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని,ఈ ఘటనల వల్ల లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర అనిశ్చితి, ఆందోళనలకు గురయ్యారని తెలిపారు. విద్యార్థులు నెలల తరబడి కష్టపడి చదివి పరీక్షలకు సిద్ధమవుతుంటే, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రశ్నాపత్రాలు లీక్ కావడం అత్యంత దురదృష్టకరమని అన్నారు.ఇటీవల జరిగిన నీట్ (చీజుజు)ప్రశ్నాపత్రం లీక్ కారణంగా పరీక్ష నిర్వహణపై తీవ్ర వివాదం నెలకొని, పరీక్ష రద్దు కావడం వల్ల దేశవ్యాప్తంగా విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురయ్యారని పేర్కొన్నారు.ఈ అనిశ్చితి, ఆందోళనల నేపథ్యంలో 21 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోందని తెలిపారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడే పరిస్థితి దేశానికి మంచిది కాదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రశ్నాపత్రాల లీకేజీలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీర్ల అయిలయ్య విమర్శించారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, బాధ్యత, భద్రత కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తించలేకపోయిందని అన్నారు.ఈ ఘటనలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.దేశ యువత భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు, వారి కష్టం, తల్లిదండ్రుల ఆశలను కాపాడేందుకు ప్రశ్నాపత్రాల లీకేజీలపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై నిర్దాక్షిణ్యంగా చర్యలు చేపట్టి పరీక్షల వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పునరుద్ధరించాలని బీర్ల అయిలయ్య కోరారు.

# లింగాపూర్, సిర్పూర్ (యు) పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ

**చేసిన జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్**

**స్టేషన్ పనితీరు, పెండింగ్ కేసులు, రికార్డుల నిర్వహణపై సమీక్ష నిర్వహించిన జిల్లా ఎస్పీ**

**ప్రజలకు పారదర్శక, నాణ్యమైన పోలీసు సేవలు అందించాలి**

**24 గంటల పెట్రోలింగ్, అక్రమ కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగించాలని పోలీస్ అధికారులకు,సిబ్బందికి సూచనలు**



**కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై22( మీడియా టుడే):**

కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ బుధవారం లింగాపూర్, సిర్పూర్ (యు) పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసి, స్టేషన్ పనితీరు, రికార్డుల నిర్వహణపై సబ్ ఇన్స్పెక్టర్ లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు, ఎఫ్ఐఆర్లు, కేసు డైరీలు, పెండింగ్ కేసులు, ఆయుధాగారం, లాక్అప్, పరిశుభ్రత, సీసీ కెమెరాల పనితీరు, సిబ్బంది హాజరును పరిశీలించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జనరల్ డైరీ (+ఇ)ను ప్రతిరోజూ క్రమం తప్పకుండా నమోదు చేయడంతో పాటు, బయటి విధులకు వెళ్లే ప్రతి పోలీసు సిబ్బందికి డ్యూటీ పాస్ జారీ చేసి వారి రాకపోకల వివరాలను నమోదు చేయాలని సూచించారు. అన్ని కేసులను సకాలంలో జజుచీూ పోర్టల్లో నమోదు చేసి ఎలాంటి ఎంట్రీలు పెండింగ్లో లేకుండా చూడాలని ఆదేశించారు.ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ 24 గంటల పెట్రోలింగ్ నిర్వహించాలని, సైబర్ నేరాలు, అనుమానాస్పద వ్యక్తులు, రాత్రి వేళల్లో నిఘా పెంచాలని సూచించారు. ప్రతి రోజు రోల్ కాల్ నిర్వహించి విధుల కేటాయింపు, చట్టాలపై అవగాహన, క్రమశిక్షణ, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించే అంశాలపై సిబ్బందికి సూచనలు ఇవ్వాలని తెలిపారు.ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి పారదర్శకంగా దర్యాప్తు నిర్వహించాలని, మహిళలు, చిన్నారులపై నేరాలు, సైబర్ నేరాలు, గుట్కా, గుడుంబా, జూదం, మట్కా, ఆన్లైన్ బెట్టింగ్ తదితర అక్రమ కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచి చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బీట్ పోలీసింగ్ను మరింత సమర్థవంతంగా అమలు చేస్తూ కమ్యూనిటీ పోలీసింగ్కు ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారాన్ని పొందాలని సూచించారు. అలాగే స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణలో నాణ్యత పాటిస్తూ ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ సూచించారు.ఈ తనిఖీలో ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్ , జైనూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, సబ్ఇన్స్పెక్టర్లు సురేష్, కొమురయ్యతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి శ్రీకారం

**ఆన్లైన్లో దరఖాస్తుకు నెలాఖరు వరకు గడువు**

**మీడియా టుడే, జూలై 22/ఆలేరు ఆర్సీ:**

మహిళా,శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, సహాయకుల పోస్టుల భర్తీ ప్రక్రియకు యాదాద్రి భువనగిరి జిల్లా సంక్షేమ, మహిళ, శిశు, దివ్యాంగుల, వృద్ధుల సంక్షేమశాఖ మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. జిల్లాలోని నాలుగు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో 55 అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు, 24 కేంద్రాల్లో సహాయకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానించింది. అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, సహాయకుల పోస్టుల కోసం అర్హత, ఆసక్తి ఉన్న మహిళలు మంగళవారం నుంచి ఈ నెల 31వ తేదీలోగా ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు అంగన్వాడీ కేంద్రం ఉన్న ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో ఆగస్టు 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ఒరిజినల్ సర్టిఫికెట్లను పరిశీలన నిమిత్తం సమర్పించి, అటెస్టెడ్ జీరాక్స్ కాపీలను అందజేయాల్సి ఉంటుంది.

**79 పోస్టుల భర్తీ**

యాదాద్రి భువనగిరి జిల్లాలో అంగన్వాడీ టీచర్లు, సహాయకులకు సంబంధించి 79 పోస్టులకు నోటిఫికేషన్ జారీ అయ్యింది. వీటిలో 55 టీచరు పోస్టులు కాగా, 24 సహాయకుల పోస్టులు ఉన్నాయి. జిల్లాలోని నాలుగు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో వీటిని భర్తీ చేయనున్నారు. ఆలేరు ప్రాజెక్టులో తొమ్మిదిటీచర్ పోస్టులు, ఏడు సహాయకుల పోస్టులు, భువనగిరి ప్రాజెక్టులో మూడు టీచర్, 13 సహాయకులు, మోత్కూరు ప్రాజెక్టులో 31 టీచర్ పోస్టులు, రామన్నపేట ప్రాజెక్టులో 12 టీచర్ పోస్టులు, నాలుగు సహాయకుల పోస్టులు భర్తీ చేయనున్నారు.

**ఇంటర్ ఉత్తీర్ణత తప్పనిసరి**

అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు, సహాయకుల పోస్టులకు ఇంటర్ విద్యార్హత తప్పనిసరి. సహాయకురాలి పోస్టుకు ఇంటర్ అభ్యర్థులు గ్రామంలో లేకపోతే పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలిస్తారు. 18 ఏళ్ల వయస్సు నిండి, 35 ఏళ్ల లోపు ఉన్న మహిళలు మాత్రమే అర్హులు. అంగన్వాడీ కేంద్రాల పోస్టులకు ఆయా గ్రామ నివాసులు మాత్రమే అర్హులు. గ్రామీణ ప్రాంత కేంద్రాలకు గ్రామపంచాయతీలో నివాసం ఉండాలి. పట్టణ ప్రాంతాల్లోని కేంద్రాలకు సంబంధించి వార్డుకు చెందిన వారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన పోస్టులకు అదే హ్యాబిటేషన్లో ఆవాసులై ఉండాలి. తహసీల్దార్ నుంచి స్థానిక ధ్రువీకరణ తప్పనిసరిగా జత చేయాలి. పోస్టుల వారీగా రిజర్వేషన్ రోస్టర్ ప్రకారం కులం, వర్గం అభ్యర్థులు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. అదే విధంగా ధ్రువీకరణ పత్రాల్లో పేర్లలో మార్పులు ఉంటే కోర్టు ఉత్తర్వులు, గెజిట్ ఉత్తర్వులు మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని అధికారులు వివరించారు.జిల్లాలో అంగన్వాడీ పోస్టుల ఖాళీలు ఇలా..ప్రాజెక్టు టీచర్ సహా మొత్తంపోస్టులు యకులుఆలేరు 9 7 16భువనగిరి 3 13 16మోత్కూరు 31 - 31రామన్నపేట 12 4 16మొత్తం 55 24 79

# బ్యాటరీ పేలి బాలుడు మృతి

**కాగా జ్ నగర్ (మీడియా టుడే) జూలై 22**

బ్యాటరీ పేలి బాలుడు మృతి చెందిన ఘటన కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు, బాలుడి తలిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతలమానెపల్లి మండల పరిధిలోని గూడెం గ్రామానికి చెందిన నికాడి లోకేష్ (14) స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడని తెలిపారు. అయితే లోకేష్ కు అప్పుడప్పుడూ బ్యాటరీలతో ప్రయోగాలు చేసే అలవాటు ఉండేదని చెప్పారు. ఈ క్రమంలో బుధవారం నిరుపయోగంగా ఉన్న ఓ బ్యాటరీని నోటితో కొరికే ప్రయత్నం చేయగా అది ఒక్కసారిగా పేలి తీవ్ర గాయాలపాలయ్యాడని తెలిపారు. చికిత్స నిమిత్తం దగ్గర్లోని ఆస్పత్రికి తరలించే లోపే మార్గమధ్యలో మృతి చెందాడని లోకేష్ తలిదండ్రులు రమేష్ -- శారద బోరున విలపిస్తూ చెప్పారు. వీరికి ఇద్దరు కుమారులుండగా.. లోకేష్ పెద్దవాడని వెల్లడించారు. ప్రస్తుతం బాలుడి మృతితో గూడెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి.

# రాహుల్ గాంధీ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్న

# వాంగుచుక్ నిరాహార దీక్షను భగ్నం చేయడం బాధాకరం

**కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**మీడియా టుడే, జూలై 22/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం బుధవారం రోజు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ స్వయంగా విద్యార్థుల పక్షాన నిరసనకు దిగారు.శాంతియుత మార్గంలో నిరసన వ్యక్తం చేస్తే విద్యార్థుల మీద లాటిఛార్జి చేయడాన్ని రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నా.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రాహుల్ గాంధీ ప్రధాని చేయడానికి కాంగ్రెస్ పార్టీ కాపాడడానికి సైనికుల్లాగా పని చేస్తారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిన ప్రభుత్వమే వారి పైన చర్యలు తీసుకోవడం బాధాకరం. వాంగ్ చుక్ నిరాహార దీక్షను భగ్నం చేయడం మంచి పద్ధతి కాదు.రాహుల్ గాంధీ అరెస్ట్ ని తీవ్రంగా ఖండిస్తున్నాం. పాత కాంగ్రెస్ కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యతను ఏఐసిసి ఇంచార్జ్,పిసిసి అధ్యక్షులు తీసుకుంటే మంచిదనేది నా అభిప్రాయం. అందర్నీ సమన్వయం చేసుకుంటూ ముందుకు పోవాలి. గెలిపించిన కార్యకర్తలని అధికారంలోకి వచ్చాక వాళ్ళపైన కేసులు పెట్టడం బాధాకరం.కెసిఆర్ ని గద్దె దించడానికి చాలామంది కార్యకర్తలు లాటి దెబ్బలు తిన్నారు.ఇతర పార్టీ నుంచి వచ్చిన వాళ్లది ఒకటే పార్టీ వాళ్లది రూలింగ్ పార్టీ.దేశం మొత్తం రాహుల్ గాంధీ వైపు చూస్తోంది.ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సి ఉంది దానికోసం రాత్రింబవళ్ళు రాహుల్ గాంధీ కష్టపడుతున్నారు.పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ నాయకత్వంపై ఉన్నది.

# అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడదాం

**సామ్రాజ్యవాదంతో దేశాలపై విరుచుకుపడుతున్న అమెరికా**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్**



**మీడియా టుడే, జూలై 22/ఆలేరు ఆర్సీ:**

అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. బుధవారం సుందరయ్య భవన్, భువనగిరిలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ అధ్యక్షతన " అమెరికా సామ్రాజ్యవాదం - సవాళ్లు " అనే అంశంపై నిర్వహించిన ప్రాంతీయ సదస్సులో జహంగీర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అమెరికా తన సామ్రాజ్యవాద కాంక్షతో ఇతర దేశాలతో యుద్ధం చేస్తున్నారని విమర్శించారు. యుద్ధం వల్ల అన్ని దేశాలపై ధరల ప్రభావం పడుతుందని చమురు ధరలు, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలపై భారాలు పడతాయన్నారు.సామ్రాజ్యవాద కాంక్షతో ఇతర దేశాలపై అధికారం చలాయించడం కోసం యుద్ధాలను ప్రేరేపిస్తూ ఇరాన్ ఇజ్రాయిల్ లాంటి దేశాలపై ప్రత్యక్ష దాడికి దిగుతూ దేశాల సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని కుట్ర అమెరికా చేస్తుందని విమర్శించారు. అమెరికా చేస్తున్న యుద్ధంపై భారత ప్రధాని నరేంద్ర మోడీ మౌనం వీడాలని డిమాండ్ చేశారు. అమెరికా సామ్రాజ్యవాదం పెత్తనం దేశం మీద మరింత పెరుగుతుందని, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత అదాని, అంబానీ లాంటి సంస్థలకు రాయితీలను కల్పిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తూ నిరుద్యోగాన్ని పెంచుతూ, రైతాంగాన్ని దివాలా తీపిస్తూ తమ పరిపాలన సాగిస్తున్నాడని తెలిపారు. అమెరికా భారతదేశం మీద అనేక విధాలుగా సుంకాల పేరుతో పన్నులు పెంచుతున్న కనీసం నోరు మెదపకుండా మోడీ ఉన్నారని, రష్యా నుండి చమురు కొనుగోలు చేయకూడదని ఆంక్షలు విధిస్తున్న మోడీ ప్రభుత్వం ఎలాంటి ఖండన ఇవ్వకపోవడం విడ్డూరమని వారు తెలిపారు. అదేవిధంగా మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో రోజురోజుకు ధరలు పెరుగుతున్నాయి, నిరుద్యోగం పెరిగింది, ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే విధానాలను తీసుకొచ్చి వ్యవసాయ కూలీల పొట్టగొట్టాలని మోడీ ప్రభుత్వం చూస్తుందని దీనికి తోడుగా గ్రామాలలో 125 రోజులు పని కల్పిస్తున్నామని తప్పుడు ప్రచారాలు చేసుకుంటుందని వారు అన్నారు. రానున్న కాలంలో ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే ప్రయత్నం బిజెపి చేస్తుందని, అదేవిధంగా విద్యుత్ సవరణ బిల్లును తీసుకొచ్చి పేదవాడికి విద్యుత్ భారాన్ని మరింత పెంచే విధంగా మోడీ ప్రభుత్వ విధానం ఉందని, పేద మధ్యతరగతి ప్రజలకు ఇవ్వని రాయితీలు పెట్టుబడుదారులకు కాంట్రాక్టర్లకు ఇస్తున్నాడని వారు అన్నారు. గతంలో నల్ల చట్టాలను తీసుకురావడం రైతుల పోరాటంతో రైతాంగానికి మద్దతు ధరను ఇస్తామని చెప్పి నూతనంగా విత్తన చట్టాన్ని తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నాడని దీని ద్వారా వ్యవసాయ రంగం దివాళ తీసే అవకాశాలు ఉన్నాయని వారు అన్నారు. కార్మికుల పొట్టకొట్టే లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక వర్గంపై మరింత పని ఒత్తిడిని పెంచాలని బిజెపి చూస్తుందని వారన్నారు. బీహార్ రాష్ట్రంలో ఓట్ల తొలగింపు చేసి అధికారంలోకి రావడం జరిగిందని ఇదే పనిని ఇతర రాష్ట్రాలలో చేయాలనే ప్రయత్నం బిజెపి చేస్తుందని సిబిఐ, ఈడిని తన గుప్పెట్లో ఉంచుకొని రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారని తప్పుడు ఆర్థిక విధానాలు అనుసరిస్తూ మతోన్మాదాన్ని పెంచడం లాంటి పనులు బిజెపి చేస్తుందని అన్నారు. వీరితోపాటు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, మల్లారెడ్డి, చిన్నయ్య, బట్టు రామచంద్రయ్య, శ్రీనివాసచారి పాల్గొని మాట్లాడగా, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, దయ్యాల నర్సింహా, గడ్డం వెంకటేష్,మండల కార్యదర్శులు పల్లెర్ల అంజయ్య, పోతరాజు జహంగీర్, రేఖల శ్రీశైలం, బండారు శ్రవణ్, నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, లావుడియ రాజు, బుర్రు అనీల్, గంధమల్ల మాతయ్య , అన్నంపట్ల కృష్ణ , ఏదునూరి మల్లేష్, కొండమడుగు నాగమణి, కొత్త లలితా, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103